PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 137 | విజయవాడ, మంగళవారం 23 డిసెంబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 23 December 2025 | Rs

దిక్కుతోచని స్థితిలో హెచ్-1బి వీసాదారులు

- వెట్టింగ్‌తో ఇబ్బందులు
- భారత్‌లో చిక్కుకుపోయిన వందలాది మంది

7

సిరీస్ ఆధిక్యతపై భారత మహిళల చూపు

- నేడు శ్రీలంక మహిళలతో రెండో టి20

8

విబి జి ఆర్‌ఎంం జిని వెనక్కి తీసుకోవాలి

దేశవ్యాప్తంగా వామపక్షాల ఆందోళన

ఉపాధి హామీ చట్టాన్ని చిన్నాభిన్నం చేసి తీసుకొచ్చిన విబి జి ఆర్‌ఎంం జి చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని వామపక్షాలు డిమాండ్ చేశాయి. గ్రామీణ భారతదేశానికి మూలస్తంభంగా నిలిచిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం దెబ్బతీసిందని తీవ్రంగా విమర్శించాయి. సోమవారం వామపక్షాల నేతృత్వంలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో భారీ ఎత్తున ఆందోళనలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒరిస్సా, బీహార్, కేరళ, ఢిల్లీ, రాజస్థాన్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, త్రిపుర తదితర రాష్ట్రాల్లో సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ (లిబరేషన్), ఫార్వర్డ్ బ్లాక్, ఆర్‌ఎస్‌పి, ఎస్‌యుసిఐ తదితర పార్టీలు ఆందోళనలు నిర్వహించాయి. రాష్ట్రాల్లో వివిధ జిల్లా, మండల కేంద్రాల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో అసంఖ్యాకంగా ప్రజలు పాల్గొన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని దెబ్బతీసేందుకు తీసుకువచ్చిన కొత్త చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, చట్టానికి మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు.

రాజస్తాన్‌లో బిల్లు కాపీలను దగ్ధం చేస్తున్న ఎంపి, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు అమ్రారామ్ తదితరులు

కొల్‌కతాలో ప్రదర్శన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కర్ణాటకలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి నివాసం ముందు నిరసనకారులు జి ఆర్‌ఎంం జి బిల్లు కాపీని దగ్ధం చేశారు. ఉపాధి హామీ పథకంలో ప్రధాన లబ్ధిదారులైన గ్రామీణ మహిళలు ఈ ఆందోళనలకు నాయకత్వం వహించారు. బిహార్ రాజధాని పాట్నాలో కూడా వామపక్షాలు కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు నిర్వహించాయి. ఉపాధి హామీ చట్టం కింద కార్మికులకు హామీ ఇచ్చిన హక్కులను హరించే కుట్రలో ఈ కొత్త చట్టం భాగమని విమర్శించాయి. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లోని వివిధ ప్రాంతాల్లో కూడా నిరసనలు జరిగాయి.

రాజస్థాన్‌లోని జైపూర్‌లో కార్మికులు కలెక్టరేట్ ముందు చట్టం కాపీని తగలబెట్టి నిరసన తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని కూల్చివేయడానికి మోడీ ప్రభుత్వం తీసుకున్న చర్యకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాన్ని కొనసాగించాలని నేతలు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

రాజధానిలో 6 రిజర్వాయర్లు

- 22,500 క్యూసెక్కుల వరద నీటి తరలింపునకు చర్యలు
- నాబార్డు నుంచి రూ.1,502 కోట్లు విడుదల
- 2014 డిసెంబరు 8 ఆధారంగానే భూముల నిర్ధారణ
- ఆయుష్‌కు 23 ఎకరాలు
- సిఆర్‌డిఎ అథారిటీ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి నారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి నగరంలో వరద ముంపు నివారణకు కొండవీటివాగు, పాలవాగు గ్రావిటీ కెనాల్స్‌తోపాటు ఆరు రిజర్వాయర్లను నిర్మించనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. దీనికి నెదర్లాండ్స్‌తో కలిసి డిజైన్లు రూపొందించామని పేర్కొన్నారు. సిఆర్‌డిఎ అథారిటీ 56వ సమావేశం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వీటికి సంబంధించిన వివరాలను మీడియాకు మంత్రి నారాయణ వివరించారు. అమరావతిని వరద ముంపు నుంచి కాపాడేందుకు నెదర్లాండ్స్‌తో డిజైన్లు రూపొందించామని చెప్పారు. వీటిల్లో ఆరు రిజర్వాయర్లు నిర్మించాల్సి ఉందని పేర్కొన్నారు. ఇవి కాకుండా అదనంగా వచ్చే వరద నుండి రక్షణ కోసం 22,500 క్యూసెక్కుల నీటిని బయటకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గుంటూరు ఛానల్ ద్వారా 4 వేల క్యూసెక్కులు, ఉండవల్లి దగ్గర 8,400 క్యూసెక్కులను కృష్ణా నదిలోకి ఎత్తిపోసేందుకు మరో లిఫ్టు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. దీనికోసం రూ.443.76 కోట్లు అవుతుందని పేర్కొన్నారు. క్లౌడ్ బరస్ట్ వంటివి వచ్చినా నీరు బయటకు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జోన్-8లో ఎల్‌పిఎస్ పనులకు రూ.1,358 కోట్లు మిగతా 7లో

విజయవాడలోని ఎ ప్లస్ కన్వెన్షన్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేసి వృద్ధురాలికి పెడుతున్న చంద్రబాబు

2

కీలక రంగాల ఉత్పత్తి పడక

నవంబర్‌లో 1.8 శాతానికి పతనం

న్యూఢిల్లీ : భారత పారిశ్రామికోత్పత్తి రంగంలో అత్యంత కీలకమైన ఎనిమిది ప్రాధాన్యతా రంగాలు పడకేశాయి. ఈ ఏడాది నవంబర్‌లో ఈ మౌలిక వసతుల రంగాల ఉత్పత్తి ఏకంగా 1.8 శాతానికి మందగించినట్లు సోమవారం కేంద్రప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. సిమెంట్, ముడి చమురు, సహజ వాయువు, ఎరువులు, విద్యుత్, బొగ్గు, స్టీల్, రిఫైనరీ తదితర ప్రధాన రంగాలు గతేడాది ఇదే నెలలో 5.8 శాతం వృద్ధిని కనబర్చగా.. గడిచిన నెలలో ఏకంగా 1.8 శాతానికి పడిపోవడం గమనార్హం. మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో వీటి వాటా 40.27 శాతంగా ఉంది. వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. 2025 నవంబర్‌లో బొగ్గు ఉత్పత్తి పెరుగుదల 2.1 శాతానికి పరిమితమైంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబర్ కాలంలో ఇది 1.4 శాతం వృద్ధితో సరిపెట్టుకుంది. గత నెలలో చమురు ఉత్పత్తి 3.2 శాతానికి, సహజ వాయువు ఉత్పత్తి 2.5 శాతానికి, పెట్రోలియం రిఫైనరీ 0.9 శాతానికి పడిపోయాయి. ఎరువులు 5.6 శాతం, స్టీల్ 6.1 శాతం, సిమెంట్ 14.5 శాతం చొప్పున వృద్ధిని నమోదు చేశాయి. విద్యుత్ రంగం ఉత్పత్తి 2.2 శాతానికి పడిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్- నవంబర్ మధ్య ఎనిమిది ప్రాధాన్యత రంగాల ఉత్పత్తి 2.4 శాతానికి క్షీణించింది. గతేడాది ఇదే కాలంలో 4.4 శాతం వృద్ధి నమోదైంది. ప్రాధాన్యత రంగాల ఉత్పత్తి సగానికి పడిపోవడంతో అధిక ధరలు, నిరుద్యోగం, ప్రజల ఆదాయాలు తగ్గడం తదితర పరిణామాలు డిమాండ్‌ను దెబ్బతీస్తున్నాయి. కొనుగోళ్లు తగ్గుతున్నాయి. పారిశ్రామికోత్పత్తి పతనమవుతుండగా, జిడిపి వృద్ధి అవుతున్నట్లు కేంద్రం చెబుతుండడాన్ని పలువురు విమర్శిస్తున్నారు.

పల్నాడులో జంట హత్యలు

- ఆధిపత్య పోరులో అన్నదమ్ములను నరికి చంపిన ప్రత్యర్థులు
- హతులు, హంతకులు అధికారపార్టీ వారే

కొత్త.హనుమంతు (ఫైల్)



కొత్త శ్రీరామ్మూర్తి (ఫైల్)

ప్రజాశక్తి- మాచర్ల (పల్నాడు జిల్లా)

మరోమారు జంట హత్యలతో పల్నాడు జిల్లా ఉలిక్కిపడింది. ఆధిపత్య పోరులో దుర్గి మండలం అడిగొప్పల గ్రామంలో అన్నదమ్ములు దారుణ హత్యకు గురయ్యారు. టిడిపికి చెందిన కొత్త శ్రీరామ్మూర్తి (35)ని, ఆయన సోదరుడు హనుమంతు (32)ను అదే పార్టీకి చెందిన ప్రత్యర్థులు కొబ్బరి బొండాల కత్తితో నరికి చంపారు. ఆదివారం రాత్రి చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి స్థానికుల కథనం ప్రకారం... ఆదిపత్య పోరులో భాగంగా శ్రీరామ్మూర్తి సోదరులను హత్య చేయాలని ప్రత్యర్థులు పథకం రచించారు. అందులో భాగంగా అడిగొప్పలలోని తన ఇంట్లో ఉన్న హనుమంతును ప్రత్యర్థులు కొందరు బయటకు పిలిచి గ్రామంలోని బొడ్డురాయి సెంటరుకు తీసుకెళ్లారు. వారిలో ఒకరు ఆయనతో మాట్లాడుతుండగా మరో వ్యక్తి వెనుక నుంచి కత్తితో విచక్షణా రహితంగా నరికి హత్య చేశాడు. ప్రత్యర్థుల్లో మరో ముగ్గురు అడిగొప్పల సమీపంలోని శ్రీ నీలంపాటిలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్ద ఉన్న వాటర్ ప్లాంట్‌లో హనుమంతు అన్నయ్య శ్రీరామ్మూర్తిని కత్తులతో నరికి చంపారు. హతులు, హంతకులు టిటిపికి చెందిన వారే. ఈ రెండు హత్యలూ దాదాపు ఒకే సమయంలో జరిగాయి. ఈ హత్యాకాండలో మొత్తం 11 మంది పాల్గొన్నట్లు గ్రామస్తులు చెప్తున్నారు. అన్నదమ్ములను ఇద్దరినీ టిడిపికి చెందిన యాగంటి నరేష్, ఆయన అనుచరులు హత్య చేసి ఉంటారని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. అడిగొప్పల గ్రామంలో టిడిపికి చెందిన శ్రీరామ్మూర్తి గ్రూపునకు, అదే పార్టీకి చెందిన నరేష్ గ్రూపునకు మధ్య ఆధిపత్యపోరు ఉంది. ఈ నేపథ్యంలో గ్రామ దేవాలయంలో నాయీబ్రాహ్మణుడిని నియమించే విషయంలో ఈ గ్రూపుల మధ్య కొద్ది రోజుల క్రితం వివాదం నెలకొంది. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణలో నరేష్ అత్తపై శ్రీరామ్మూర్తి దాడి చేసి తల పగల గొట్టాడు. అది మనసులో పెట్టుకొని గ్రామంలో తన ఆధిపత్యానికి వీరు అడ్డువస్తున్నారని మిగతా 7లో

వేడుకగా అరకు శ్రామిక ఉత్సవ్

- ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు

8

అటవీ భూమి కబ్జా అవుతున్నా.. మౌనంగా ఉత్తరాఖండ్ ప్రభుత్వం

- సుప్రీంకోర్టు ఆగ్రహం

7

భారత్, న్యూజిలాండ్‌ల మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

6

వ్యవసాయ శాఖలో జిప్సం దందా!

- బస్తా మార్కెట్ ధర రూ.140
- ప్రభుత్వ సేకరణ రేటు రూ.374
- 50 శాతం సబ్సిడీ పోను రైతుకు రూ.187
- ఒక కంపెనీకే కాంట్రాక్టు
- కోట్లల్లో కమీషన్లు?

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

రైతులు భూసారాన్ని సరిచేసుకొని అధిక పంట దిగుబడులు సాధించే సదుద్దేశంతో ప్రభుత్వం యాభై శాతం సబ్సిడీపై పంపిణీ చేస్తున్న సూక్ష్మ పోషకాల్లో ఒకటైన జిప్సం దందా ప్రస్తుతం వ్యవసాయశాఖలో జోరుగా సాగుతోంది. బహిరంగ మార్కెట్‌లో 50 కిలోల జిప్సం బస్తా ధర రూ.140 పలుకుతుండగా, అదే పరిమాణంలో వ్యవసాయశాఖ రైతులకు పంపిణీ చేస్తున్న జిప్సం బస్తా ధర సబ్సిడీ పోను రూ.187 గా నిర్ణయించారు. మార్కెట్‌లో కంటే రూ.47 ఎక్కువ. కాగా మొత్తంగా వ్యవసాయశాఖ బస్తా జిప్సాన్ని ఎరువుల కంపెనీల నుంచి రూ.384 పై సమీకరించి, 50 శాతం సబ్సిడీ కింద రూ.187 తాను భరించి, రైతులకు రూ.187కు అమ్మకానికి పెట్టింది. మార్కెట్ ధర కంటే రూ.234 అధికంగా కోట్ చేసింది. ఆ విధంగా సేకరించిన జిప్సాన్ని మండల వ్యవసాయశాఖ అధికారుల (ఎఒ) కార్యాలయాల్లో, రైతు సేవా కేంద్రాల్లో అమ్మకానికి పెట్టింది. వైసిపి ప్రభుత్వం రైతులకు జింక్, జిప్సం, బోరాన్ వంటి సూక్ష్మపోషకాలను రాయితీపై పంపిణీ చేయలేదని ఆరోపించిన టిడిపి కూటమి సర్కార్, 2025-26లో భూసార పరీక్షలు నిర్వహించి, వాటి నివేదికల ప్రాతిపదికన 15 లక్షల ఎకరాలకు సూక్ష్మ పోషకాలను పంపిణీ చేస్తామంటూ లక్ష్యాన్ని ప్రకటించింది. కేంద్ర పథకమైన జాతీయ ఆహార భద్రతా మిషన్ (ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎం) కింద వరి, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, ఇతర అపరాల పంటలకు అమలు పంపిణీ చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర నిధులు 60:40 నిష్పత్తిలో నిధులు వ్యయం చేస్తున్నారు. జింక్, బోరాన్‌లకు వంద శాతం సబ్సిడీ ఇస్తున్నందున ప్రభుత్వ సేకరణ ధరలపై చర్చ లేదు. జిప్సానికి 50 శాతం సబ్సిడీ ఇస్తున్నందున ధరల తిరకాసు విస్తృతంగా చర్చనీయాంశమైంది. బహిరంగ మార్కెట్ ధర కంటే ప్రభుత్వ సరఫరా ధర ఎక్కువగా ఉండటంతో రైతులు ఆర్‌ఎస్‌కెలలో, ఎఒ కార్యాలయాల్లో జిప్సం కొనుగోలుకు ఇష్టపడట్లేదు. దాంతో నిల్వలు పేరుకుపోతున్నాయని క్షేత్రస్థాయి అధికారులు ఆవేదన చెందుతున్నారు.

ఎకరాకు 4 బస్తాలు

చవుడు నేలలను సరి చేసేందుకు జిప్సాన్ని వేస్తారని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భూసార పరీక్షల ఫలితాలకనుగుణంగా గరిష్టంగా ఎకరానికి 4 బస్తాలు సిఫారసు చేస్తున్నారు. పంట ఎదుగుదల సమయంలో వేస్తే దిగుబడులు పెరుగుతాయని చెబుతున్నారు.

చేతివాటం

సబ్సిడీపై రైతులకు జిప్సం పంపిణీకి ఈ సంవత్సరం ఒక కంపెనీకే కాంట్రాక్టు ఇచ్చినట్లు తెలిసింది. సదరు కంపెనీ బహిరంగ మార్కెట్‌లో 50 కిలోల బస్తాను రూ.140కి విక్రయిస్తోందని, అదే కంపెనీ అదే పరిమాణంలో జిప్సాన్ని రూ.374పై వ్యవసాయశాఖకు సరఫరా చేస్తోందని సమాచారం. మార్కెట్ ధర కంటే రూ.234 మిగతా 7లో

మే 12 నుంచి ఇఎపిసెట్

- ఉమ్మడి ప్రవేశ పరీక్షల తేదీలు ప్రకటించిన ఉన్నత విద్యామండలి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉమ్మడి ప్రవేశ పరీక్ష (సెట్స్)లకు ఉన్నత విద్యామండలి తేదీలను ప్రకటించింది. 2026-27 విద్యా సంవత్సరంలో వృత్తి విద్యా, యుజి, పిజి కోర్సు ప్రవేశాలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి కార్యదర్శి తిరుపతిరావు సోమవారం విడుదల చేశారు. ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన ఇఎపిసెట్ - 2026ను మే 12 నుంచి నిర్వహించనుంది. ఇసెట్, ఐసెట్‌లను ఏప్రిల్‌లో, పిజిఇ సెట్, ఎడ్‌సెట్, పిజిసెట్‌లను మే నెలలో నిర్వహించనుంది. ఇఎపిసెట్ ఇంజినీరింగ్ విభాగం ప్రవేశ పరీక్ష మే 12, 13, 14, 15, 18 తేదీల్లో, అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్ష మే 19, 20 తేదీల్లో జరగనుంది. ఇసెట్ ఏప్రిల్ 23న, ఐసెట్ ఏప్రిల్ 28న నిర్వహించనున్నారు. పిజిఇసెట్ ఏప్రిల్ 29, 30, మే 2 తేదీల్లో, పిజిసెట్ మే 5, 8, 9, 10, 11 తేదీల్లో జరగనుంది. లాసెట్, ఎడ్‌సెట్ మే 4న జరగనుంది.

కార్పొరేట్ కానుకలన్నీ బిజెపికే!

- ఏడాదిలో రూ.6,654 కోట్ల విరాళాలు
- 82 శాతం పెట్టుబడిదారుల నుంచే..!
- డొనేషన్లలో 68 శాతం పెరుగుదల



ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి గత ఆర్థిక సంవత్సరంలో కార్పొరేట్ శక్తుల నుంచి భారీ మొత్తంలో విరాళాలు అందాయి. అందులో 82 శాతం కార్పొరేట్ విరాళాలే ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.6,654.93 కోట్లు ఆ పార్టీకి విరాళంగా అందాయి. లోక్‌సభ ఎన్నికలు జరిగిన గత ఏడాదితో పోలిస్తే ఆ పార్టీకి 68 శాతం విరాళాలు పెరిగినట్టు ఎన్నికల సంఘం రిపోర్టులో స్పష్టమైంది. డిసెంబర్ 8న కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో నివేదికను పొందుపరిచారు. రూ.20 వేల కన్నా ఎక్కువ విరాళం అందుకున్న పార్టీ వివరాలు మాత్రమే ఆ వెబ్‌సైట్‌లో వెల్లడించారు. ఆ నివేదిక ప్రకారం 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 30 వరకు విరాళాలు అందాయని స్పష్టమైంది. ఈ సమయంలోనే దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలతోపాటు అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, జమ్మూకాశ్మీర్, హర్యానా, జార్ఖండ్, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో బిజెపికి రూ.3,967 కోట్లు విరాళంగా అందాయి. ఈసారి మాత్రం ఆ విరాళాలు 68 శాతం పెరిగినట్టు రిపోర్టులో స్పష్టమైంది. బిజెపికి వచ్చిన విరాళాల్లో సుమారు 40 శాతం విరాళాలు ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి వచ్చాయి. ప్రూడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ రూ.2,180 కోట్ల విరాళం అందజేయగా, ప్రోగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్ట్ రూ.757 కోట్లు, ఎబి జనరల్ ట్రస్ట్ రూ.606 కోట్లు, న్యూ డెమొక్రటిక్ ఎలక్టోరల్ ట్రస్టు రూ.150 కోట్లు డొనేట్ చేశాయి. ట్రయంఫ్ ఎలక్టోరల్ ట్రస్ట్ రూ.25 కోట్లు, జన ప్రగతి ఎలక్టోరల్ ట్రస్ట్ రూ.1.02 కోట్లు, జన్ కళ్యాణ్ ఎలక్టోరల్ ట్రస్ట్ రూ.19 లక్షలు, ఐంజిగార్డ్డిగ్ ఎలక్టోరల్ ట్రస్ట్ రూ.7.75 లక్షలు విరాళంగా ఇచ్చాయి. ఇక ఇతర ట్రస్టుల నుంచి సుమారు రూ.3,112.50 కోట్లు బిజెపికి విరాళంగా వచ్చాయి. మిగిలిన విరాళాలు కంపెనీలు, వ్యక్తుల నుంచి వచ్చాయి. కంపెనీలు, వ్యక్తుల నుంచి వచ్చిన విరాళాలను రాజకీయ పార్టీలకు పంపిణీ చేయడానికి కంపెనీలు ఒక ఎలక్టోరల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేస్తాయి. బిజెపికి అందిన మొత్తం విరాళాల్లో 82 శాతం కార్పొరేట్ సంస్థల నుంచే అందాయి.

రూ.కోట్లలో కార్పొరేట్ సంస్థల విరాళాలు

విరాళాలు ఇవ్వటంలో అగ్రస్థానంలో ఉన్న ప్రూడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ భారతీ ఎయిర్‌టెల్ మాతృ సంస్థ భారతీ ఎంటర్ ప్రైజెస్ ఆధీనంలో ఉంది. ప్రూడెంట్‌కు విరాళాలు ఎల్ అండ్ టి తరువాత మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్, దాని ప్రమోటర్ పివి కృష్ణారెడ్డి నుంచి అత్యధిక మొత్తంలో అందాయి. దీని మొత్తం రూ.320 కోట్లు. ఈ సంస్థ 2018-2024 మధ్య ఎన్నికల బాండ్లను ఉపయోగించి బిజెపికి అత్యధిక విరాళం అందించింది. లాటరీ వ్యాపారి శాంటియాగో మార్టిన్ సంస్థ టైగర్ అసోసియేట్స్ ప్రూడెంట్‌కు రూ.147 కోట్లు విరాళంగా ఇచ్చింది. ఆర్‌పి సంజీవ్ గోయెంకా గ్రూపు సంస్థలు ప్రూడెంట్‌కు రూ.144 కోట్లు విరాళంగా ఇచ్చాయి. ఇండిగో ఎయిర్‌లైన్స్ మాతృ సంస్థ మిగతా 7లో

బుట్టాయగూడెంలో మానవహారం

మన్యం బంద్ విజయవంతం

- పోలవరం జిల్లాలో పోలవరం, గిరిజన గ్రామాలను కలపాలని ర్యాలీలు, మానవహారాలు

ప్రజాశక్తి- ఏలూరు ఏజెన్సీ యంత్రాంగం

రంపచోడవరం కేంద్రంగా ప్రకటించిన పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గాన్ని, ఏలూరు జిల్లాలోని టి.నర్సాపురం, కొయ్యలగూడెం, గోపాలపురం మండలాల్లోని గిరిజన గ్రామాలను చేర్చాలని డిమాండ్ చేస్తూ జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యాన సోమవారం తలపెట్టిన ఏలూరు ఏజెన్సీ బంద్ విజయవంతమైంది. బంద్ గురించి ముందస్తుగా ప్రచారం నిర్వహించడంతో వర్తక, వాణిజ్య దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసి మద్దతు తెలిపారు. ప్రభుత్వం, ప్రయివేటు విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు మూతబడ్డాయి. బంద్‌కు సిపిఎం మద్దతు తెలిపిన విషయం విదితమే. బుట్టాయగూడెంలో జిల్లా సాధన కమిటీ కార్యదర్శి తెల్లం రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మొడియం నాగమణి మాట్లాడారు. బుట్టాయగూడెం సెంటర్‌లో గిరిజనులు సంప్రదాయ నృత్యాలతో నిరసన తెలిపారు. నెహ్రూ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. అనంతరం కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించారు. మండల కేంద్రమైన వేలేరుపాడు నుంచి గుళ్లవాయి సెంటర్ వరకూ బైక్ ర్యాలీ, అనంతరం అంబేద్కర్ సెంటర్లో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మిగతా 7లో

చట్టబద్ధ హక్కు రద్దుకు కుట్ర

- పేదలకు 'ఉపాధి'ని దూరం చేస్తే సహించం
- రాష్ట్రవ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో నిరసనలు

కర్నూలు కలెక్టరేట్ ఎదుట ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న కె.ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - యంత్రాంగం

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేసిన సవరణలకు వ్యతిరేకంగా పది వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్లు, ఆర్‌డిఒ కార్యాలయాల వద్ద నేతలు నిరసన తెలిపారు. చట్టబద్ధ హక్కుగా ఉన్న చట్టాన్ని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న కుట్రలను నేతలు వివరించారు. కష్టజీవులు, వ్యవసాయ కార్మికులకు నష్టం జరుగుతుందని, వలసలు భారీగా పెరిగే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ పేరు ఉండడం యాదృచ్ఛికం కాదని, పేదల కోసం జరిగిన పోరాటాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకునేందుకు మరో స్వాతంత్ర్య పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉందని నాయకులు పిలుపునిచ్చారు. నిరసన కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్), ఎంసిపిఐ (యు), సిపిఐ (ఎంఎల్) లిబరేషన్, ఎస్‌యుసిఐ (సి), ఫార్వర్డ్‌బ్లాక్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కర్నూలు కలెక్టరేట్ వద్ద చేపట్టిన ధర్నానుద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పేదలకు అన్నం పెట్టే మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు కేటాయించాలని, చట్ట సవరణలను విరమించుకోవాలని కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు. నంద్యాల జిల్లాలోని నందికొట్కూరు, బనగానపల్లె, డోన్, కర్నూలు జిల్లా ఆలూరు, కోడుమూరులో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. విజయవాడ వన్‌టౌన్‌లోని హెడ్‌పోస్టు ఆఫీస్ గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన నిరసననుద్దేశించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు మాట్లాడుతూ... దేశ స్వాతంత్రోద్యమ నేతల పేర్లను తొలగించేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందన్నారు. మతోన్మాదం ప్రతిబింబించేలా కొత్త చట్టాలకు కేంద్ర ప్రభుత్వం పేర్లు పెడుతోందని, ఇది లౌకిక రాజ్యాంగానికి పూర్తి విరుద్ధమన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండిలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య పాల్గొన్నారు. ఎన్నికల సమయాల్లో పథకాలకు పేర్లు మార్చడం, దేశభక్తిని, దైవభక్తిని ప్రచారం చేయడం తప్ప గత 11 సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రజలకు చేకూర్చిన లబ్ధి ఏమీలేదని విమర్శించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ రత్నకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని జాంపేట గాంధీ విగ్రహం వద్ద ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు పాల్గొన్నారు.

కోనసీమ జిల్లా అమలాపురంలోని కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు హాజరై మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతూనే ఉందన్నారు. చివరికి పథకంగా మార్చివేసిందని వివరించారు. కాకినాడలో సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకులు ఎం.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. విశాఖపట్నం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద, కె.కోటపాడు, మునగపాక మండల కేంద్రాల్లో, అల్లూరి సీతారామరాజు జిల్లా జికె వీధి మండలం చిన్నగంగవరంలో ఆందోళన చేపట్టారు.

ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్, సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ నేతలు పాల్గొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన భీమవరంలో సిపిఎం ఆధ్వర్యాన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, రాజ్యాంగ పరిరక్షణ వేదిక నేత మంతెన సీతారాం, కాంగ్రెస్, వైసిపి, వామపక్షాల నేతలు పాల్గొన్నారు. శ్రీకాకుళంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. పలాస ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఆర్‌డిఒ జి.వెంకటేష్‌కు వినతిపత్రం అందజేశారు. కడప, అన్నమయ్య, విజయనగరం, పార్వతీపురం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతపురం టవర్‌క్లాక్ వద్ద ఆందోళన చేపట్టారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి, ఒంగోలు కలెక్టరేట్ల వద్ద నిరసన తెలిపారు. తిరుపతి ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. గుంటూరులోని హిమనీ సెంటర్‌లో గాంధీజీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, జనతాదళ్ (యునైటెడ్) రాష్ట్ర కార్యదర్శి నల్లపనేని సాంబశివరావు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో తాలూకా సెంటర్‌లో నిరాహార దీక్ష నిర్వహించారు.

మద్యం విధానంపై మరింత కసరత్తు

- ప్రతి బాటిల్‌పై ప్రత్యేక గుర్తింపు నెంబరు
- ఎక్సైజ్‌శాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మద్యం విధానాన్ని వ్యాపారంలా చూడకుండా.. ఆరోగ్యకరమైన వృద్ధి సాధించేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. ఆదాయమే లక్ష్యంగా విధానాలు ఉండకూడదని, మద్యాన్ని ఒక ఉత్పత్తిగానే పరిగణించాలన్నారు. సచివాలయంలో సోమవారం ఎక్సైజ్‌శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం అనుసరిస్తున్న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు, అప్లికేషన్ ఫీజు, లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబరు, రిటైలర్ మార్జిన్ పెంపు వంటి అంశాలపై మరింత కసరత్తు చేయాలని సూచించారు. బార్ ఎఆర్‌ఇటి (అడిషనల్ రిటెయిల్ ఎక్సైజ్ ట్యాక్స్) మినహాయింపు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని అధికారులకు సిఎం నిర్దేశించారు. అక్రమ మద్యాన్ని అరికట్టడం, బెల్టుషాపుల నియంత్రణ, డిజిటలైజేషన్, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సంస్కరణలు తీసుకురావాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రతి మద్యం బాటిల్‌పై ప్రత్యేక గుర్తింపు నెంబరు ఉండాలన్నారు.

జియో ట్యాగింగ్ ద్వారా మద్యం సరఫరాలో పారదర్శకత

జియో ట్యాగింగ్ ద్వారా మద్యం సరఫరాలో పారదర్శకత వస్తుందని, ట్రాకింగ్ షాపుల రేషనలైజేషన్‌పైనా దృష్టి పెట్టాలని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. బెల్టుషాపులను పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి హర్యానాలో అనుసరించిన సబ్ లీజ్ విధానాన్ని అధ్యయనం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రస్తుతం గ్రామీణ, దూర ప్రాంతాల్లో షాపులు లేకపోవడంతో బెల్టుషాపుల సమస్య నెలకొందని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. బాటిల్ తిరిగి ఇస్తే డిఆర్ఎస్ (డిపాజిట్ రిటర్న్ స్కీమ్) కింద నగదు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. 2024 అక్టోబరు నుంచి 2025 అక్టోబరు వరకు రూ.8 వేలకోట్లు ఎక్సైజ్ ఆదాయం లక్ష్యంగా పెట్టుకోగా, రూ.7,041 కోట్లు ఆదాయం వచ్చినట్లు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి డిసెంబరు 17 వరకు మద్యం విక్రయాల్లో 4.52 శాతం మెరుగుదల కనిపించిందని, ఐఎంఎఫ్ఎల్ విక్రయాలు 19.08 శాతం, బీరు విక్రయాలు 94.93 శాతం పెరిగాయని అధికారులు వెల్లడించారు. ఈ డిసెంబరు 18 నాటికి రూ.8,422 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేసినట్లు అధికారులు తెలిపారు. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3 శాతం పెరుగుదల చూపిస్తామన్నారు.

ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ సందేశాలిచ్చిన క్రీస్తు

- సెమీ క్రిస్మస్ వేడుకల్లో సిఎం చంద్రబాబు

క్రీస్తు త్యాగాలను స్మరిస్తూ ఆయన చూపిన బాటను అనుసరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రపంచానికి శాంతి, ప్రేమ, సేవ వంటి సందేశాలను అందించింది క్రీస్తు అని పేర్కొన్నారు. విజయవాడలోని ఒక కన్వెన్షన్ సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యాన సోమవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. నమ్మిన సిద్ధాంతం కోసం బలిదానానికి సైతం వెనుకాడని క్రీస్తు వ్యక్తిత్వం నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలని సూచించారు. రాష్ట్రంలోని 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5 వేలు చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నామని, బకాయిలు రూ.51 కోట్లు 24వ తేదీలోపు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. ఈ ఏడాది రూ.20 కోట్లు కేటాయించి 2 వేల మంది లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. 26 కేంద్రాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మందికి డిఎస్‌సిలో శిక్షణ ఇచ్చామన్నారు. 500 మందికిపైగా ఎంపికయ్యారని చెప్పారు. 2014 -18 మధ్య 977 చర్చిలకు రూ.70 కోట్లు మంజూరు చేశామని, వీటిలో 377 చర్చిల నిర్మాణం పూర్తయ్యిందన్నారు. మిగిలిన వాటిని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, యార్లగడ్డ వెంకట్రావు, తంగిరాల సౌమ్య, ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ కెఎస్ జవహర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఇజిఎ కొనసాగింపునకు కేంద్రంపై ఒత్తిడి

- ముఖ్యమంత్రిని కోరిన సిపిఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబును సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ కోరారు. రాష్ట్ర సచివాలయంలో సిఎం చంద్రబాబును సిపిఐ నాయకుల బృందం సోమవారం కలిసింది. 2005లో ఉపాధి హామీ చట్టం అమల్లోకి వచ్చిందని, రెండు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీలు, చేతివృత్తిదారులు ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఈ చట్టం స్థానంలో కొత్తగా విబి-జి ఆర్ఎఎం జి చట్టాన్ని తీసుకురావడాన్ని తప్పుబట్టారు. ఈ చట్టం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై 40 శాతం ఆర్థిక భారం పడుతుందన్నారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో సిపిఐ నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, ఇస్కఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

అడ్వకేట్లకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలోని న్యాయవాదుల సంక్షేమం కోసం రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలోని న్యాయవాదుల సంక్షేమ నిధి కమిటీ నుంచి రూ.5.60 కోట్లను ఆర్థిక సాయంగా అందజేసింది. బార్ కౌన్సిల్ ఛైర్మన్, సంక్షేమ నిధి కమిటీ ఛైర్మన్ ఎన్ ద్వారకనాథరెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. 54 మంది న్యాయవాదుల మరణానంతరం వాళ్ల కుటుంబ సభ్యులకు రూ.3.51 కోట్లు, అనారోగ్యంతో బాధపడుతున్న 137 మంది న్యాయవాదులకు రూ.1.90 కోట్లు, ఏడుగురు న్యాయవాదులు పదవీ విరమణ ప్రయోజనాల కింద రూ.19.20 లక్షలు చొప్పున చెల్లించింది. న్యాయవాదులు మరణించిన తర్వాత వాళ్ల నామినీలు సమర్పించే దరఖాస్తులను రాష్ట్ర బార్ కౌన్సిల్ నేతృత్వంలోని న్యాయవాదుల సంక్షేమ నిధి కమిటీ పరిష్కరించింది. పదవీ విరమణ కోసం చేసుకున్న దరఖాస్తులతోపాటు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక సాయం కోసం చేసుకున్న వాటిని కూడా పరిష్కరించింది. బార్ కౌన్సిల్‌కు ఎన్నికలు జరగనున్న తరుణంలో కమిటీ చివరి సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకుంది. సమావేశానికి హైకోర్టు ప్రతినిధులు, న్యాయశాఖ ప్రతినిధులతోపాటు సంక్షేమ నిధి కమిటీ సభ్యులు ముప్పాళ్ల సుబ్బారావు, పి నర్సింగరావు హాజరయ్యారు.

భవిష్యత్తులో సర్దుబాట్లు, ఇబ్బందులు తప్పవు

- త్వరలో మరికొందరికి నామినేటెడ్ పోస్టులు
- జనసేన అధినేత పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

భవిష్యత్తులో కూటమిలో కొన్ని సర్దుబాట్లు, ఇబ్బందులు తప్పవని, ఈ నేపథ్యంలో నేతలందరూ అందుకు ముందుగానే సంసిద్ధం కావాలని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ తెలిపారు. మీ నాయకత్వాన్ని ఎంత పదునుగా మార్చుకుంటారనేది మీ చేతుల్లోనే ఉందన్నారు. మంగళగిరి సికె కన్వెన్షన్‌లో సోమవారం జనసేన 'పదవి - బాధ్యత' అనే పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పోస్టులు పొందిన నేతలకు పవన్ మార్గ నిర్దేశం చేశారు. కూటమిలో భాగంగా ఇప్పటి వరకు రాష్ట్రం మొత్తమ్మీద 3,459 నామినేటెడ్ పదవులొచ్చాయని, మరికొంత మందిని త్వరలో నామినేట్ చేస్తామన్నారు. మొదటి నుంచి క్షేత్రస్థాయిలో పోరాటాలు చేసిన వారికి, పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడిన వారికి తగిన గుర్తింపునిచ్చామన్నారు. ఎటువంటి సిఫార్సులు లేకుండా పదవులిచ్చామని పేర్కొన్నారు. త్వరలో పార్టీ సభ్యత్వ డ్రైవ్ చేయబోతున్నామని చెప్పారు.

శాంతి భద్రతలకు ఆటంకం కలిగితే పోలీసులకు అండగా నిలబడండి

రాష్ట్రంలో ఎక్కడైనా శాంతి భద్రతలకు ఆటంకం కలిగితే ఆయా ప్రాంతాల్లో పోలీసులకు అండగా నిలబడాలని పార్టీ నేతలకు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో చాలామందికి భయాలున్నాయని, ఐఎఎస్, ఐపిఎస్‌లకు కూడా భయాలున్నాయని చెప్పారు. పార్టీ నేతలందరూ న్యాయం వైపు నిలబడాలని, ప్రైవేట్ సెటిల్‌మెంట్లు చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, పార్టీ ప్రధాన కార్యదర్శి కె నాగబాబు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, కాకినాడ ఎంపి ఉదయ్ శ్రీనివాస్, ప్రభుత్వ విప్‌లు బొమ్మిడి నాయకర్, బొలిశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్యే దేవీ వరప్రసాద్, ఎపిఎంఐడిసి చిల్లపల్లి శ్రీనివాసరావు, శ్రీకాళహస్తీశ్వరాలయం ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకుల భద్రత, సంరక్షణకు పాలసీ

పర్యాటకుల భద్రతకు 100 శాతం భరోసా ఇవ్వాలని, అందుకోసం టూరిజం సేఫ్టీ అండ్ ప్రొటెక్షన్ పాలసీ తీసుకురావాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ తెలిపారు. పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకునేలా ప్రణాళికలకు రూపకల్పన చేయాలని చెప్పారు. పర్యాటకాభివృద్ధి, ఉపాధి కల్పనపై పర్యాటక, దేవాదాయ, రోడ్లు, భవనాల శాఖల మంత్రులు, అధికారులతో డిప్యూటీ సిఎం సమన్వయ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా పర్యాటకుల భద్రతకు ప్రత్యేక విధానం తీసుకురావాలని సూచించారు. పర్యాటక ప్రదేశాల్లో శాంతి భద్రతలు పూర్తిగా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యాటకులతో ఎలా ప్రవర్తించాలనే అంశంపై ప్రవర్తనా నియమావళి తీసుకొచ్చి దానిని కచ్చితంగా అమలు చేయాలని చెప్పారు. హోటల్స్, ట్రావెల్స్ నిర్వాహకులు ఈ నియమావళి కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. టూరిజం హాట్ స్పాట్లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో హెలీ టూరిజం అభివృద్ధి చేయాలని చెప్పారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఆర్కిటెక్చర్‌ను అభివృద్ధి చేయాలన్నారు. 974 కిలోమీటర్ల సుదీర్ఘ తీర ప్రాంతం వెంబడి అడ్వెంచర్ టూరిజం, కృష్ణా, గోదావరి జిల్లాల్లో బోట్ రేసులు వంటి వాటిని నిర్వహించి ఆకర్షించాలన్నారు. మంగళగిరి, కొండపల్లి, సిద్ధవటం తదితర కొండ ప్రాంతాల్లో పర్వతారోహణకు అనువైన పరిస్థితులు కల్పించాలన్నారు. కవుల గొప్పతనాన్ని భావి తరాలకు అందించేలా గుర్రం జాషువా, కవి విశ్వనాథ సత్యనారాయణ, గురజాడ అప్పారావు, మొల్లమాంబ తదితరుల ఇళ్లను పరిరక్షించి వాటికి సాహితీ సర్క్యూట్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, పర్యాటకాభివృద్ధి సంస్థ ఎమ్‌డి ఆమ్రపాలి, అటవీశాఖ ఉన్నతాధికారులు శాంతిప్రియ పాండే, రాహుడల్ పాండే తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, బిసి జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

తల్లి బతికుండగానే రికార్డుల్లో చంపేశారు ...

- ఆమె చనిపోయినట్లు పత్రాలు సృష్టి
- వేరే వ్యక్తులకు భూమి రిజిస్ట్రేషన్
- రిజిస్ట్రేషన్ రద్దు చేసిన ఒంగోలు ఆర్‌డిఒ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఓ కుమారుడు తల్లి బతికి ఉండగానే చనిపోయినట్లు పత్రాలు సృష్టించాడు, తల్లికి చెందిన భూమిని ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశాడు. ఆ తల్లి తాను బతికే ఉన్నానని, అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని ఫిర్యాదు చేయటంతో తల్లిదండ్రులు, సీనియర్ పౌరుల పోషణ, సంక్షేమ ట్రిబ్యునల్, ఒంగోలు ఆర్‌డిఒ లక్ష్మీప్రసన్న అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయంతో పాటు మహిళ పోషణకు ఆర్థిక సాయం అందజేయాలని ఆదేశించారు. ముండ్లమూరు మండలం కొమ్మవరం గ్రామానికి చెందిన విప్పల రమాదేవికి భర్త కీర్తిశేషులు పెద్ద వెంకిరెడ్డి ఎకరా 96 సెంట్ల భూమిని 1995లో రిజిస్టర్ చేశారు. ఆ భూమి రమాదేవి పేర రెవెన్యూ రికార్డులలో ఉంది. రమాదేవికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కుమారుడు విప్పల వేణుగోపాల రెడ్డి తల్లిని పట్టించుకోకపోవటంతో ఆమె గుంటూరులోని అనురాగ్ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్నారు. వేణుగోపాల్‌రెడ్డి రెవెన్యూ అధికారులతో లాలూచీ పడి తన తల్లి మరణించినట్లు పత్రాలు సృష్టించి.. ఆ భూమిని ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశాడు. దీంతో విషయం తెలుసుకున్న విప్పల రమాదేవి తాను బతికే ఉన్నానని, అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని తల్లిదండ్రులు, సీనియర్ పౌరుల పోషణ, సంక్షేమ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. ఒంగోలు ఆర్‌డిఒ లక్ష్మీప్రసన్న విచారణ జరిపి అక్రమ రిజిస్ట్రేషన్ జరిగినట్లు గుర్తించారు. ఈ భూమి అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. విప్పల రమాదేవి పోషణకు కుమారుడు నెలకు రూ.15 వేలు ఇవ్వాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తప్పుడు మరణ పత్రాల్లో మోసం చేసే వారిపై, అధికారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మద్యం కేసులో బెయిల్ ఇవ్వండి

- 34వ నిందితుడు వెంకటేష్ నాయుడు పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

మద్యం కేసులో బెయిల్ మంజూరు చేయాలంటూ చెరుకూరు వెంకటేష్ నాయుడు దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించాలని సిఐడి సిట్‌ను హైకోర్టు ఆదేశించింది. ఇదే కేసులో ఎసిబి కోర్టు పలువురు నిందితులకు బెయిల్ మంజూరు చేసిందని, తనకు కూడా బెయిల్ మంజూరు చేయాలని వెంకటేష్ నాయుడు దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప సోమవారం విచారణ చేపట్టారు. సిఐడి దర్యాప్తునకు పూర్తి సహకరించానని, జైల్లో కొనసాగించాల్సిన అవసరం లేదని పిటిషనరు వాదన. దీంతో విచారణ ఈ నెల 30వ తేదీకి వాయిదా పడింది.

ట్యాక్స్ కోసం జనాభాను పెంచడానికి వీల్లేదు

- తేల్చి చెప్పిన హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

అధికారిక జనాభా లెక్కలకు ప్రభుత్వాలు వేర్వేరు నిర్వచనాలు చెప్పడానికి వీల్లేదని హైకోర్టు పేర్కొంది. చట్టంలో నిర్దేశించిన జనాభా నిర్వచనాన్ని మార్పులు చేర్పులు చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. అధికారిక జనాభా లెక్కల ఆధారంగానే బార్లకు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్‌ను వసూలు చేయాలంది. శాస్త్రీయ ప్రామాణికతను పాటించి తీరాలని తేల్చి చెప్పింది. 2011 తర్వాత జనాభా గణన జరగలేదని చెప్పి ఆ సంఖ్యను ఎట్టిపరిస్థితుల్లోనూ పెంచడానికి వీల్లేదంది. చట్ట ప్రకారం అందుబాటులో ఉన్న 2011 జనగణననే ప్రామాణికంగా తీసుకునే రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ ఖరారు చేయాలంది. 50 వేల కన్నా తక్కువ జనాభా ఉన్న మున్సిపాలిటీలో రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ రూ.35 లక్షలను వసూలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జస్టిస్ తర్లాడ రాజశేఖరరావు తీర్పు వెలువరించారు. మైదుకూరు మున్సిపాల్టీ జనాభా 50 వేలు కంటే తక్కువగా ఉన్నందున సదరు ట్యాక్స్‌ను రూ.55 లక్షల నుంచి రూ.35 లక్షలకు సవరించాలంటూ లక్ష్మీ వెంకటేశ్వర రెస్టారెంట్ అండ్ బార్ యజమాని సిజి వెంకట సుబ్బయ్య చేసిన అభ్యర్థనకు కడప జిల్లా ఎక్సైజ్ అధికారి జారీ చేసిన ప్రొసీడింగ్స్ చెల్లవని తేల్చింది. వాటిని రద్దు చేసింది. ఎక్సైజ్ ట్యాక్స్‌ను రూ.35 లక్షలకు సవరించాలని పిటిషనరు సుబ్బయ్య వినతిని మరోసారి పునఃపరిశీలన చేసి 6 వారాల్లో చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. మైదుకూరు మున్సిపాల్టీ జనాభా 2011 లెక్కల ప్రకారం 45,790 మంది. జనాభా 50 వేలకు పైబడి ఉందంటూ రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ రూ.55 లక్షలుగా ఎక్సైజ్‌శాఖ అధికారులు ఖరారు చేయడాన్ని సుబ్బయ్య హైకోర్టులో సవాల్ చేసిన కేసులో తీర్పు వెలువడింది. మున్సిపల్ కమిషనరు జనాభా పెరుగుదలను 1.9 శాతంగా లెక్కించి మొత్తం జనాభాను 56,310గా నిర్ధారించడాన్ని తప్పుపట్టింది. ఈ లెక్కలకు ఏ విధమైన శాస్త్రీయ ప్రామాణికత లేదని తేల్చింది. అధికారిక జనాభా లెక్కలకు కొత్త నిర్వచనం ఎలా చెబుతారని ప్రశ్నించింది. తమ ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకుని పిటిషనరు వినతిని 6 వారాల్లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించింది.

'పరకామణి' అంశంలో జగన్ క్షమాపణ చెప్పాలి

- బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రామ్‌ప్రసాద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిటిడిలో వెలుగుచూసిన పరకామణి కేసును చిన్నదిగా చెప్పిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రామ్‌ప్రసాద్ డిమాండ్ చేశారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అవినీతికి ఆది పురుషుడు వైఎస్ జగన్ అని, అలాంటి వ్యక్తికి పరకామణి కేసు చిన్న తప్పుగా కనిపిస్తోందని విమర్శించారు. పరకామణి కేసులో రవికుమార్ డబ్బు దోచేశారని పేర్కొన్నారు. అవినీతి డబ్బును లీగలైజ్ చేయడం జగన్‌కు అలవాటు అని విమర్శించారు. వైసిపి హయాంలో రూ.2 కోట్ల విలువైన తలనీలాలు మయన్మార్, థాయ్‌లాండ్ మీదుగా చైనాకు అక్రమంగా తరలించబడుతుండగా అస్సాం రైఫిల్స్ పట్టుకున్నారని తెలిపారు.

చెంగాలమ్మ ను దర్శించుకున్న ఇస్రో ఛైర్మన్

ప్రజాశక్తి - సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి

ఈనెల 24న జరగనున్న ఎల్‌విఎం 3 ఎం 6 బ్లాక్ 2 ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావాలని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ సూళ్లూరుపేటలోని చెంగాలమ్మ పరమేశ్వరి దేవి ఆలయాన్ని దర్శించుకున్నారు. వారిని సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి బి.ప్రసన్నలక్ష్మి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అనంతరం వేద పండితులచే అమ్మవారికి పూజలు నిర్వహించారు.

ముక్కంటి సేవలో ఇస్రో ఛైర్మన్

ఇస్రో ఛైర్మన్ నారాయణన్ సోమవారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. వీరికి ఆలయాధికారులు సాంప్రదాయ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం శ్రీహరికోట షార్ నుంచి నింగిలోకి దూసుకుపోయే ఎల్‌విఎం-6 బ్లూ బర్డ్ రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని ఆదిదంపతుల వద్ద పూజలు చేసినట్లు ఇస్రో ఛైర్మన్ తెలిపారు.

విధి నిర్వహణలో దూసుకుపోవాలి

- కానిస్టేబుళ్ల సేవలు ఎంతో విలువైనవి
- హోంమంత్రి అనిత

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ముఖ్యంగా శాంతిభద్రతలను కాపాడడంలో ఫ్రంట్‌లైన్ రన్నర్స్‌గా కానిస్టేబుళ్ల సేవలు ఎంతో విలువైనవని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. వృత్తికి గౌరవం తెస్తూ, ప్రజల్లో ధైర్యం నింపుతూ, నేరస్తుల గుండెల్లో భయం పుట్టిస్తూ విధుల నిర్వహణలో దూసుకుపోవాలని సూచించారు. పోలీస్ కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారికి శిక్షణ ప్రారంభ కార్యక్రమం సోమవారం ఒంగోలు పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హోంమంత్రి వంగలపూడి అనిత హాజరై.. జ్యోతి ప్రజ్వలన చేసి.. కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధిలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. నాలుగు లక్షల మంది పోటీదారుల నుంచి 6,100 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ట్రైనీలు పోలీస్ శాఖలో మాత్రమే కాకుండా రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, మంచి పనితనంతో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. పోలీసు శిక్షణ పొందుతున్న వారి కోసం ప్రత్యేకంగా ఈసారి ఒక డైటీషియన్‌ను కూడా ప్రభుత్వం నియమించినట్లు తెలిపారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోలీసు ఉద్యోగులకు శిక్షణను ఇస్తున్నామని, సైబర్ క్రైమ్, నార్కోటిక్స్ కట్టడి వంటి అంశాలపై అవగాహన పెంచుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ పి రాజాబాబు, ఎస్‌పి వి హర్షవర్ధన్ రాజు, పిటిసి ప్రిన్సిపల్ జిఆర్ రాధిక, ఎన్‌టిఆర్ పోలీస్ కమిషనరేట్ డిసిపి (అడ్మిన్) కెజివి సరిత, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతిలోపు బకాయిలు చెల్లించండి

- లేకుంటే పోరాటం తీవ్రతరం
- అడ్డంకులను అధిగమించి మామిడి రైతుల చలో కలెక్టరేట్ విజయవంతం

చిత్తూరు కలెక్టరేట్ ఎదుట మామిడి రైతుల నిరసన

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ప్రభుత్వ ఆదేశాలను లెక్కచేయకుండా రైతుల ను దగా చేస్తున్న గుజ్జు పరిశ్రమల తీరును నిరసిస్తూ మామిడి రైతులు చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. అనుమతులు లేవంటూ పోలీసులు అడ్డుగడుగునా అడ్డంకులు సృష్టించారు. రైతులు తమ గళాన్ని వినిపించేందుకు కూడా మైక్ పర్మిషన్ ఇవ్వకుండా అడ్డుకున్నారు. ఆంక్షలు, అడ్డంకులను అధిగమించి దాదాపు 300 మందికి పైగా మామిడి రైతులు చిత్తూరు కలెక్టరేట్ వద్దకు చేరుకుని తమ నిరసన గళాన్ని వినిపించారు. సంక్రాంతిలోపు మామిడి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు రూ.ఎనిమిది చెల్లించకుంటే జాతీయ రహదారుల దిగ్బంధనం, జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆమరణ నిరాహార దీక్షలకు దిగుతామని మామిడి రైతుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మామిడి రైతుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మునీశ్వర్‌రెడ్డి, బంగారు మురళి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశానుసారం రైతులకు ఇవ్వాల్సిన బకాయిలను మామిడి పరిశ్రమలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మామిడి సీజన్‌కు మళ్లీ పెట్టుబడులు పెట్టాల్సిన సమయం ఆసన్నమైనదని, బకాయిలు వెంటనే ఇవ్వాలని కోరారు. రైతులను మోసం చేసిన 40 గుజ్జు ఫ్యాక్టరీల యాజమాన్యం వైపు ఉంటారా? 40 వేల మంది మామిడి రైతుల పక్షాన ఉంటారో తెల్చుకోవాలని హెచ్చరించారు. టేబుల్ రకాలను రైతులు నేరుగా మార్కెటులో అమ్ముకోవడానికి ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయాలని, మామిడి అనుబంధ ఉత్పత్తులను తయారు చేసుకోవడానికి, కోల్డ్ స్టోరేజీలు, కుటీర పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలని డిమాండ్ చేశారు. వీరి పోరాటానికి మద్దతు తెలుపుతూ సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు మాట్లాడారు. గుజ్జు పరిశ్రమల వద్ద నిల్వ ఉన్న మామిడి పల్ప్‌ను తిరు మల తిరుపతి దేవస్థానం, ప్రముఖ పుణ్యక్షేత్రాలు, మధ్యాహ్న భోజనం పథకం, అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు సంఘం నాయకులు రామానాయుడు మాట్లాడుతూ.. గతంలో అనేకమార్లు జిల్లా కలెక్టర్‌తో చర్చలు జరిపినా సమస్యలు పరిష్కరించకపోవడం దారుమన్నారు. మామిడి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హేమలత, ఎఐటియుసి నాయకులు నాగరాజు పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఓబుల్ రాజు, జానపద వృత్తి కళాకారుల సంఘం అధ్యక్షులు కెఎస్.రామచంద్రన్, ప్రధాన కార్యదర్శి రవి, వివిధ ప్రజాసంఘాలు మామిడి రైతులకు మద్దతు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సుమిత్‌కు వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ స్పందిస్తూ.. సాధ్యమైనంత త్వరగా మామిడి రైతుల సమస్యలపై గుజ్జు పరిశ్రమలతో చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

సర్వం గణితమయం

అంకెలే మాటలుగా మారి
లోక రహస్యాలెన్నో చాటి చెబుతాయి
సున్నా నుంచీ అనంతం దాకా ప్రయాణం
గణితం చూపే దారి జ్ఞానానికి సంకేతం
కోణాల నడుమ దాగిన సౌందర్యం
సమీకరణల్లో దాగిన సత్యం

అంకెల ఆటలో దాగుంది జ్ఞానం
ఆలోచనలకు దారి చూపే విజ్ఞానం
రామానుజుడి జీవితంలో మెరిసిన అంకెలు
భారతీయ మేథస్సుకు నిలువెత్తు గుర్తులు
చిన్న చిన్న లెక్కలలో దాగి ఉన్న పెద్ద సత్యాలు
మనసుకు తర్కం నేర్పి చూపే సరైన మార్గాలు
శాస్త్రానికి శ్వాస, సాంకేతికానికి ఆధారం
ఇంజినీర్ల కలలకు ఇచ్చే ఆకారం
ఆకాశంలో ఉపగ్రహం పయనం చేయాలన్నా
గణిత గణనలే దానికి మార్గం చూపించాలన్నా

ఆలోచనలకు రెక్కలు ఇచ్చే శక్తి



సర్వ శాస్త్రాలకు అధిపతి
ప్రతి అడుగులోనూ గణితమే తోడు
జీవిత విజయానికి అది సరైన కోడు
అంకెలలో ఆనందం, లెక్కలలో లయ
గణితంతో నడిస్తే జీవితం
సార్థకమయా!

– బెందాళం సిద్ధార్థ్,
10వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
ముత్యాలపేట.

లెక్క చేయండి

పిల్లలూ, ఇక్కడ రెండు బాక్సులు ఇచ్చాం. ఖాళీ గడుల్లో సరైన అంకెలు వేసి కూడిక, తీసివేతల ద్వారా సమాధానాలు రాబట్టండి.

6	+		=	14
+		+		+
	+	9	=	16
=		=		=
13	+		=	

20	-	12	=	
+		+		+
25	-		=	13
=		=		=
	-		=	

నేను గీసిన బొమ్మ



పి.సృజన,
9వ తరగతి,
జడ్పీ స్కూల్, రాంపూర్,
నిజాంపేట, మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆపన్నులకు సహాయ హస్తం ఐవిఎం

సమాజంలో ఆర్థికంగా వెనకబడి ఉన్న వారికి, నిస్సహాయ స్థితిలో నిలిచిపోయినవారికి అండగా నిలుస్తోంది ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ (ఐవిఎం) సంస్థ. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలు, వరదలు, తుపాన్లు వంటివి సంభవించినప్పుడు బాధిత కుటుంబాలకు సహాయ హస్తం అందిస్తున్నారు ఆ సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్.

కృష్ణాజిల్లా చల్లపల్లి మండలం పురిటిగడ్డ కేంద్రంగా ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ (ఐవిఎం) సేవాసంస్థ గత రెండున్నర దశాబ్దాలుగా తన కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వేలాదిగా సామాజిక, సహాయ కార్యక్రమాలను చేపడుతోంది. తల్లిదండ్రులు లేని పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నారు. వృద్ధులు, వితంతువులకు సాయం అందిస్తున్నారు.

కరోనా కష్టకాలంలో ...

కరోనా మొదటి రెండో దశల్లో ఆపన్నులకు సహాయం అందించారు. మొదటి దశలో ఫ్రంట్‌లైన్ వారియర్స్‌కు ఎన్–95 మాస్కులు, శానిటైజర్లు, గ్లౌజులు, పేష్ షీల్డులను అందించారు. లాక్‌డౌన్‌తో ఉపాధి కోల్పోయిన 8000 మందికి బియ్యం, దుస్తులు, సరుకులు అందజేశారు. కరోనా రెండు దశల్లోనూ ప్రతిరోజూ అన్నదానం చేశారు. కరోనా సెకండ్ వేవ్‌లో ఎఎన్ఎంలకు పల్స్ ఆక్సీమీటర్లు, థర్మల్ స్కానర్లు, బీపీ మానిటర్లు ఇచ్చారు. అవనిగడ్డ కోవిడ్ సెంటరులో ఆక్సిజన్ సిలిండర్లను ఫ్లోమీటర్లు సమకూర్చారు. రెడ్‌క్రాస్‌కు 400 హోం ఐసోలేషన్ కిట్లు పంపిణీ చేశారు. సెకండ్ వేవ్‌లో రూ.35 లక్షలతో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. లాక్‌డౌన్ సమయంలో దివిసీమ ప్రాంతంలో చిక్కుకుపోయిన ఇతర రాష్ట్రాల కార్మికులకు పునరావాస చర్యలు చేపట్టారు. రెవెన్యూ, పోలీసు, వైద్య, ఆరోగ్యశాఖ మీడియా, పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య భద్రతా కిట్లను అందజేశారు.

మరో రూ.45 లక్షలు వితరణల రూపంలో అందజేశారు. కొన్నేళ్లుగా నిరుపేదలను దత్తత తీసుకుని ప్రతినెలా రూ.1.20 లక్షలతో బియ్యం, సురుకులు, వృద్ధులకు పింఛన్లు అందజేస్తున్నారు. వివిధ ప్రమాదాల్లో నిరాశ్రయులైన బాధితులకు తక్షణ సాయం, గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేస్తున్నారు.

అవసరార్థులకు ఆసరా

పేదరికంతో చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో వందలాది ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఈ సంస్థ తరఫున ఏటా రూ.లక్షలాది రూపాయలు పాఠశాలల ఫీజులు కడుతున్నారు. ఉన్నత విద్య చదువుకునే వారికి స్కాలర్‌షిప్‌లు, ల్యాప్‌టాపులు అందిస్తున్నారు. సంస్థ ఆర్థిక సహాయం పొందిన పలువురు ఇప్పుడు దేశంలోని పలు ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తూ తమ భవితకు బాటలు వేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఐవిఎం సంస్థ వైద్యసేవలు అందిస్తోంది. పెనమలూరు మండలం చోడవరం గ్రామానికి చెందిన ఒక యువకుడు రెటినిటిస్ పిగ్మెంటోసా అనే వ్యాధితో బాధపడుతుండగా ఐవిఎం రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేసింది. అతడికి ఆపరేషన్ విజయవంతమై చూపు మామూలు స్థితికి వచ్చింది.

అగ్నిప్రమాదాల్లో ఇళ్లు కాలిపోయి నిరాశ్రయులైన బాధితులకు ఐవిఎం తరఫున రూ.10 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. దుస్తులు, దుప్పట్లు, చీరలు, పంచెలు, లుంగీలు, టవళ్లు, టార్పాలిన్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నారు. సముద్ర, నదీ తీరప్రాంతాల్లో వరద ప్రభావిత ముంపు గ్రామాల్లోని కుటుంబాల వారికి నిత్యావసర సరుకులు, బియ్యం, నూతన వస్త్రాలు వంటివి అందజేస్తున్నారు. ప్రతినెలా నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు నిత్యావసర సరుకులు, పింఛన్లు అందిస్తూ ఆసరాగా నిలుస్తున్నారు. పర్వదినాలు, ప్రత్యేక రోజుల్లో ఆర్థిక సహాయం కూడా చేస్తున్నారు.

సామాజిక బాధ్యతతోనే..

సమాజంలో నేటికీ పేదరికం కారణంగా చాలామంది విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి వాటికి దూరంగా ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరమవుతున్న వారూ ఉన్నారు. అలాంటి వారికి దన్నుగా నిలబడాలన్నది మా ప్రయత్నం. ప్రకృతి వైపరీత్యాలతో నిరాశ్రయులై వారికి ఐవిఎం ద్వారా సేవ చేస్తున్నా. ఇదే ఒరవడి భవిష్యత్తులోనూ కొనసాగిస్తాం.

– డాక్టర్ వేములపల్లి సురేష్
ఐవిఎం ట్రస్ట్ వ్యవస్థాపక డైరెక్టర్

రంగవల్లులకు స్వాగతం!

సంక్రాంతి పండుగ హడావిడిలో ముగ్గులది ప్రత్యేక స్థానం. మరి ఇంకెందుకు ఆలస్యం? చకచకా ముగ్గులు వేసేయండి. 'జీవన' పాఠకులతో పంచుకోండి. తెల్ల కాగితంపై పెన్సిల్ లేదా బాల్‌పాయింట్ పెన్నుతో వేసిన ముగ్గులకు రంగులు నింపి పంపండి. అందరికీ అర్థమయ్యేలా నిలువు, అడ్డం చుక్కల వివరాలు కూడా పేర్కొనండి. మీ పేరు, చిరునామా, ఫొటో, ఫోన్ నెంబరు కచ్చితంగా పంపాలి. మెయిల్ ద్వారా పంపేవారు పూర్తి చిరునామా పంపాలి.

మా చిరునామా

రంగవల్లి

ప్రజాశక్తి దినపత్రిక, ప్రజాశక్తి భవనం, అరవింద హై స్కూలు దగ్గర,
అమరారెడ్డి కాలనీ, తాడేపల్లి - 522501, గుంటూరు జిల్లా.
మెయిల్ ఐడి : jeevanapageps@gmail.com, వాట్సాప్ : 83329 25496

ఉగాదికి నంది పురస్కారాలు

సినీరంగ సమస్యలపై ప్రభుత్వం దృష్టి : మంత్రి దుర్గేశ్

ఉగాది నాటికి నంది అవార్డుల ప్రదానం, నంది నాటకోత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని, దీనికి సీఎం చంద్రబాబు కూడా సానుకూలంగా ఉన్నారని సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సోమవారం నిర్వహించిన ఓ ప్రెస్‌మీట్‌లో తెలిపారు. అలాగే అమరావతిలో 'ఆవకాయ్' ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. జనవరి 8 నుంచి 10 వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలుగు సినిమా సాహిత్యం, కవిత్వం, సంగీతం, నృత్య విభాగాల్లో ఈ వేడుకలు ఉండనున్నాయి. కృష్ణానదీ తీరం పున్నమి ఘాట్, భవానీ ద్వీపంలో వీటికోసం ఏర్పాట్లు చేయనున్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు సినీరంగం దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సినీ ప్రముఖులతో ఒక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వివరాల ప్రకారం... ఈ ప్రక్రియ రెండు దశల్లో జరగనుంది. తొలుత సినిమాటోగ్రఫీ, హోంశాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో ఒక అంతర్గత సమావేశం జరుగుతుంది. చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సాంకేతిక, పరిపాలనాపరమైన చిక్కులను ఈ సమావేశంలో క్షుణ్ణంగా చర్చిస్తారు. అనంతరం, పరిశ్రమలోని అగ్ర నిర్మాతలు, దర్శకులతో భేటీ అవుతారు. అధికారుల నివేదిక, చర్చల ఆధారంగా ఆచరణాత్మక పరిష్కారాలను ఖరారు చేస్తారు. దానికి సంబంధించిన తేదీలను త్వరలో ప్రకటిస్తామని మంత్రి చెప్పారు.

టికెట్ల రేట్లపై కూడా ...

సినిమా టికెట్ రేట్లపై నెలకొన్న గందరగోళానికి చెక్ పెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. భారీ వ్యయంతో రూపొందే సినిమాల విషయంలో టికెట్ రేట్ల పెంపుదలపై ఒక విధానాన్ని రూపొందించనున్నారు. ప్రతిసారీ ప్రభుత్వం చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఒక స్థిరమైన నిబంధనలు తెచ్చే అవకాశం ఉంది.

ఏపీలో షూటింగ్ జరుపుకునే సినిమాలకు ప్రత్యేక రాయితీలు లేదా టికెట్ రేట్ల విషయంలో అదనపు వెసులుబాటు కల్పించడం ద్వారా రాష్ట్రంలో సినిమా షూటింగులను ప్రోత్సహించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. 'చిత్ర పరిశ్రమ సమస్యలను ప్రభుత్వం సానుభూతితో వింటోంది. ముఖ్యంగా చిన్న సినిమాల మనుగడ, పెద్ద సినిమాల పెట్టుబడి భద్రత రెండూ మాకు ముఖ్యమే. త్వరలోనే ఈ సమావేశానికి సంబంధించిన తేదీలను అధికారికంగా ప్రకటిస్తాం' అని మంత్రి పేర్కొన్నారు.

'ఎన్టీఆర్ సజీవ చరిత్ర' పుస్తకావిష్కరణ

తెలుగు చలనచిత్ర నటుడు, మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు జీవితాన్ని తెలియజేస్తూ రూపొందించిన 'ఎన్టీఆర్ సజీవ చరిత్ర' పుస్తకాన్ని దుబాయ్‌లో ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జీవితం కేవలం ఒక వ్యక్తిగత ప్రయాణం కాదని, అది ఒక ఉద్యమమని, ఒక జాతి చైతన్యమని ప్రపంచానికి చాటి చెప్పేలా ఈ పుస్తకాన్ని రూపొందించామన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పలువురు ప్రవాసాంధ్రులు పాల్గొన్నారు.

'చిన్ని చిన్ని మనసులు'కు అవార్డు

కొమ్మిరెడ్డి క్రియేషన్స్ బ్యానర్‌పై కొమ్మిరెడ్డి శ్రీనివాస్ నిర్మాతగా, రచయిత డాక్టర్ అడబాల లక్ష్మీనారాయణ దర్శకత్వం వహించిన 'చిన్ని చిన్ని మనసులు' లఘు చిత్రానికి అవార్డు దక్కింది. రాజమహేంద్రవరంలో అభినయ గోదావరి కళానికేతన్ నిర్వహించిన అంతర్జాతీయ తెలుగు లఘు చిత్రాల పోటీల్లో బెస్ట్ ఆఫ్ టెన్ ఫిల్మ్ అవార్డుతో పాటు, ఉత్తమ సంగీతం అవార్డును కూడా గెలుచుకుంది. ఈ అవార్డులను ప్రముఖ సినీ సీనియర్ నటులు నాగ మహేష్ చేతుల మీదుగా డైరెక్టర్ డాక్టర్ అడబాల లక్ష్మీనారాయణ, కో డైరెక్టర్ నాగరాజు కౌరు అందుకున్నారు.

అక్టోబర్ 2న దృశ్యం 3 విడుదల

బాలీవుడ్‌లో 'దృశ్యం' సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న 'దృశ్యం 3' వచ్చే ఏడాది అక్టోబర్ 2న విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన రెండు భాగాలు పలు భాషల్లో విడుదలై విజయాన్ని పొందాయి. తాజాగా హిందీ దృశ్యం–3 వర్షన్‌పై నిర్మాతలు అప్‌డేట్ ఇచ్చారు. అజయ్‌దేవ్‌గణ్ కథానాయకుడిగా దర్శకుడు అభిషేక్ పాఠక్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. విడుదల తేదీని తెలియజేస్తూ పాఠక్ విడుదల చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ సిరీస్‌లో మూడో భాగం ముందుగా మలయాళంలో రూపొందనున్న సంగతి తెలిసిందే. మూడో భాగంలోనూ మోహన్‌లాల్ నటించనుండగా జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే షూటింగ్ కూడా పూర్తయ్యింది. తెలుగు మూడో పార్ట్‌లో కథానాయకుడు వెంకటేష్ నటిస్తున్నారు.

లోక్‌సభ నియోజక వర్గాల వారీగా కొత్త అధ్యక్షులు

- 25 మందిని ప్రకటించిన టిడిపి
- ప్రధాన కార్యదర్శుల పేర్లు కూడా వెల్లడి

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

రాష్ట్రంలో లోక్‌సభ నియోజక వర్గాల వారీగా అధ్యక్షుల పేర్లను టిడిపి ప్రకటించింది. లోక్‌సభ నియోజకవర్గాల ఆధారంగా మొత్తం 25 జిల్లాలకు పేర్లను వెల్లడించింది. అధ్యక్షులతో పాటు ప్రధాన కార్యదర్శుల పేర్లనూ ప్రకటించింది. నాలుగు జిల్లాలకు మహిళలకు అవకాశం ఇచ్చిన టిడిపి.. ప్రధాన కార్యదర్శి పదవికి ఒక్క మహిళకూ అవకాశం ఇవ్వలేదు. అరకు, విజయవాడ, తిరుపతి, కర్నూలు, నంద్యాల పార్లమెంటు అధ్యక్షులుగా మహిళలకు అవకాశం ఇచ్చింది. కృష్ణా, విజయవాడ జిల్లాలకు అధ్యక్షులుగా నియమితులైన వీరంకి గురుమూర్తి, గద్దె అనురాధకు నందమూరి రామకృష్ణ ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.

పార్లమెంట్ పేరు	అధ్యక్షులు	ప్రధాన కార్యదర్శి
1.అనకాపల్లి	బత్తుల తాతయ్యబాబు	లాలం కాశీనాయుడు
2.అరకు (ఎస్టి)	మోజోరు తేజోవతి	దత్తి లక్ష్మినారాయణ
3.శ్రీకాకుళం	మొదలవలస రమేష్	పీరికట్ల విఠల్‌రావు
4.విశాఖపట్నం	చోడే వెంకట పట్టాభిరాం	లొడగల కృష్ణ
5.విజయనగరం	కిమిడి నాగార్జున	ప్రసాదుల వరప్రసాద్
6.అమలాపురం	గుత్తల సాయి	పాలం రాజు
7. ఏలూరు	బడేటి రాధాకృష్ణ	ముత్తారెడ్డి జగ్గవరపు
8.కాకినాడ	జ్యోతుల నవీన్	పెంకే శ్రీనివాస్ బాబా
9. నర్సాపురం	మంతెన రామరాజు	పితాని మోహన్‌రావు
10.రాజమండ్రి	బొడ్డు వెంకట రమణ చౌదరి	కాసి నవీన్
11.బాపట్ల	సలగల రాజశేఖర్ బాబు	నక్కల రాఘవ
12. గుంటూరు	పిల్లి మాణిక్యరావు	పోతినేని శ్రీనివాసరావు
13. మచిలీపట్నం	వీరంకి గురుమూర్తి	గోవు సత్యనారాయణ
14.నర్సారావుపేట	షేక్ జానే సైదా	నల్లపాటి రామచంద్ర ప్రసాద్
15. విజయవాడ	గద్దె అనురాధ	చెన్నుబోయిన చిట్టిబాబు
16.చిత్తూరు	షణ్ముగ రెడ్డి	వై సునీల్ కుమార్ చౌదరి
17.నెల్లూరు	బీద రవిచంద్ర	చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి
18.ఒంగోలు	ఉగ్ర నరసింహారెడ్డి	కొఠారి నాగేశ్వరరావు
19.రాజంపేట	సుగవాసి ప్రసాద్ బాబు	పఠాన్ ఖాదర్ ఖాన్
20. తిరుపతి	పనబాక లక్ష్మి	డాలర్ దివాకర్ రెడ్డి
21.అనంతపురం	పూల నాగరాజు	జి శ్రీధర్ చౌదరి
22. హిందూపూర్	ఎంఎస్ రాజు	హనుమప్ప
23. కడప	సిహెచ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి	వైఎస్ జబీవుల్లా
24. కర్నూలు	గుడిశె కృష్ణమ్మ	పూల నాగరాజు యాదవ్
25. నంద్యాల	గౌరు చరితారెడ్డి	ఎన్ఎండి ఫిరోజ్

ప్రభుత్వ నిర్మాణాలకు సిమెంటు ధరలు తగ్గింపు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి – అమరావతి

ప్రభుత్వ రంగంలో కొనసాగుతోన్న నిర్మాణ పనులకు వినియోగించే సిమెంటు ధరలను తగ్గిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిఎస్‌టి 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ద్వారా నిర్వహించే పనులకు ఈ తగ్గింపు వర్తిస్తుంది. పిపిసి, ఒపిసి, పిఎస్‌సి తరహా సిమెంటుపై తాజా ధరలను ప్రకటించారు. పిపిసి సిమెంట్ ధర గతంలో బస్తా రూ.260 ఉండగా, దానిని ఇప్పుడు రూ.240గా ఖరారు చేశారు. అలాగే ఒపిసి సిమెంటు ధర రూ.270 ఉండగా, దానిని రూ.249, పిఎస్‌సి సిమెంటు ధర రూ.250 ఉండగా, దానిని రూ.231కు తగ్గించారు. అయితే ఉత్తరాంధ్ర జిల్లాలుగా ఉన్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో మాత్రం తగ్గింపు తక్కువగా ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ జిల్లాల్లో పిపిసి సిమెంటు రూ.250, ఒపిసి సిమెంటు రూ.259, పిఎస్‌సి సిమెంటు రూ.241గా ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది.

ఎన్ఆర్ఇజిఎను రద్దు చేసే కుట్రలు ఆపాలి

- ఉపాధి చట్టం దాన ధర్మం కాదు.. రాజ్యాంగబద్ధమైన హక్కు
- కేంద్ర మాజీ మంత్రి కిశోర్‌చంద్రదేవ్

ప్రజాశక్తి – కురుపాం (పార్వతీపురం మన్యం జిల్లా)

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంఎన్ఆర్ఇజిఎ) అమలును బలహీనపరిచే కేంద్ర ప్రభుత్వ తాజా విధానాలు గ్రామీణ పేదల హక్కులపై నేరుగా దాడేనని కేంద్ర మాజీ మంత్రి, ఎన్ఆర్ఇజిఎ రూపకల్పన కమిటీ సభ్యులు వైరిచర్ల కిశోర్ చంద్ర దేవ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎంఎన్ఆర్ఇజిఎ దానధర్మం కాదని, ఇది గ్రామీణ పేదలు, ముఖ్యంగా ఆదివాసీలు, దళితులు, చిన్న రైతులు, ఆర్థికంగా బలహీన వర్గాలకు ఉపాధి భద్రత కల్పించే రాజ్యాంగబద్ధ హక్కుల చట్టమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నిరోధించడం, నిరుపేదలకు ఉపాధి భద్రత కల్పించడమే లక్ష్యంగా యుపిఎ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ చట్ట రూపకల్పన కమిటీలో కల్యాణ్ సింగ్ చైర్మన్‌గా, కాంగ్రెస్ తరఫున తాను, సందీప్ దీక్షిత్, వామపక్షాల తరఫున హన్నన్ మొల్లా వంటి నేతలు సభ్యులుగా పనిచేశారని తెలిపారు. గిరిజన వ్యవహారాలు, పంచాయతీ రాజ్ మంత్రిగా తాను ఉన్న సమయంలో గిరిజన ప్రాంతాల ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని షెడ్యూల్డ్ ఏరియాల్లో 150 పని దినాలు కల్పించామని వివరించారు. ఈ చట్టాన్ని నీరు గార్చేందుకు క్షేత్రస్థాయి వాస్తవాలను విస్మరించి డిజిటల్ విధానాలపై అతిగా ఆధారపడడం ద్వారా నెమ్మదిగా నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ఎంఎన్ఆర్ఇజిఎను బలహీనపరచడమనేది గ్రామీణ కార్మికులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించడమేనని, ఇది ఆదివాసి, అణగారిన వర్గాల జీవన విధానంపై నేరుగా దాడి చేయడమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విధానాలు భవిష్యత్తులో కార్పొరేట్, మైనింగ్ మాఫియా శక్తులకు ఉపయోగపడే పరిస్థితిని సృష్టిస్తాయని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ విధానాలను ఉపసంహరించుకొని, ఎంఎన్ఆర్ఇజిఎ అసలు లక్ష్యాలను పునరుద్ధరించి తగిన నిధుల కేటాయింపు, సమయానికి వేతనాల చెల్లింపు, గ్రామీణ కార్మికుల హక్కుల పరిరక్షణను నిర్ధారించాలని కోరారు. ఎంఎన్ఆర్జిఇఎ పరిరక్షణ కోసం ప్రజాప్రతినిధులు, పౌర సమాజ సంస్థలు, మీడియా సమిష్టిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

'అనంత'లో కాల్పుల కలకలం

- సిఐపై నిందితుడు కత్తితో దాడి

ప్రజాశక్తి – అనంతపురం

అనంతపురం జిల్లా కేంద్రం సమీపంలోని ఆకుతోటపల్లి వద్ద సోమవారం ఉదయం పోలీసుల కాల్పుల కలకలం రేగింది. ఓ కేసులో నిందితుడిని పట్టుకునేందుకు వెళ్లిన సిఐపై కత్తితో దాడి జరిగింది. దీంతో సిఐ నిందితునిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో నిందితునితో పాటు, సిఐ గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం... అనంతపురం జిల్లా కేంద్రం అరవింద్ నగర్‌లోని ఓ టి షాపు వద్ద ఆదివారం రాత్రి అజయ్, రాజు, మరో ఇద్దరు మద్యం సేవించారు. ఈ క్రమంలో ఓ విషయంపై అజయ్, రాజు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో రాజుపై అజయ్ కత్తితో దాడి చేశాడు. సమాచారం అందుకున్న రాజు కుటుంబ సభ్యులు అతన్ని చికిత్స నిమిత్తం అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించారు. వీరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు అజయ్ కోసం గాలిస్తున్నారు. సోమవారం ఉదయం అజయ్ అనంతపురం సమీపంలోని ఆకుతోటపల్లి వద్ద ఉన్నాడన్న సమాచారంతో టూటౌన్ సిఐ శ్రీకాంత్ తన సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లాడు. అజయ్ కంటపడగానే అతన్ని అరెస్టు చేసేందుకు సిఐ శ్రీకాంత్ ప్రయత్నించారు. అజయ్ తన వద్ద ఉన్న కత్తితో సిఐపై దాడికి పాల్పడ్డాడు. దీంతో సిఐ తన వద్ద ఉన్న గన్‌తో అజయ్ మోకాలిపై కాల్పులు జరపడంతో కింద పడిపోయాడు. వెంటనే పోలీసులు అజయ్‌ను, సిఐ శ్రీకాంత్‌ను చికిత్స నిమిత్తం అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఇద్దరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సంపాదకీయం

ఆటవిక పాలన చెల్లదు

జనసేన చీఫ్, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ పూనకాల లోడింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్. పూనకం పూనితే తానేమిటో తనేమి మాట్లాడుతున్నానన్న విచక్షణ కోల్పోతుంటారు. ఆ పరంపరలోనిదే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాలనను ఈ రాష్ట్రంలో అమలు చేయాలన్న వివాదాస్పద వ్యాఖ్య. శనివారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ కొందరికి 'యోగి' ట్రీట్‌మెంటే కరెక్టని తీర్పునిచ్చారు. రౌడీలు, వారి వెనకున్న వారి డేటాను 48 గంటల్లో సేకరించి రాజకీయ నిర్ణయం తీసుకుంటే అంతే సంగతులని ప్రతిపక్ష వైసిపినుద్దేశించి బహిరంగంగా హెచ్చరించారు. 'తాట తీస్తాం, రోమాలు తీసి కూర్చోబెడతాం, ఏ కీలుకు ఆ కీలు విరిచి మూలన కూర్చోబెడతాం, గీత దాటితే చేతుల్లో గీతలు తీసేస్తాం' అంటూ యోగి రాజ్యాంగాన్ని ఒప్పజెప్పారు. బిజెపి సి.ఎం యోగి ఆదిత్యనాథ్ పాలనలో యు.పి రాష్ట్రాన్ని అస్సలు క్రైమే జరగని, క్రిమినల్స్ లేని శాంతివనంగా అభివర్ణించాలన్న అభిలాష పవన్ మాటల్లో కొట్టొచ్చినట్లు కనిపించింది. కాగా మోడీ ప్రభుత్వం, అమిత్‌షా నిర్వహణలోని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) నివేదికలు దేశంలోనే అత్యధిక నేరాలు జరుగుతున్న రాష్ట్రం యు.పి. అని ఘోషిస్తున్నాయి. 2023లో ఎనిమిది లక్షల కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్ ఉన్నాయి. తాను పుస్తకాల పురుగునని వల్లించే పవన్ దృష్టికి ఈ కఠోర సత్యాలు రాకపోవడం విడ్డూరమే!

యోగి జమానాలో అరాచకాలకు యు.పి.అడ్డాగా తయారైందనడానికి రోజూ మీడియాలో రిపోర్టవుతున్న వార్తా కథనాలే నిదర్శనం. క్రిమినల్స్ ఏరివేత పేరిట విచ్చలవిడి బూటకపు ఎన్‌కౌంటర్లకు లెక్కేలేదు. ఆ రాష్ట్రంలో నడుస్తున్నది పోలీస్‌రాజ్ తప్ప అంబేద్కర్ రాజ్యాంగం ప్రబోధించిన ప్రజాస్వామ్య పాలన కాదు. మహిళలు, దళితులు, మైనార్టీలే లక్ష్యంగా రాజ్యహింసకు, ప్రైవేట్ గ్యాంగ్‌ల దాడులకు హద్దుపద్దు లేదు. కిడ్నాప్‌లు, గన్ కల్చర్, కుల, మత ఘర్షణలు, ఖాప్ పంచాయితీలలో దారుణ హింసాత్మక అమానవీయ శిక్షలు, ఆయుధాలతో వీధుల్లో మతోన్మాదుల స్వైర విహారం ఎక్కడ చూసినా కనిపిస్తాయి. గోరక్షణ పేరిట గూండాల పాశవిక హత్యలు, మూక దాడులు చెప్పనలవికాదు. చివరికి వాలంటైన్స్ డే రోజున పార్కులలో బలవంతంగా యువతీయువకులకు పెళ్లిళ్లు చేస్తున్న వైనాలనేకం. నేరస్తులుగా అభియోగాలు మోపబడ్డ మైనార్టీల నివాసాలను బుల్డోజర్లతో ప్రభుత్వమే కూల్చివేతలకు పాల్పడటం నిత్యకృత్యమైంది. యోగి సర్కార్ ఈ దుర్మార్గ చర్యలను సాక్షాత్తూ సుప్రీంకోర్టు తప్పుబట్టాల్సి వచ్చిందంటే పరిస్థితి ఎంత భయానకంగా ఉందో అర్థమవుతుంది.

కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని జిల్లాల్లో నేరాలు పెరుగుతున్నాయని కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన చెందారు. ఆస్తి తగాదాల్లో, సివిల్ కేసుల్లో అధికారుల జోక్యం ఎక్కువగా ఉందని పవన్ అదే వేదికపై అసహనం వెలిబుచ్చారు. ఎ.పి లో గణనీయంగా నేరాలు జరుగుతున్నాయని ఎన్‌సిఆర్‌బి పేర్కొంది. మహిళలపై నేరాల్లో, ఎస్.సి, ఎస్.టి లపై అఘాయిత్యాల్లో ఎ.పి పై స్థానాల్లోనే ఉంది. రాష్ట్రంలో నేరాలు పెరగడానికి ప్రభుత్వ వైఫల్యం కారణం కాదా? గంజాయి రహిత రాష్ట్రం చేస్తామని కూటమి ప్రతిజ్ఞ తీసుకోగా ఏ మూలన చూసినా గంజాయి వాసన గుప్పుమంటోందనడానికి ఈగల్ టీంలకు పట్టుబడుతున్న నిల్వలే సాక్ష్యం. ఎ.పి లో మహిళలు, ఆడ పిల్లలు 30 వేల మంది అదృశ్యమయ్యారని పవన్ ఆరోపించగా, అధికారంలోకొచ్చాక ఎంత మంది ఆచూకీ కనిపెట్టి కుటుంబాలకు అప్పగించారో తెలీదు. వందల కోట్ల రూపాయల ఆర్థిక నేరం చేశారన్న ఒక మాజీ ఎంపీపై సిబిఐ దర్యాప్తునకు సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం కూటమిలోనే ఉన్న ఆ నేత వ్యవహారంపై పవన్ స్పందనేమిటో? శాంతి సామరస్యాలకు ప్రతీకగా నిలిచిన మన రాష్ట్రంలో యోగి ట్రీట్‌మెంట్‌కు ఎంతమాత్రం ఆస్కారం లేదు. ఇక్కడి ప్రజలు అటువంటి ఆటవిక పాలనను వ్యతిరేకిస్తారు. మత సామరస్యం కోరుకుంటారు. బిజెపిని, మోడీని స్తుతించే క్రమంలో వారి ప్రాపకం కోసం ఎ.పి లో యోగి ట్రీట్‌మెంట్‌ను పవన్ ముందుకు తీసుకొచ్చినట్లు కనిపిస్తోంది. ప్రజాస్వామ్య విలువలపై లౌకిక స్వభావం కలిగిన పార్టీగా చెప్పుకుంటున్న టిడిపి, ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ 'యోగి' ట్రీట్‌మెంట్ వ్యాఖ్యలపై ఏమంటారో!

మహనీయుల మాట



కూలి పని వల్ల కార్మికుడికి ఆస్తి ఏమైనా పోగు పడుతోందా? వీసమంత కూడా లేదు. కూలి పని పెట్టుబడిని సృష్టిస్తుంది. అంటే కూలి పనిని దోచుకునే ఆస్తిని పుట్టిస్తుంది. మళ్లీ తాజాగా దోచుకోడానికి కూలీలను పుట్టిస్తే తప్ప పెరగలేని ఆస్తిని సృష్టిస్తుంది.

- కారల్ మార్క్స్, ఏంగెల్స్,

కమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక.

పేదరికం పెరుగుతుంటే తగ్గుతున్నట్లు చూపించడం ఎలా?

విశ్లేషణ

ఉత్సా పట్నాయక్

2025లో ప్రపంచబ్యాంక్ ప్రపంచంలో నిరుపేదల సంఖ్య, అంటే బొత్తిగా ఏమీ లేనివారి సంఖ్య చాలా వేగంగా తగ్గిపోతున్నదంటూ ప్రకటించింది. ఈ తగ్గుదల ప్రత్యేకించి ఆసియా ఖండంలో ఎక్కువగా జరిగినట్టు తెలిపింది. దీనిని ఆధారం చేసుకుని ఇప్పటికే చాలా ప్రచారం జరిగింది. ప్రపంచబ్యాంక్ ప్రకటించినదే నిజం అయితే అది చాలా ఆనందాన్ని కలిగించే విషయమే. కాని ఆ ప్రకటన వాస్తవం కాదు. ఈ బూటకపు ప్రకటన ప్రపంచబ్యాంక్, ప్రభుత్వాలు గత కొన్ని దశాబ్దాలుగా ఆచరిస్తున్న గణాంకాల తారుమారు నుంచి పుట్టుకొచ్చింది. ఈ తప్పుడు పద్ధతి మీద ఎన్ని విమర్శలు వచ్చినా వాళ్ళకి ఖాతరు లేదు. గత 50 సంవత్సరాలుగా పేదలు చేసే ఖర్చు స్థాయిని తక్కువ చేసి చూపిస్తున్నారు. అంటే, ఆ కనీస స్థాయి ఖర్చు కన్నా ఎక్కువ ఖర్చు చేస్తున్న వారంతా పేదరికంలో లేనట్టే లెక్క. అందుచేత ఆ స్థాయిని ఎంత తక్కువగా చూపితే పేదరికం అంత తక్కువగా ఉన్నట్టు చెప్పుకోవచ్చు. ఈ కనీస స్థాయిని కూడా క్రమంగా తగ్గిస్తూ వచ్చారు. ఇప్పుడు అది ఎక్కడిదాకా వచ్చిందంటే మనిషన్నవాడెవడూ అంత తక్కువ ఖర్చుతో బతకడం అసాధ్యం.

ఇండియాలో నిరు పేదలు జనాభాలో 5.25 శాతం మాత్రమే ఉన్నారంటూ ప్రపంచబ్యాంక్ ప్రకటించింది. తలసరి రోజు ఖర్చు రూ.62గా నిర్ధారించి అంతకన్నా తక్కువ ఆదాయం వస్తున్నవారు 5.25 శాతం మాత్రమే ఉన్నారని ప్రకటించింది. ఇక నీతి ఆయోగ్ 2022-23 నాటికి దేశంలో 5 శాతం మాత్రమే నిరుపేదలు ఉన్నట్టు ప్రకటించింది. గ్రామాల్లో రూ.57, పట్టణాల్లో రూ.69 చొప్పున రోజుకు తలసరి ఆదాయం గనుక వస్తే వారంతా నిరుపేదలు కానట్టే లెక్కించింది. ఈ సొమ్ముతో గ్రామాల్లో 2.9 లీటర్ల నీరు మాత్రమే వస్తుంది. అదే పట్టణాల్లో 3.5 లీటర్ల నీరు మాత్రం కొనగలుగుతారు. పేదరిక స్థాయి నిర్ధారించేటప్పుడు ఆ సొమ్ముతో రోజువారీ ఆహారపు అవసరాలతోబాటు వైద్యానికి, దుస్తులు వగైరాలకు, రవాణాకు, అద్దెకు కూడా చెల్లించగలిగేలా ఉండాలి. ఇప్పుడు నిర్ణయించిన స్థాయిలో బతకాలంటే వాళ్ళు ఇల్లూ వాకిలీ లేని బిచ్చగాళ్ళుగా మాత్రమే మిగులుతారు. ఈ లెక్కన చూస్తే మరో ఏడాది నాటికి ఇండియాలో నిరుపేదలు అనేవారే లేరంటూ ప్రభుత్వం ప్రకటించవచ్చు. ఎందుకంటే ఇంత తక్కువ స్థాయిలో బతకలేక ఆ నిరుపేదలంతా అప్పటికి చచ్చిపూరుకుంటారు. కనీస పౌష్టికాహార స్థాయిని బట్టి పేదరికపు స్థాయిని గనుక నిర్ణయిస్తే అది ప్రభుత్వం నిర్ణయించినదానికి మూడు రెట్లైనా ఉంటుంది. ఆ స్థాయికి దిగువన ఇప్పుడు 65 శాతం ప్రజలు పడిపోయారు.

"సామర్థ్యాన్ని పెంపొందించే శిక్షణ" పేరుతో మూడవ ప్రపంచ దేశాలలోని ఆర్థికవేత్తలకు పేదరికపు అంచనాల మీద

> **నీతి ఆయోగ్ 2022-23 నాటికి దేశంలో 5 శాతం మాత్రమే నిరుపేదలు ఉన్నట్టు ప్రకటించింది. గ్రామాల్లో రూ.57, పట్టణాల్లో రూ.69 చొప్పున రోజుకు తలసరి ఆదాయం గనుక వస్తే వారంతా నిరుపేదలు కానట్టే లెక్కించింది. ఈ సొమ్ముతో గ్రామాల్లో 2.9 లీటర్ల నీరు మాత్రమే వస్తుంది.**

ప్రపంచబ్యాంక్ అద్భుత శక్తి!



శిక్షణ నివ్వడానికి ప్రపంచబ్యాంక్ తన సలహాదారులను పంపుతోంది. వీళ్ల సలహా మేరకు చైనాలో పేదరికపు స్థాయిని నిర్ణయించారు. అక్కడ 1978 నాటి ధరల ప్రకారం ఏడాదికి 100 యువాన్లు వస్తే పేదరికంలో లేనట్టే లెక్క. దానిని 1997 ధరల స్థాయికి సవరించి, ఆహారేతర ఖర్చులను కూడా కలిపి రోజుకు తలసరి ఆదాయం 8.8 యువాన్లుగా తేల్చారు. ఆ సొమ్ముతో కేవలం 2.1 లీటర్ల మంచి నీరు మాత్రమే వస్తుంది. 2019 నాటికి ఈ ప్రాతిపదికన చైనాలో అసలు నిరుపేదలే లేకుండా పోయారు. దీనిని ఒక విజయంగా ప్రపంచబ్యాంక్ ప్రచారం చేసింది. ఆ తర్వాత 2020లో కనీస స్థాయిని 11 యువాన్లకు పెంచారు. విశ్లేషకుల అంచనాల ప్రకారం ఇప్పటికీ చైనాలో కనీస స్థాయిలో జీవించాలంటే నెలకు తలసరి ఆదాయం కనీసం 1000 యువాన్లు ఉండాలి. అధికారిక పేదరికపు స్థాయి కన్నా ఇది మూడు రెట్లు ఎక్కువ. ఈ మాత్రం ఖర్చు చేయలేని స్థితిలో ఉన్నవారు నేటికీ చైనా జనాభాలో ఐదో వంతు ఉన్నారు. అందుచేత అక్కడ నిరుపేదలు సున్నా శాతం అని, ఇండియాలో 5 శాతం అని చెప్పుకోవడం ఒట్టిమాటే.

అయితే, ఇటీవల చైనాలో శిక్షణ పొందిన పలువురు కార్యకర్తలను వేలాదిమందిని గ్రామీణ ప్రాంతాలకు పంపి అక్కడి ప్రజలు వాస్తవంగా గడుపుతున్న జీవనాన్ని పరిశీలించి నిరుపేదలుగా ఉన్నవారిని స్థానిక సంఘాల సహాయంతో గుర్తించి వారికి భారీ మొత్తాలను సహాయంగా అందించి వాళ్ళు పేదరికం నుంచి బైట పడడానికి నిర్దిష్టమైన చర్యలను తీసుకోవడం మొదలుపెట్టింది. ఒకమేరకు అదే విధమైన పద్ధతిలో ఇక్కడ కేరళలో ప్రభుత్వం వలంటీర్ల, స్వచ్ఛంద సంస్థల నెట్‌వర్క్ సహాయంతో దుర్భర దారిద్ర్యంలో బతుకుతున్నవారిని గుర్తించి వారికి తగు విధంగా పునరావాసానికి సహాయం అందించడంలో జయప్రదం అయింది.

ప్రపంచబ్యాంక్ మాత్రం ఇటువంటిదేమీ చేయడం లేదు. నిరుపేదరికపు స్థాయిని అమెరికన్ డాలర్లలో రోజుకు 3 డాలర్లుగా నిర్ధారించింది. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడు డాలరు-రూపాయి మారకపు విలువ ప్రకారం పేదరికపు స్థాయి రూ.270గా ఉండాలి. కాని వాస్తవ మారకపు రేటు ప్రకారం కాకుండా అందులో 0.28 శాతం రేటు ప్రకారం మాత్రమే లెక్కిస్తోంది! ఇక్కడి అధికారిక పేదరిక స్థాయికి దగ్గరగా ఉండేట్టు వాస్తవ మారకపు రేటును సవరిస్తోంది!

> **చాలా దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఈ పేదరికపు స్థాయిని లెక్కించే విధానాన్ని పౌష్టికాహార లభ్యత అన్న అంశంతో విడగొట్టి లెక్కించడం మొదలుపెట్టాయి. ఇది ప్రపంచబ్యాంక్ ఆదేశాల మేరకే జరుగుతోంది.**

ఇలా వివిధ దేశాల్లో అధికారిక లెక్కల్లో పేదరికపు స్థాయిని ఎందుకింత హీనమైన స్థాయికి దిగజార్చుతున్నారు? ఆ స్థాయిలో ప్రాణాలను నిలబెట్టుకోవడమే అసాధ్యం అన్న వాస్తవాన్ని తెలిసి కూడా ఎందుకిలా చేస్తున్నారు? చాలా దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఈ పేదరికపు స్థాయిని లెక్కించే విధానాన్ని పౌష్టికాహార లభ్యత అన్న అంశంతో విడగొట్టి లెక్కించడం మొదలుపెట్టాయి. ఇది ప్రపంచబ్యాంక్ ఆదేశాల మేరకే జరుగుతోంది. మొట్టమొదట లెక్కించిన కనీస పేదరిక స్థాయి మాత్రమే సరైన పద్ధతిలో, కనీస స్థాయి పౌష్టికాహార లభ్యత అన్న ప్రమాణాన్ని పాటిస్తూ నిర్ధారించడం జరిగింది. ఇక ఆ తర్వాత లెక్కించిన ప్రతీసారీ, మొదటి లెక్క ప్రకారం నిర్ధారించిన దానిని ధరల సూచీ ఆధారంగా సవరిస్తూ వచ్చారు. అలా సవరించిన తర్వాత ఆ సొమ్ముతో కనీస పౌష్టికాహారం పొందగలుగుతున్నారా లేదా అన్నది మాత్రం ఎక్కడా పరిశీలించిన పాపాన పోలేదు. ఈ ధరల సూచీని లెక్కించే విధానం ఏమిటి? కొన్ని కనీస అవసరాలైన వస్తువులను, సేవలను కలిపి వాటిలో ఏది ఎంత అవసరమో నిర్ధారిస్తారు. ఆ ప్రకారం ఆ వస్తువులను, సేవలను పొందడానికి ఎంత ఖర్చు అవుతుందో నిర్ణయిస్తారు. ఇది ప్రారంభ సంవత్సరంలో మాత్రమే. దానిని బేస్ ఇయర్ (ప్రాతిపదిక సంవత్సరం) అంటారు. ఇక ఆ తర్వాత లెక్కించిన ప్రతీసారీ వాటి వాస్తవ ధరలలో వచ్చిన మార్పులను పట్టించుకోరు. మొత్తం మార్కెట్‌లో ధరల హెచ్చుతగ్గులను బట్టి సవరిస్తూంటారు.

ఇండియాలో ఈ బేస్ ఇయర్ 1973. చైనాలో అది 1978. 1973లో ఇండియాలో కనీస స్థాయి లెక్క వేసినప్పుడు గనుక అప్పటి ప్రభుత్వం "మేము 1921 నాటి ధరలను తీసుకుని వాటిని ఆ తర్వాత పెరిగిన రేటు ప్రకారం సవరిస్తాం" అనిగాని ప్రకటించి వుంటే ఎంత హాస్యాస్పదంగా ఉండేది? అప్పుడు ప్రభుత్వం అలా చేయలేదు. ఆనాటి వాస్తవ ధరలనే లెక్కలోకి తీసుకుంది. కాని ఇప్పుడు ప్రభుత్వంగాని, ప్రపంచ బ్యాంక్ గాని 52 సంవత్సరాల క్రితపు ధరల ప్రాతిపదిక మీదనే లెక్కిస్తామంటున్నాయి! ఈ దేశంలో చదువుకున్న పబ్లిక్ ఎవరికీ ఈ ప్రభుత్వం, ప్రపంబ్యాంక్ అనుసరిస్తున్న పద్ధతి ఎంత అర్థరహితమో తెలియదు గనుకనే ప్రభుత్వపు ఆటలు సాగుతున్నాయి.

1973 నాటికి గ్రామీణ భారతంలో రోజుకు 2200 కేలరీల శక్తినిచ్చే ఆహారాన్ని కనీసం తీసుకోగలగాలంటే ఒక వ్యక్తికి నెలకు రూ.49 ఆదాయం అవసరం అని నిర్ధారించారు. ఆ మేరకు ఆదాయం పొందలేకపోతున్నవారు ఆనాటికి 56.4 శాతం జనాభా ఉన్నారు. ఇది దాదాపు వాస్తవ పరిస్థితిని సూచించింది. అదే పౌష్టికాహార ప్రమాణాలను అనుసరించి 2011-12లో లెక్కించినప్పుడు నెలకు ఒక వ్యక్తికి గ్రామీణ ప్రాంతంలో కనీసం రూ.1320 ఖర్చు అవుతుందని తేలింది. ఆ ప్రకారం ఆదాయం పొందలేకపోతున్నవారు 66.8 శాతం అని లెక్క వస్తోంది. అంటే నిరుపేదలు 56.4 నుండి 66.8 శాతానికి గణనీయంగా పెరిగారని కనిపిస్తోంది. కాని ప్రభుత్వం ఆ విధంగా పౌష్టికాహార లభ్యత అన్న ప్రమాణాన్ని పరిగణించకుండా కేవలం 1973 నాటి ధరలను 2011-12 నాటి ధరల సూచీలో వచ్చిన పెరుగుదలను బట్టి సవరించి అధికారిక పేదరిక స్థాయిని రూ.816గా నిర్ధారించింది. ఆ మేరకు ఆదాయం పొందలేకపోతున్నవారు 25.7 శాతం మాత్రమేనని ప్రకటించింది. పౌష్టికాహార లభ్యత ప్రమాణంగా లెక్కించిన దానికి, అంటే రూ. 1320కి ప్రభుత్వ లెక్కకి తేడా ఎంత వచ్చిందో చూడండి! అంటే వాస్తవంగా పౌష్టికాహారం పొందలేకపోతున్న వారినందరినీ లెక్కించే బదులు, చాలా తక్కువమందిని మాత్రమే నిరుపేదలుగా గుర్తించడం జరిగిందన్నమాట.

అదే పట్టణ ప్రాంతాలవరకు వస్తే కనీసం 2100 కేలరీల శక్తినిచ్చే ఆహారాన్ని పొందడానికి 1973 నాటికి పట్టణాల్లో ఒక వ్యక్తికి కనీసం రూ.56.6 అవసరమని లెక్కించారు. ఆ మేరకు ఆదాయం పొందలేకపోతున్నవారు అప్పటికి 49 శాతం ఉన్నారని తేల్చారు. పౌష్టికాహార లభ్యత ప్రాతిపదికన లెక్కిస్తే 2011-12 నాటికి నెలకు ఒక వ్యక్తికి రూ.2130 కనీస ఆదాయం అవసరం అని, ఆ మేరకు ఆదాయం పొందలేకపోతున్నవారు 62 శాతానికి పెరిగారని తేలింది. కాని అధికారిక లెక్కలు మాత్రం కనీస ఆదాయం రూ.1000 సరిపోతుందని, అది కూడా పొందలేకపోతున్నవారు 13.7 శాతం మాత్రమేనని ప్రకటించాయి. పైగా కనీస పౌష్టికాహారం 1775 కేలరీలు రోజుకి ఉంటే సరిపోతుందని నిర్ణయించి ఈ లెక్కలు వేశారు. అయితే అలా తగ్గించిన వాస్తవాన్ని ఎక్కడా ప్రకటించలేదు.

ఇలా ప్రతీసారీ అధికారిక లెక్కలు పేదరిక స్థాయిని అంతకంతకూ తగ్గిస్తూనే వస్తున్నాయి. అది కాస్తా ఇప్పుడు అసందర్భమైన, అర్థం లేని స్థాయికి చేరింది. ఇలా జరుగుతుందని నేను 2013లో ఒక వ్యాసంలో హెచ్చరించాను కూడా. ప్రభుత్వం నిర్ణయించిన పేదరిక స్థాయి కనీసం ప్రాణాలనైనా నిలబెట్టుకోడానికి కూడా పనికిరాదు. ఆ నిరుపేదలు జీవించివుండరు. అందుచేత మా దేశంలో నిరుపేదలే లేరు అని చెప్పుకోవడం కన్నా అర్థం లేనిది ఏమైనా ఉంటుందా? మనకన్నా చాలా ఆలస్యంగా పేదరిక స్థాయిని లెక్కించడం మొదలుబెట్టినందువల్ల చాలా ఆఫ్రికన్ దేశాలలో ఇప్పుడున్న కనీస పేదరిక స్థాయి మన దేశంలోని స్థాయి కన్నా ఎక్కువగానే ఉంది.

> **ఒక పక్క పెరుగుతున్న విద్య, వైద్యపు ఖర్చులతో కోట్లాదిమంది అదనంగా పేదరికంలోకి అనునిత్యమూ దిగజారిపోతూ వుంటే, కనీస పౌష్టికాహార లోపం వారిని జీవచ్ఛవాలుగా చేస్తూ వుంటే, మరోపక్క ప్రపంచబ్యాంక్ తన తప్పుడు లెక్కలతో నిరుపేదలు తగ్గిపోయారంటూ ప్రకటిస్తూ వారిని అవహేళన చేస్తూనే వుంది.**

ఇండియాలో 50 సంవత్సరాల క్రితం ఏ యే వస్తువులను, సేవలను కనీస అవసరాల ప్రాతిపదిక నిమిత్తం తీసుకున్నారో, అవే వస్తువులు, సేవలు నేటికీ కొనసాగుతున్నాయని కాస్సేపు అనుకుందాం. నిజానికి కాలానుగుణంగా కనీస అవసరాలు మారుతూవుంటాయి. ఆ మార్పును పరిగణనలోకి తీసుకోవాలి. కాని అలా తీసుకోకపోయినప్పటికీ, పాత స్థాయిలోనే అవసరాలు కొనసాగుతున్నాయని అనుకున్నప్పటికీ, వాటిలో వచ్చిన మార్పులనైనా పరిగణనలోకి తీసుకోవాలి కదా. 50 సంవత్సరాల క్రితం విద్య, వైద్యం ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందుతూవుండేవి. అప్పుడు వాటి కోసం చేయవలసిన ఖర్చు నామమాత్రంగా ఉండేది. ఇప్పుడు ఆ సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. వాటి ధరలు శరవేగంగా పెరిగిపోతూ వున్నాయి. ఇటు వైద్యానికి, చదువుకు, అటు ఆహారానికి ఖర్చు సర్దుబాటు చేయడం చాలా కుటుంబాలకు అసాధ్యం అయిపోతోంది. దీని వలన ఎక్కువమంది పేదల పౌష్టికాహార స్థాయి పడిపోతోంది. అంతేగాక, ఇంతవరకూ పేదలుగా పరిగణించబడనివారు కూడా ఇప్పుడు పేదరిక స్థాయికి దిగువకు జారిపోతున్నారు. జాతీయ శాంపిల్ సర్వే గణాంకాల ప్రకారం ఇండియాలో గ్రామాల్లోను, పట్టణాల్లోను తలసరి పౌష్టికాహార లభ్యత చాలా వేగంగా పడిపోయింది.

ఒలింపిక్ క్రీడల్లో హైజంప్ చేసే క్రీడాకారుడు ఎంత ఎక్కువ ఎత్తు దాటి దూకగలిగితే అంత గొప్ప. అదే క్రీడాకారుడు గనుక తాను దాటవలసిన జంప్ బార్ (దాని పైకి ఎగిరి దూకాలి) ఎత్తును క్రమంగా తగ్గించుకుంటూ, తానే ఛాంపియన్‌ని అని చెప్పుకోవడం ఎంత అడ్డగోలుగా ఉంటుంది? ఒక స్కూల్ ప్రిన్సిపాల్ పరీక్షలలో పాస్ మార్కును 50 నుంచి 2కి తగ్గించి తన స్కూల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రకటిస్తే ఎలా ఉంటుంది? వెంటనే ఆ ప్రిన్సిపాల్‌ను ఉద్యోగంలోంచి వెళ్ళగొడతారు. కాని ఇదేమాదిరి తప్పుడు విధానాన్ని అమలుపరుస్తున్న ప్రపంచబ్యాంక్‌ను శిక్షంచే అంతర్జాతీయ వేదిక ఏదైనా ఉందా? ఐరాస ప్రత్యేక ప్రతినిధిగా నియమించబడిన ఫిలిప్ ఆల్స్టన్ 2020లో నిష్టదరిద్రం మీద, మానవ హక్కుల ఉల్లంఘన మీద తీవ్ర ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయంటూ సమర్పించిన నివేదికను ప్రపంచ బ్యాంక్ తోసిపుచ్చింది. ఆ నివేదిక ప్రపంచబ్యాంక్ పేదరికాన్ని లెక్కించడానికి అనుసరిస్తున్న పద్ధతులు ఎంత అవాస్తవికమో ఎత్తిచూపింది. ఒక పక్క పెరుగుతున్న విద్య, వైద్యపు ఖర్చులతో కోట్లాదిమంది అదనంగా పేదరికంలోకి అనునిత్యమూ దిగజారిపోతూ వుంటే, కనీస పౌష్టికాహార లోపం వారిని జీవచ్ఛవాలుగా చేస్తూ వుంటే, మరోపక్క ప్రపంచబ్యాంక్ తన తప్పుడు లెక్కలతో నిరుపేదలు తగ్గిపోయారంటూ ప్రకటిస్తూ వారిని అవహేళన చేస్తూనే వుంది.

(స్వేచ్ఛానుసరణ)

★

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ఇలాగా?

విమర్శ

కె. విజయగౌరి

> **ప్రభుత్వ పాఠశాలలు నిజంగా బలపడాలంటే... నష్టదాయక సంస్కరణలను తక్షణం రద్దు చేయాలి. ఉపాధ్యాయులను పూర్తిగా బోధనకే పరిమితం చేయాలి. పరీక్షా, మూల్యాంకన విధానాల పునర్విమర్శ, ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక నిధుల కేటాయింపు, ఎన్‌ఇపి 2020 రద్దు, రాష్ట్ర అవసరాలకు అనుగుణమైన విధానం చేపట్టడం వంటి అంశాలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలతో విస్తృత చర్చలు చేయాలి. విద్యను వ్యాపారీకరణ వైపుకు లాక్కెళ్లే మార్గాలను విడనాడి, పిల్లల అభివృద్ధి కేంద్రంగా ఉండే పాఠశాల వ్యవస్థను పునర్నిర్మించడం ద్వారా మాత్రమే నిజమైన బలోపేతం జరుగుతుంది.**

రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం 'ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాం' అని పదేపదే చెబుతున్నప్పటికీ, కనిపిస్తున్న వాస్తవాలు మాత్రం దీనికి విరుద్ధంగా ఉన్నాయి. నిజమైన బలోపేతం అంటే పిల్లల సంఖ్య పెరగాలి. సరిపడా ఉపాధ్యాయులు ఉండాలి. వారికి బోధనకు పూర్తిస్థాయి సమయం ఉండాలి. పాఠశాలల్లో గుణాత్మక విద్య వికసించాలి. కానీ నేడు ఈ అవసరాలకు బదులుగా సమస్యలే పెరుగుతున్నాయి.

విద్యార్థుల తగ్గుదలే! బలోపేతం ఎక్కడ?

గత మూడు విద్యా సంవత్సరాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఇలా తగ్గిపోయింది. 2023-24లో 81,08,406 మంది విద్యార్థులు ఉండగా, 2024-25లో 78,69,714కు, 2025-26 నాటికి 76,02,854 తగ్గుతూ వున్నారు. ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో పిల్లలు ప్రభుత్వ పాఠశాలల నుండి జారిపోతున్నారు. ఇది బలోపేతానికి సంకేతమా లేక బలహీనతకు చిహ్నమా? గత ప్రభుత్వం అమలు చేసిన సంస్కరణలను ప్రస్తుత ప్రభుత్వం అప్పుడు విమర్శించింది. ఇప్పుడు వాటిని రద్దు చేయకుండా అదే దారిలో మరిన్ని దుష్పరిణామాలకు దారితీసే చర్యలను తీసుకొస్తున్నది. 'సాల్ట్' వంటి ఒప్పందాలు వేగంగా అమలవుతున్నాయి.

ఉపాధ్యాయులను పాఠం చెప్పనీయని వ్యవస్థ

విద్యా సంవత్సరం మొదలైన రోజు నుంచే పాఠాలు చెప్పే అవకాశాన్ని యాప్‌లు, రికార్డులు, మీటింగ్‌లు, అప్రయోజక కార్యక్రమాలు అడ్డుకుంటున్నాయి. లీప్ యాప్‌లో 70 రకాల టైల్స్, విద్యామిత్ర, ఐఎమ్‌ఎమ్‌ఎస్, దీక్ష, పి.ఎం, ఎస్‌ఎఎస్‌ఎ వంటి అప్లికేషన్ల పనులు ఉపాధ్యాయుల సమయాన్ని పూర్తిగా ఆక్రమిస్తున్నాయి. ఆన్‌లైన్ శిక్షణలు, 20 రోజులపాటు యోగా డే, మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమాలు ఇవన్నీ కలిపి బోధనా పీరియడ్లను తీవ్రంగా తగ్గించాయి. పరీక్షల మూల్యాంకనం గందరగోళంగా ఉందని ఉపాధ్యాయుల అభిప్రాయం. ఎన్‌ఇపి విధానాల బలవంతపు అమలు పరిస్థితులను మరింత క్లిష్టం చేశాయి. ఇతర రాష్ట్రాల్లో ఎప్పుడూ చూడని విధంగా "పాఠాలు చెప్పనీయండి" అంటూ ఉపాధ్యాయులు ఉద్యమానికి దిగాల్సిన పరిస్థితి వచ్చింది.

పిల్లలు తగ్గుతున్నా 'సంస్కరణలు' పెరుగుతున్నాయ్!

పిల్లలు తగ్గిపోతున్నారు. ఉపాధ్యాయులు తగ్గుతున్నారు. తరగతులు విలీనమవుతున్నాయి. పాఠశాలలు మూత పడుతున్నాయి. తొమ్మిది రకాల పాఠశాలలతో గందరగోళం పెరిగింది. ఈ పరిస్థితుల్లో విద్యను బలోపేతం చేస్తామనడాన్ని ఎలా నమ్మాలి? ఉపాధ్యాయుల బోధనకన్నా డిజిటల్ ట్రాకింగ్, యాప్‌లు, గణాంకాలు ముఖ్యమయ్యాయి. పిల్లల అభ్యసనానికి అవసరమైన వాతావరణం బలహీనమైంది.

ఆకర్షణ కోల్పోతున్న ఉపాధ్యాయ వృత్తి

వర్క్ ఫౌండేషన్, ఎన్‌ఎఫ్‌ఇఆర్ నివేదికల ప్రకారం ఉపాధ్యాయులు అత్యధిక ఒత్తిడికి గురవుతున్నారు. సెలవుల్లో కూడా వృత్తికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. నిరంతర ఆన్‌లైన్ గణాంకాల సమర్పణ ఒక నియమంగా మారింది. 35 దేశాల సర్వేలో భారత యువత ఉపాధ్యాయ వృత్తిని 8వ స్థానంలో మాత్రమే ఎంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయులపై ఒత్తిడి పెరగడం, గౌరవం తగ్గడం దీనికి ప్రధాన కారణాలు.

రాష్ట్రంలో సంక్షోభ కారణాలు స్పష్టమే

మాతృభాషలో బోధన నిలిపివేత, పూర్తిగా ఆంగ్ల మాధ్యమం, 9 రకాల పాఠశాలలు, సింగిల్ మీడియం కారణంగా ఉపాధ్యాయుల తగ్గింపు, ప్రాథమిక పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్ల బదిలీలు, 12 వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు, బడ్జెట్ కేవలం రూ.10 కోట్లు మాత్రమే. ఒకే ఏడాదిలో

2,66,860 మంది పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు మారారు. ఈ సంఖ్యలు ప్రభుత్వ విద్యా వ్యవస్థపై పెరిగిన అనుమానం, విధానాల వైఫల్యాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

ప్రభుత్వ పాఠశాలలు నిజంగా బలపడాలంటే...

నష్టదాయక సంస్కరణలను తక్షణం రద్దు చేయాలి. ఉపాధ్యాయులను పూర్తిగా బోధనకే పరిమితం చేయాలి. పరీక్షా, మూల్యాంకన విధానాల పునర్విమర్శ, ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక నిధుల కేటాయింపు, ఎన్‌ఇపి 2020 రద్దు, రాష్ట్ర అవసరాలకు అనుగుణమైన విధానం చేపట్టడం వంటి అంశాలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలతో విస్తృత చర్చలు చేయాలి.

విద్యారంగం బలోపేతం కావాలంటే మాటలు కాదు. లోపాలను అంగీకరించి, విధానాలను సరిచేసి, ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచే దిశగా ప్రభుత్వం నడవాలి. విద్యను వ్యాపారీకరణ వైపుకు లాక్కెళ్లే మార్గాలను విడనాడి, పిల్లల అభివృద్ధి కేంద్రంగా ఉండే పాఠశాల వ్యవస్థను పునర్నిర్మించడం ద్వారా మాత్రమే నిజమైన బలోపేతం జరుగుతుంది.

/వ్యాసకర్త యు.టి.ఎఫ్ సీనియర్ నాయకులు,
సెల్: 8985383255/

ఉపాధికి హామీ లేని పథకం

రెండు దశాబ్దాలుగా దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధికి హామీ ఇచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తన పేరు, రూపు మార్చుకోబోతోంది. ఆ దిశగా ప్రవేశపెట్టబడే బిల్లుని కేంద్రం పార్లమెంట్ సభ్యులకు సర్క్యులేట్ చేసింది. ఈ బిల్లులో ప్రతిపాదనలు ఇంతవరకూ ఉన్న హామీని నీరుకార్చేవిగా కనబడుతున్నాయి. చేస్తున్న పెద్ద మార్పు ఈ పథకాన్ని డిమాండ్ ఆధారితం కాకుండా సరఫరా ఆధారితం చెయ్యడం. ఇంకో మార్పు కేంద్రం ఇస్తున్న 90 శాతం నిధుల వాటా 60 శాతానికి తగ్గించడం, రాష్ట్రం బాధ్యత 10 శాతం నుండి 40 శాతానికి పెంచడం. ఈ మార్పు వల్ల రాష్ట్రాలపై ఆర్థిక భారం పెరుగుతుంది. నిధుల పరంగా ఉన్న సౌలభ్యం పోయి, అమలులో ఉదాసీనత, సర్దుబాటు ధోరణి పెరిగి పథకం అమలుపై వ్యతిరేక ప్రభావం పడుతుంది. వ్యవసాయ పనుల సీజన్‌లో ఈ పథకం కూడా ఉండడం వల్ల వ్యవసాయ కార్మికులకు డిమాండ్ ఉండి మెరుగైన వేతనాలు దక్కేవి. ఇప్పుడు ఆ సీజన్‌లో పథకం ఉండబోదు అంటున్న మార్పు వల్ల పనులు చేతిలో ఉన్నా, పైసలు బొటాబొటీ కానున్నాయి. వికసిత భారత్ అన్నది బిల్లు పేరులోనే కాకుండా చట్టం స్ఫూర్తిలో కనబడాలి.

**- డా.డి.వి.జి. శంకరరావు,
మాజీ ఎంపీ.**

2023లోనే వన్డేలకు గుడ్‌బై చెబుదామనుకున్నా!

- టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ

టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ టెస్టులకు, టి20లకు గుడ్‌బై చెప్పి కేవలం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నారు. వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగడానికి గల కారణాలేమిటనే విశేషాలను తెలిపాడు. గురుగ్రామ్‌లోని మాస్టర్ యూనియన్ కార్యక్రమంలో పాల్గొని రోహిత్ శర్మ ఈ విషయాలన్నీ వెల్లడించాడు. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఓటమితో తాను ఎంతో మానసిక క్షోభను ఎదుర్కొన్నానని, ఒకానొక దశలో ఈ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పాలని అనుకున్నట్లు తెలిపాడు. 2023 ఐసిసి వన్డే ప్రపంచకప్ భారత్ ఆతిథ్యమివ్వగా.. ఆ టోర్నీలో భారత్ లీగ్ దశ నుంచి ఫైనల్ వరకు ఏకంగా 9మ్యాచుల్లో గెలిచి టైటిల్‌పోరుకు సిద్ధమైంది. కానీ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో అనూహ్యంగా ఆరు వికెట్ల తేడాతో ఓడి వన్డే ప్రపంచకప్‌ను చేజార్చుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా భారతజట్టు అప్పటి ఓటమి గల కారణాలు, అనంతరం తాను ఎదుర్కొన్న భావోద్వేగ క్షణాలను గుర్తు చేసుకున్నాడు.

ఫైనల్ మ్యాచ్ ఓటమితో తాను పూర్తిగా దిక్కుతోచని స్థితిలోకి వెళ్లిపోయానని, ఒకానొక సందర్భంలో ఇక క్రికెట్ ఆడకూడదని నిర్ణయించుకున్నానని తెలిపాడు. ఆ వేదికపైనే వన్డే ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పాలని నిర్ణయించుకున్నా.. తాను ఎంతో ఇష్టపడే ఆట నుంచి ఇప్పుడే దూరంగా ఉండడం మంచిదా? అనే నిర్ణయం తీసుకోవడానికి ముందు కొద్దిరోజులు ఆలోచించి ఆ నిర్ణయం తీసుకోవాలనుకున్నట్లు తెలిపాడు. ఆ ఓటమి బాధ నుంచి బయటపడడానికి తనకు చాలాకాలం పట్టిందని, తనేకాకుండా ప్రతి ఒక్క ఆటగాడు ఫైనల్లో పరాజయంతో చాలా నిరాశకు గురయ్యారన్నాడు. ఆ ఓటమిని పూర్తిగా జీర్ణించుకోలేకపోయామని, తాను 2022లో కెప్టెన్సీ బాధ్యతలు అందుకున్నప్పటినుంచి వన్డే ప్రపంచకప్‌కు పూర్తిగా సిద్ధమయ్యానని తెలిపాడు. చివరి మెట్టుపై ఓటమితో తాను కన్న కలలన్నీ కలగానే మిగిలిపోయాయని, దీంతో ఒక్కసారిగా అహ్మదాబాద్ స్టేడియంలోని అభిమానులు షాక్‌కు గురయ్యారన్నాడు. ఆ ఒత్తిడితోనే 2024లో అమెరికా-వెస్టిండీస్ ఆతిథ్యమిచ్చిన టి20 ప్రపంచకప్‌కు సిద్ధమయ్యానని, కానీ ఈసారి ఎలాంటి పొరపాటు చేయకుండా టి20 ప్రపంచకప్‌ను సాధించడంలో సఫలీకృతుడిని అయ్యానని తెలిపాడు. ఒత్తిడిని ఎలా జయించాలో, తిరిగి ఎలా పునరుజ్జీవింపజేయాలో, మళ్లీ కొత్త ఇన్నింగ్స్‌ను ఎలా ప్రారంభించాలో ఇవన్నీ తన జీవితంలో ఎదుర్కొన్న ఒక పెద్ద గుణపాఠమని అన్నాడు. మానసికంగా సిద్ధమై 15ఏళ్ల తర్వాత భారతజట్టుకు టి20 ప్రపంచకప్‌ను అందించగలిగానని తెలిపాడు. రాబోయే రోజుల్లో ఏమి జరుగుతుందో తెలియని, 2027 వన్డే ప్రపంచకప్‌ను అందించడమే లక్ష్యంగా కేవలం ఈ ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నానని అన్నాడు.

- స్పోర్ట్స్ కరస్పాండెంట్

కెఎల్ రాహుల్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ పగ్గాలు?

న్యూఢిల్లీ: ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ కీలక నిర్ణయం తీసుకోనుంది. గత సీజన్‌లో ఢిల్లీకి కెప్టెన్‌గా వ్యవహరించిన అక్షర్ పటేల్ స్థానంలో కెఎల్ రాహుల్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. ఐపిఎల్ మినీ వేలం ముగియడంతో కెఎల్ రాహుల్‌కు సారథ్య పగ్గాలు అప్పగిస్తే మంచిదనే అభిప్రాయానికి వచ్చింది. గతేడాది ఆ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన అక్షర్ పటేల్‌ను ఈ సీజన్‌లో ఆ బాధ్యత నుంచి తప్పిస్తున్నట్లు సమాచారం. గత సీజన్‌లో ఢిల్లీకి రిషబ్ పంత్ స్థానంలో అక్షర్ పటేల్‌కు కెప్టెన్సీ పగ్గాలు దక్కాయి. ఆ ఫ్రాంచైజీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాబట్టలేకపోయింది. మరోవైపు కెఎల్ రాహుల్ వంటి సీనియర్ ప్లేయర్లు జట్టులో ఉన్నారు. దీంతో కెఎల్ రాహుల్ నాయకత్వంలో జట్టును మరింత బలోపేతం చేసేందుకు ఢిల్లీ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. గతంలో పంజాబ్ కింగ్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కి కెఎల్ రాహుల్ నాయకత్వం వహించిన విషయం తెలిసిందే. అక్షర్ పటేల్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో అత్యంత కీలకమైన ఆటగాడు. గత ఆరేళ్లగా జట్టుకు ప్రధాన బలంగా కొనసాగు తున్నాడు. ఒకవేళ కెప్టెన్సీ నుంచి తప్పించినప్పటికీ.. కీలక ప్లేయర్‌గా జట్టులోనే కొనసాగుతాడు. కెప్టెన్సీ ప్రభావం పడకుండా కేవలం తన ఆల్‌రౌండ్ ప్రదర్శనపై దృష్టి పెడితే జట్టుకు మరింత ప్రయోజనం ఉంటుందని కోచింగ్ స్టాఫ్ భావిస్తున్నట్లు టాక్. కాగా ఈ విషయంపై ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ త్వరలోనే అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది.

మూడో టెస్ట్‌లోనూ కివీస్ గెలుపు

- సిరీస్ 2-0తో కైవసం

ఓవల్: వెస్టిండీస్‌తో జరిగిన మూడో, చివరి టెస్ట్‌లోనూ ఆతిథ్య న్యూజిలాండ్ జట్టు ఘన విజయం సాధించింది. న్యూజిలాండ్ నిర్దేశించిన 462పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వెస్టిండీస్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 138 పరుగులకే ఆలౌటైంది. ఓవర్‌నైట్ స్కోర్ 43పరుగులతో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన వెస్టిండీస్‌ను డఫీ(5/42), అజాజ్ పటేల్(3/23) దెబ్బతీశారు. వీరిద్దరూ బౌలింగ్‌లో చెలరేగడంతో వెస్టిండీస్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. విండీస్ జట్టులో ఓపెనర్ కింగ్(67), క్యాంప్‌బెల్(16), ఇమ్లాచ్(15), ఫిలిప్(10) మాత్రమే రెండంకెల స్కోర్ చేశారు. దీంతో మూడు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను కివీస్ జట్టు 2-0తో చేజిక్కించుకుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ డెవాన్ కాన్వే, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ జాకోబ్ డఫీకు దక్కాయి.

స్కోర్లు..
న్యూజిలాండ్ : 575/8, 306/2
వెస్టిండీస్ : 420, 138

విజయ్ హజారే ట్రోఫీ బరిలో గిల్, అభిషేక్, అర్ష్‌దీప్

ఛండీగఢ్: విజయ్ హజారే టోర్నీ టీమిండియా స్టార్ ఆటగాళ్లతో కళకళలాడనుంది. ఇప్పటికే ఢిల్లీ తరఫున విరాట్ కోహ్లి, ముంబయి తరఫున రోహిత్ శర్మ బరిలో దిగుతుండగా.. తాజాగా పంజాబ్ జట్టు ప్రకటించిన 18 మంది ఆటగాళ్ల జాబితాలో శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, అర్ష్‌దీప్ సింగ్ చోటు దక్కించుకున్నారు. పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ సోమవారం ప్రకటించిన జట్టులో వీరికి చోటు లభించింది. వికెట్ కీపర్, బ్యాటర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్‌తో పాటు ఆల్‌రౌండర్లు నమన్ ధీర్, అన్మోల్‌ప్రీత్ సింగ్, రమణ్‌దీప్ సింగ్, సన్వీర్ సింగ్‌ను ఎంపిక చేశారు. పంజాబ్ తన తొలి మ్యాచ్‌ను ఈ నెల 24న జైపూర్‌లో ఆడనుంది. గ్రూప్-సిలో ఉన్న పంజాబ్ జట్టు ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, సిక్కిం, గోవా, ముంబయితో తలపడనుంది. ఈ మ్యాచ్‌లు జనవరి 8న ముగుస్తాయి. జనవరి 11 నుంచి భారత్, న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభంకానుంది. ఆ సిరీస్‌కు గిల్, అభిషేక్, అర్ష్‌దీప్ ఎంపికైతే.. విజయ్ హజారే ట్రోఫీలో వారు ఎన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటారో చూడాలి.

పంజాబ్ జట్టు: శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, ప్రభ్‌సిమ్రన్ సింగ్(వికెట్‌కీపర్), హర్నూర్ పన్ను, అన్మోల్‌ప్రీత్ సింగ్, ఉదయ్ సహారాన్, నమన్ ధీర్, సలీల్ అరోరా, సన్వీర్ సింగ్, రమణ్‌దీప్ సింగ్, జషన్‌ప్రీత్ సింగ్, గుర్నూర్ బ్రార్, హర్‌ప్రీత్ బ్రార్, రఘు శర్మ, క్రిష్ భగత్, గౌరవ్ చౌదరి, సుఖదీప్ బజ్వా.

పరిశ్రమలకు ప్రభుత్వ ప్రోత్సాహం

- ఎపిఐఐసి ఎమ్‌డి అభిషేక్ కిషోర్

ప్రజాశక్తి- కుప్పం: ఏపీలో పరిశ్రమలు ఏర్పాటుకు ప్రభుత్వం ఎంతగానో సహకరిస్తూ ప్రోత్సాహాన్ని అందిస్తోందని ఎపిఐఐసి ఎండి అభిషేక్ కిషోర్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు సొంత నియోజకవర్గ కుప్పం నియోజకవర్గంలో పరిశ్రమల పురోగతిపై సోమవారం కడ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో ఏర్పాటు అవుతున్న పరిశ్రమల గురించి కడ పీడీ వికాస్ మర్మత్ వివరించారు. నియోజకవర్గంలో పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, భూముల కేటాయింపు, విద్యుత్, నీటి సరఫరా వంటి అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. పరిశ్రమల స్థాపనలో ఎదురయ్యే సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. అనంతరం పీడీ వికాస్ మర్మత్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్ కుమార్‌తో కలసి కుప్పం, గుడిపల్లి మండలాల పరిధిలో ఇండస్ట్రియల్ ఏరియాను పరిశీలించారు. ఇండస్ట్రియల్ ఏరియాలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న పరిశ్రమలను ఎపిఐఐసి ఎండి పరిశీలించి నిర్మాణ పనులను పూర్తి చేయాలని సూచించారు.

అంతర్‌రాష్ట్ర దొంగలు అరెస్టు

బెలుగుప్ప : స్థానిక గుండ్లపల్లి క్రాస్ వద్ద అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు ఎస్ఐ శివ, ట్రైనింగ్ ఎస్సై మహేష్ తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు.. దావణగేరి జిల్లా జగులురు తాలూకా చిక్కేహల్లికి చెందిన శివప్ప అలియాస్ మజ్జిగ శివన్న, కుంటున్న అలియాస్ అంజన్నను అరెస్టు చేసినట్లు తెలిపారు. వంశీ, చిదియా, అర్జున్ అలియాస్ గోపాల్ పరారీలో ఉన్నారని వివరించారు. వీరు ఒక ముఠాగా ఏర్పడి గ్రామ శివారులో గుడిసెలు వేసుకుని పగటిపూట గ్రామాల్లో యాచక వృత్తి చేస్తూ తాళం వేసి ఇండ్లను గుర్తించి రాత్రి సమయాల్లో ఊర్లోకి వచ్చి, తాళాలు వేసిన ఇండ్లలో చోరీకి పాల్పడుతున్నారన్నారు. ఇందులో భాగంగానే బెలుగుప్ప మండలం నరసాపురం, యలగలవంక తండా, రామసాగరంతోపాటు కళ్యాణదుర్గం ప్రాంతాల్లో చోరీలు చేశారన్నారు. ఈనేపథ్యంలో నిందితులను గుండ్లపల్లి క్రాస్ వద్ద అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)
సిఐఎన్: L65110TN2014PLC097792
సమోదిత కార్యాలయం : కెఆర్ఎమ్ టవర్స్, 8వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చేట్‌పేట్, చెన్నై-600031.
టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022.

అనుబంధం- IV (రూల్ 8(1) స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, తేది: **12.04.2025** న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. పిలువబడిన రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు **1. మెసర్స్ నకోద కార్పొరేషన్, 2. దిలీప్ కుమార్ చౌహాన్, 3. శోబన్ చౌహాన్** లను నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి ఉన్న మొత్తం **రూ.57,53,121.00-** (యాభై ఏడు లక్షల యాభై మూడు వేల నూట ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) 09.04.2025 నాటికి పేర్కొన్న నోటీసు రసీదు తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, దిగువసంతకందారు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **18 డిసెంబర్, 2025న భౌతికంగా స్వాధీనం** చేసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపేందుకు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో సమ్మిళితమైంది)** కు మొత్తం **రూ.57,53,121.00-** (యాభై ఏడు లక్షల యాభై మూడు వేల నూట ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించి జరుపవలెను.
రుణగ్రహీతలు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై శ్రద్దవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తుల వివరణ

ఆ భాగం మరియు పార్శిల్ ఫ్లాట్ నం.505, 4 వ అంతస్తులో, "సి" బ్లాక్‌లో ప్లింత్ ఏరియా 840.0 చ.అ.గు.లు., 100.0 చ.అ.గు.లు, 100.0 చ.అ.గు.ల సాధారణ ప్రాంతము, 100.0 చ.అ.గు.ల కార్ పార్కింగ్ అన్ని ఇతర ఉమ్మడి సౌఖర్యాలతో పాటు (మొత్తం ఫ్లాట్ యొక్క ప్రాంతము 940 చ.అ.గు.లు మరియు కార్ పార్కింగ్ ప్రాంతము 100. చ.అ.గు.లు) మరియు విభజింపబడని వాటా విస్తీర్ణత 41.0 చ.గ.లు.లేదా 34.28 చ.మీ.లు. మొత్తం విస్తీర్ణత 4623.37 చ.గ.లు మొత్తం విస్తీర్ణత 100.0 చ.గ.లు. రోడ్డు వైపు విడువబడింది మరియు మిగిలిన విస్తీర్ణత 4522.26 చ.అ.గు.లు లేదా 3781.197 చ.మీ.లు, అందులో "చలమయ్య మరియు తేలప్రోలు టవర్స్" అనే పేరు మరియు శైలిలో నిర్మించబడిన అపార్టుమెంట్లు ఆర్.ఎస్.నం.511లో, డోర్ నం.20-149/సి 505 గొల్లపుడి కృష్ణా జిల్లా యొక్క ఇబ్రహింపట్నం ఎస్.ఆర్.ఒ పరిధిలో, ఆంధ్రప్రదేశ్-521225 వద్ద వుంది. మరియు సరిహద్దు: ఫ్లాట్ యొక్క సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నం.504 పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: కారిడార్ మరియు మెట్లు దక్షిణం: ఓపెన్ టు స్కై

తేది: 18-12-2025
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
రుణ ఖాతా నం: 10051908858

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)

యూ గ్రో క్యాపిటల్ లిమిటెడ్
4వ అంతస్తు, టవర్ 3, ఈక్వినాక్స్ బిజినెస్ పార్క్, ఎల్‌బిఎస్ రోడ్డు, కుర్లా, ముంబై-400070

స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 మరియు 9 నియమాలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తులు (సెక్యూర్డ్ అసెట్స్) అమ్మకం కొరకు 15 రోజుల ఇ వేలం విక్రయ నోటీసు. **యూ గ్రో క్యాపిటల్ లిమిటెడ్** ("సెక్యూర్డ్ క్రెడిటర్") కు తనఖా పెట్టబడిన/ ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన సెక్యూర్డ్ ఆస్తి(లు) సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) కు నోటీసు ఇవ్వబడింది. క్రింద పేర్కొన్న రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి చెల్లించాల్సిన మొత్తాన్ని వసూలు చేసే తేది వరకు తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర ఖర్చులు మరియు క్రింద పేర్కొన్న బకాయి రికవరీ కొరకు క్రింద పేర్కొన్న తేది మరియు సమయంలో **"ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఎక్కడ ఉందో అలాగే" మరియు "ఏమైనా ఉంది"** ప్రాతిపదికన విక్రయం జరుగుతుంది. రిజర్వు ధర, బయానా మొత్తం (ఇఎమ్‌డి) మరియు క్రింద పేర్కొన్న ఇఎమ్‌డి చివరి తేది కూడా.

క్ర సం.	రుణగ్రహీతలు/ హామీదారుల వివరాలు	డిమాండ్ నోటీసు వివరాలు	వేలం వివరాలు	
1.	1. అంబికా డీజిల్ వర్క్స్ 2) నడకుడిటి రామరాజు 3) నడకుడిటి సుభాషిని లోన్ ఖాతా నంబర్ : HUGVJYSS0000004744	13(2) నోటీసు తేది : 09-జనవరి-2025 బకాయి మొత్తం : రూ. 1,85,83,792.00/- 09-జనవరి-2025 నాటికి	రిజర్వు ధర	₹ 2,27,88,000/-
			ఇఎమ్‌డి	₹ 22,78,800/-
			ఇఎమ్‌డి సమర్పణకు చివరి తేది	08-01-2026
			వేలం తేదీ	09-01-2026
			వేలం సమయం	11 AM to 01 PM
			పెరుగుదల విలువ	Rs. 1,00,000/-
	సెక్యూర్డ్ అసెట్స్ వివరణ : స్థిరాస్తి యొక్క ఆ భాగం మరియు పార్శిల్ బేరింగ్ కొలత 844 చ.గ.లు ఖాళీ సైట్‌తో పాటు బేరింగ్ విద్యాధరపురం ఆర్.ఎస్.నం.8/3బి, మునిసిపల్ వార్డు నం.29, మూల్యాంకనం నం.1073241953, దగ్గరి డోర్ నం.1-1/1-69 విద్యాధరపురం, విజయవాడ-520012, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం యొక్క అధికార పరిధి వద్ద వుంది. సరిహద్దు: ఉత్తరం: పి.మాధవ రావు ఆస్తి దక్షిణం: ఎమ్‌డి. షరీఫ్ ఇతరులకు అమ్మినది తూర్పు: మునిసిపల్ రోడ్డు పడమర: డొంక రోడ్డు.			
2.	1) హరిప్రియ ఎలక్ట్రానిక్స్ 2) పొట్టి సోమనాథ్ 3) పొట్టి వెంకట ప్రేమ జ్యోతి 4) పొట్టి శెసి భూషణ్ లోన్ ఖాతా నంబర్ : UGVJYSS0000041179	13(2) నోటీసు తేది : 14-జూలై-2025 బకాయి మొత్తం : రూ. 2,64,71,572.00/- 10-జూలై-2025 నాటికి	రిజర్వు ధర	₹ 2,19,85,223/-
			ఇఎమ్‌డి	₹ 21,98,522/-
			ఇఎమ్‌డి సమర్పణకు చివరి తేది	08-01-2026
			వేలం తేదీ	09-01-2026
			వేలం సమయం	11 AM to 01 PM
			పెరుగుదల విలువ	Rs. 1,00,000/-
	సెక్యూర్డ్ అసెట్స్ వివరణ : (సాంకేతిక నివేదిక) ప్రకారం ఉన్న వన్నీ, నరసారావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసారావుపేట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, పల్నాడు జిల్లలో వుంది. ఆస్తి 1: డోర్ నం 9-9-12/1, అరండల్‌పేట మునిసిపల్ పాత వార్డు నం.4, కొత్త వార్డు నం. 9, టి.ఎస్.నం.1579, బ్లాక్ నం.1/22, నరసారావుపేట మునిసిపాలిటి మండలం పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601 వద్ద వుంది. మరియు సరిహద్దు:- సాంకేతిక నివేదిక మరియు అమ్మకపు దస్తావేజు ప్రకారం సరిహద్దులు. తూర్పు: కరుచోల శ్రీరామ మూర్తి డాబా ఇల్లు మరియు వారి సొంత గోడ-73 దక్షిణం: మునిసిపల్ బజార్-16'-10" పడమర: త్రిపురమల్లు సాంబశివరావు ఇల్లు మరియు సొంత గోడ-59' మరియు వారి సైట్-12'1", మొత్తం-71'-1" ఉత్తరం: త్రిపురమల్లు సాంబశివరావు సైట్-3'-8" మళ్ళీ పడమర: త్రిపురమల్లు సాంబశివరావు సైట్-8" మళ్ళీ ఉత్తరం: ముంద్రు వరదరాజు ప్రహరీ గోడ-12'-6"			

విక్రయం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు, దయచేసి యూ గ్రో క్యాపిటల్ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా... www.ugrocapital.com లో అందించిన లింక్‌ను సందర్శించండి లేదా authorised.officer@ugrocapital.com వద్ద అధీకృత అధికారి ని సంప్రదించండి. సంప్రదింపు: దీపు దివాకర్ 9731972002

ప్రదేశం : విజయవాడ, ఆంధ్రప్రదేశ్
తేది : 23.12.2025
సం/- (అధీకృత అధికారి)
యూ గ్రో క్యాపిటల్ లిమిటెడ్ తరపున

నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్
సమోదిత కార్యాలయం : 10వ అంతస్తు, ఫేజ్-1, ఐఐటి- మద్రాస్ రీసర్చ్ పార్క్, కనగం గ్రామం, తారామణి, చెన్నై-600113, తమిళనాడు

అనుబంధం-V- 2వ ఇ-వేలం విక్రయ నోటీసు- (రూల్ 8(6) నిబంధన క్రింద)

సెక్యూర్టిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంక్‌కు ఛార్జ్‌చేయబడిన స్థిర అసెట్స్ విక్రయం.

దిగువసంతకందారు అయిన నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సర్ఫేసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద దిగువ ఆస్తి/ఆస్తులను స్వాధీనం చేసుకోవడమైనది. నార్తర్న్ ఎఆర్‌సి బకాయలను తీర్చడానికి కేసులలో దిగువ పేర్కొన్న ఛార్జ్ చేయబడిన ఆస్తులను సర్ఫేసీ యాక్ట్ క్రింద 02వ ఇ-వేలం "ఏదైతే ఉందో ఉన్నట్లుగా" మరియు "ఏమైనా ఉంది ప్రాతిపదికన" మరియు ఇక్కడ పేర్కొన్న నిబంధనలు మరియు షరతులపై నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడమైనది.

రుణగ్రహీతలు/ హామీదారుల పేరు	ఏ ఆస్తి/ ఆస్తులు అమ్మబడుతున్నాయో/ ఉన్నాయో, వాటి రికవరీ కొరకు బకాయి మొత్తం	ఆస్తి వివరణ
1. ఆది విష్ణు శ్రీనివాసరావు, 2. ఆది విష్ణు శివ లీల, 3. ఆది విష్ణు మహేష్, 4. ఆది విష్ణు రాజ రాజేశ్వరి	9 జనవరి, 2025 నాటికి రూ.20,16,856.21/- మరియు దానిపై వడ్డీ డబ్ల్యూ.ఇ.ఎఫ్.నాటికి ప్లస్ ఇతర ఛార్జీలు.	ఎన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, విజయవాడ రూరల్ మండలం, గొల్లపుడి ఏరియా గొల్లపుడి ఏరియా గొల్లపుడి గ్రామం, ఆర్.ఎస్.నం.40/ఏ మూల్యాంకనం నం.126, డో.నం.1-126 మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ పరిధి 77.25 చ.గ.లు. మరియు 64.58 చ.మీ.లు. షెడ్యూల్ ఆస్తి హద్దులు : ఉత్తరం : ఆది విష్ణు మహేష్ 1వ అంశం ఆస్తి, దక్షిణం : నందివాడ శేషగిరి రావు ఆస్తి, తూర్పు : క్రోవిడి వెంకటేశ్వరరావు ఆస్తి, పడమర : రోడ్డు. ఈ సరిహద్దుల సైట్ పరిధి 77.25 చ.గ.లు. మరియు 64.58 చ.మీ.లు. తో 805 చ.అ.లు. ప్లింత్ ఏరియా ఆర్‌సిసి భవనం అందులో ఉపకరణాలు, ఫర్నీషింగ్స్ మరియు విద్యుత్ ఫిట్టింగులు, డ్రైనేజీ, విద్యుత్ సర్వీస్ కనెక్షన్, సెక్యూరిటీ డిపాజిట్ మరియు అన్నీ సౌలభ్య హక్కులు.

క్రింది విధమైన విక్రయ వివరాలు :

రిజర్వు ధర	బిడ్ మరియు ఇఎమ్‌డి సమర్పణ కొరకు చివరి తేది (రిజర్వు ధర 10 శాతం)	బిడ్ పెంపుదల మొత్తం	ఇ-వేలం తేది మరియు సమయం
రూ.36,42,165/- (ముప్పై ఆరు లక్షల నలభై రెండు వేల ఒక వందా అరవై ఐదు రూపాయలు మాత్రమే)	05 జనవరి, 2026 రూ.3,64,217/- (మూడు లక్షల అరవై నాలుగు వేల రెండు వందల పదిహేడు రూపాయలు మాత్రమే)	Rs.25,000/-	06 జనవరి, 2026

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : 27 డిసెంబరు, 2025, ఉ.11.00 గం. నుండి సా.5.00 గం. మరియు **అధీకృత అధికారి శ్రీ.సునీల్ వర్మ-9987030148 మరియు శ్రీ.రమేష్ రావు-8978284555.**

ఇ-వేలం క్రింది విధమైన షరతులు మరియు నిబంధనలు

1. ఇ-వేలం "ఎక్కడ ఉన్నదో అలాగే ఉంది" మరియు "ఆధారం ఏమిటి ప్రాతిపదికన" అనే అంశాలపై జరుగుతుంది మరియు "ఆన్‌లైన్" లో నిర్వహించబడుతుంది. నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్ ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ : మెసెర్స్ ఇ-ప్రొక్యూర్మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఆక్షన్ టైగర్ అహ్మదాబాద్ (సంప్రదించాల్సిన వ్యక్తి : శ్రీ.రామ్ శర్మ, సెల్ నం.800002397, ఇ-మెయిల్ : ramprasad@auctiontiger.net మరియు (సంప్రదించాల్సిన వ్యక్తి : శ్రీ.సునీల్ వర్మ, సెల్ నం.9987030148 ఇ మెయిల్ : sunil.verma@northernarc.com, మరియు సమీర్ సుకె, సెల్ నం.: 91529 10835, ఇ మెయిల్ : Sameer.suke@northernarc.com వద్ద వెబ్ పోర్టల్ (http://sarfaesi.auctiontiger.net) ఆన్‌లైన్ ఇ వేలం బిడ్ ఫారం కలిగిన ఇ వేలం టెండర్ డాక్యుమెంట్ వెబ్‌సైట్ http://sarfaesi.auctiontiger.net వద్ద అందుబాటులో ఉంది.
2. కొనుగోలు దారులు/ బిడ్డరుదారులు ఇఎమ్‌డి మొత్తాన్ని ఎన్ఇఎఫ్‌టి/ ఆర్‌టిజిఎస్ ద్వారా అకౌంట్ నం.65252037994, నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్ : SBIN0009930 లేదా నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్ కు అనుకూలంగా డ్రా చేసిన డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఏదైనా జాతీయ లేదా షెడ్యూల్డ్ బ్యాంక్‌లో డ్రా చేయాలి.
3. వేలం దారులు చెల్లుబాటు అయ్యే ఇ మెయిల్ ఐడిని కలిగి ఉండాలి (భావి బిడ్డరుదారుకు సంబంధిత సమాచారం మరియు ఐడి మరియు పాస్‌వర్డ్ కేటాయింపు కొరకు ఇ మెయిల్ ద్వారా తెలియజేయబడవచ్చు కాబట్టి భావి బిడ్డరు దారులకు ఇ మెయిల్ ఐడి ఖచ్చితంగా అవసరం)
4. భావి వేలందారు ఇ వేలంలో పాల్గొనగానికి అభ్యర్థన లేఖతో పాటు యుటిఆర్ నంబరు వంటి ఇఎమ్‌డి డిపాజిట్ కొరకు సాక్ష్యాలను 1. ప్రూఫ్ ఐడెంటిఫికేషన్ (కెవైసి) యొక్క స్వీయ ధృవీకరించబడిన కాపీలను సమర్పించాలి. ఓటరు ఐడి కార్డు/డ్రైవింగ్ లైసెన్స్/ పాస్‌పోర్టు మొదలైనవి. 2. ప్రస్తుత చిరునామా కమ్యూనికేషన్ కోసం రుజువు, 3. బిడ్డరుదారు యొక్క పాన్ కార్డు, 4. చెల్లుబాటు అయ్యే ఇ మెయిల్ ఐడి, 5. బిడ్డరుదారు యొక్క సంప్రదింపు సంఖ్య (మొబైల్/ల్యాండ్ లైన్) మొదలైనవి నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్‌కు 05 జనవరి, 2026, మ.01.00 గం. నుండి మ.02.00 గం. ఈ పత్రాల అసలు స్కాన్ చేసిన కాపీలను నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్ యొక్క ఇ మెయిల్ ఐడికి కూడా సమర్పించవచ్చు.
5. ఆన్‌లైన్ ఇ వేలంలో పాల్గొనడానికి అర్హత గల బిడ్డర్ల పేర్లను నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్ పోర్టల్ http://sarfaesi.auctiontiger.net లో అర్హులైన బిడ్డరుదారుల పాన్ ధృవీకరణ తర్వాత యూజర్ ఐడి మరియు పాస్ వర్డ్‌లు అందిస్తుంది.
6. వేలాన్ని సమర్పించే ముందు ఆస్తిని పరిశీలించి, సంతృప్తి పరచుకోవడం భావి వేలందారుల బాధ్యత.
7. పైన పేర్కొన్న ఆస్తుల ఇ వేలం/ వేలం సరిగ్గా నిర్ణీత తేది మరియు సమయానికి నిర్వహించబడుతుంది. బిడ్డరుదారు ఆస్తికి వ్యతిరేకంగా "బిడ్ ఇంక్రిమెంట్ అమౌంట్" కాలమ్ క్రింద పేర్కొన్న మొత్తంలో అనేక రేట్లు తమ ఆఫర్ను మెరుగుపరచాలి. ఇ వేలం ముగింపు సమయం చివరి 5 నిమిషాల్లో బిడ్ ఉంచినట్లయితే, ముగింపు సమయం స్వయంచాలకంగా 5 నిమిషాలు పొడిగించబడుతుంది. ఇ-వేలం ప్రక్రియను ముగించినప్పుడు అత్యధిక బిడ్ మొత్తాన్ని (రిజర్వు ధర కంటే తక్కువ కాదు) సమర్పించే బిడ్డరుదారును విజయవంతమైన బిడ్డరుదారుగా ప్రకటిస్తారు మరియు ఆ ప్రభావానికి సంబంధించిన కమ్యూనికేషన్ ఎలక్ట్రానిక్ మోడ్ ద్వారా జారీ చేయబడుతుంది. ఇది నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్- సెక్యూర్డ్ క్రెడిటార్ ఆమోదానికి లోబడి ఉంటుంది.
8. విజయవంతమైన బిడ్డరుదారు యొక్క బయానా (ఇఎమ్‌డి) పార్ట్ సేల్ పరిశీలన కొరకు ఉంచబడుతుంది మరియు విఫలమైన బిడ్డరుదారుల ఇఎమ్‌డి తిరిగి చెల్లించబడుతుంది.
9. అమ్మకం నిర్ధారణ/ అమ్మకం సర్టిఫికేట్ కొనుగోలుదారులు/దరఖాస్తుదారుల పేరిట మాత్రమే జారీ చేయబడుతుంది మరియు మరే ఇతర పేర్లలో జారీ చేయబడదు.

తేది : 23 డిసెంబరు, 2025
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
సం/-
నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్ తరపున
అధీకృత అధికారి

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
గవర్నర్‌పేట బ్రాంచి (01451)
డి.నెం.27-18-85, హొటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ-520002.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో అబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1) రావుట్ల రాజేశ్వరి వైఫ్ఆఫ్. ఆర్.భాస్కరరావు డి.నెం.4-109, ఫ్లాట్ నెం.టి.ఎఫ్-1, శ్రీ వెంకట్ ఎన్‌క్లేవ్, గోలి కృష్ణయ్యవీధి, రామవరప్పాడు, విజయవాడ, ఎన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్-521108. 2) రావుట్ల భాస్కరరావు సన్ఆఫ్. వెంకటాచారి, డి.నెం.4-109, ఫ్లాట్ నెం.టి.ఎఫ్-1, శ్రీ వెంకట్ ఎన్‌క్లేవ్, గోలి కృష్ణయ్యవీధి, రామవరప్పాడు, విజయవాడ, ఎన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్-521108.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట బ్రాంచి (01451) వారికి రావుట్ల రాజేశ్వరి& రావుట్ల భాస్కరరావుకి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు తేది.30-08-2025 ద్వారా మీకు డిమాండ్ నోటీసు పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని తేది.14-11-2025 న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట బ్రాంచి (01451) కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ- వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర అఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రదిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఈ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు తేది. 30-08-2025 నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు, చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటి వరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామం, ఆర్.ఎస్.నెం.:571, ఫ్లాట్ నెం.5ఎ2, మొత్తం విస్తీర్ణం 192.98 చ.గ.ల విస్తీర్ణంలో ఉన్న నివాసగృహము, నున్న సబ్‌రిజిస్ట్రారు వారి ఇలాకా, కృష్ణాజిల్లా పరిధిలోగల పైన తెలుపబడిన ఆస్తికి హద్దులు **తూర్పు:**33 అడుగుల రోడ్డు - 27.00 చ॥అ॥లు, **దక్షిణం:** మంజునాథ కన్‌స్ట్రక్షన్స్‌వారి ఆస్తి-52.11 చ॥అ॥లు, **పడమర:** ఇతరుల ఆస్తి-39.20 చ॥అ॥లు, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.6 వారి ఆస్తి - 52.00 చ॥అ॥లు

తేది: 16.12.2025
ప్రదేశము: విజయవాడ
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్ : నెం. హెచ్.948, మ్యూజియం రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520002. ఫోన్ : 0866-2433379, 2436365

స్వాధీనతా ప్రకటన (అనుబంధం - 4 - స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8(1) క్రింద. సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద ఏర్పాటు కాబడినది. SARFAESI చట్టం 2002 క్రింద బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/రుణగ్రహీతల యొక్క న్యాయవారసులకు డిమాండు నోటీసు జారీచేసి సదరు నోటీసులో పేర్కొనబడిన మొత్తంతో పాటు చెల్లించు వరకు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు మొదలగు వాటిని తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది. రుణగ్రహీతలు దిగువ పేర్కొనబడిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఇందుమూలముగా ప్రత్యేకించి పైన పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానికమునకు తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ పేర్కొనబడిన ఆస్తిన దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నారు.** ప్రత్యేకించి పైన పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదు మరియు ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరిపితే లోన్ రీకాల్ డిమాండ్ నోటీసులో పేర్కొనబడిన మొత్తంతో పాటు తదుపరి వడ్డీలు, ఛార్జీలు మొదలగు వారి కొరకు బ్యాంకు యొక్క ఛార్జీకి లోబడి ఉండగలదు. హామీగల ఆస్తులు విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తీసుకురావడం జరుగుచున్నది.

1	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: దాసరి స్వరాజ్య లక్ష్మి** W/o **శ్రీనివాసరావు. డిమాండ్ నోటీసు తేదీ:** 25-07-2025. **బకాయి మొత్తం రూ.8,13,925/-** ది.30-06-2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **మెయిన్ బ్రాంచ్** నందలి **లోన్ నెం. 01-2213-008824** లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: దాసరి స్వరాజ్య లక్ష్మి,** డోర్ నెం. 29-26-65, ఠాగూర్ హాస్పిటల్ దగ్గర, జడగం వారి వీధి, సూర్యారావు పేట, విజయవాడ-520002. (G+2)NTS నెం.4లో 104 చదరపు గజాల పరిధిలో RCC భవనం. విజయవాడ సబ్ రిజిస్ట్రీ కింద అసెస్‌మెంట్ నెం.192727 డాక్ నెం.1397/1991తో. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- దాసరి స్వరాజ్య లక్ష్మి, దక్షిణం:- బోయపాటి దుర్గా ప్రేమలత, పడమర:- జడగం వారి వీధి, ఉత్తరం:- గోపు వెంకటేశ్వరరావు. **స్వాధీనం చేసుకున్న తేదీ: 17-12-2025.**
2	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: మీసాల శివ,** S/o సుబ్రమణ్యం. **డిమాండ్ నోటీసు తేదీ:** 05-08-2025. **బకాయి మొత్తం రూ.95,666/-** ది.31.07.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **మెయిన్ బ్రాంచ్** నందలి **లోన్ నెం.0001-30131-00-0007**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: మీసాల శివ,** డోర్ నెం. 8-29/3-5, వించిపేట, మహాలక్ష్మి టెంపుల్ స్ట్రీట్, వించిపేట, విజయవాడ-520001. NTS నెం. 9/1లో 22-1/2 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి RCC భవనం కలిగి ఉంది. అసెస్‌మెంట్ నెం.1073164649. విజయవాడ సబ్ రిజిస్ట్రీ కింద డాక్యుమెంట్ నెం.8374/2002 & MODT నెం.949/2021 కింద **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- మున్సిపల్ రోడ్, దక్షిణం:- మీసాల అంకమ్మ & 3 అడుగుల వెడల్పు గల జాయింట్ పాత్, పడమర:- మీసాల చిన రమణమ్మ, ఉత్తరం:- భూపతి భాస్కర్ రావు. **స్వాధీనం చేసుకున్న తేదీ: 17-12-2025.**
3	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: ఆకునూరి మణి,** W/o కేశవ రావు, **2.సహ రుణగ్రహీత:** ఆకునూరి రేణుక, D/o కేశవ రావు, **3.సహ రుణగ్రహీత:** ఆకునూరి లీలా రామ్, S/o కేశవ రావు, **4. సహరుణగ్రహీత:** ఆకునూరి లీలా లక్ష్మణ సాయి, S/o కేశవ రావు. **డిమాండ్ నోటీసు తేదీ:** 10-08-2025. **బకాయి మొత్తం రూ.17,92,607/-** ది.31.07.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **పటమట బ్రాంచ్** నందలి **లోన్ నెం.0002-30211-00-0017**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: ఆకునూరి కేశవరావు,** డోర్ నెం.73-4-7, ఫ్లాట్ నెం.7, హై స్కూల్ రోడ్, తోట వారి స్ట్రీట్, పటమట, విజయవాడ-520010. సర్వే నెం.186/1లోని 65.89 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తిలో ఆర్‌సిసి భవనం ఉంది. అసెస్‌మెంట్ నెం.1073125358. డాక్యుమెంట్ నెం.3932/2000 మరియు MODT నెం. 17501/2023తో పటమట సబ్ రిజిస్ట్రీ కింద **ఆస్తి సరిహద్దులు:** తూ: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్ (12.3 అడుగులు), ద: రామాయణపు రాజ్య లక్ష్మి (48.4 అడుగులు), ప: తోట కోటయ్య (12.3 అడుగులు), ఉ: పీత మల్లికార్జున రాజు (48.6 అడుగులు). **స్వాధీనం చేసుకున్న తేదీ: 17-12-2025.**
4	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత : ధూళిపూడి విజయలక్ష్మి,** W/o స్వామి, **2.సహ-రుణగ్రహీత: ధూళిపూడి స్వామి,** S/o సుబ్బారావు. **డిమాండ్ నోటీసు తేదీ:** 10-08-2025. **బకాయి మొత్తం రూ.5,26,590/-** ది.31.07.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **పటమట బ్రాంచ్** నందలి **లోన్ నెం. 02-2213-00-5832** లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: ధూళిపూడి విజయలక్ష్మి,** డోర్ నెం.1-172 (పాత డోర్ నెం.1-163), ఫ్లాట్ నెం. SF-1, రెండవ అంతస్తు, కృష్ణ రెసిడెన్సీ, వివేకానంద నగర్, పెదపులిపాక, పెనమలూరు మండలం-521137. పెద పులిపాక గ్రామంలోని RS నెం.148/4లో 242 చదరపు గజాలలో 32 చదరపు గజాల UDSతో 700 SFT, కామన్ ఏరియా 50 SFT & పార్కింగ్ ఏరియాతో 30 SFT ఉన్న అపార్ట్‌మెంట్‌లో 2BHK ఫ్లాట్. అసిస్టెంట్ నెం.172 (పాత అసిస్టెంట్ నెం.163). డాక్ నెం.6600/2019 & MODT నెం.10200/2019తో పటమట సబ్ రిజిస్ట్రీ కింద. **అపార్ట్‌మెంట్ సరిహద్దులు:** తూర్పు: 12 అడుగుల వెడల్పు మార్గం, దక్షిణం: అట్లూరి కోటేశ్వరమ్మ ఇతరులకు అమ్మబడింది, పశ్చిమం: 24 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ముసునూరు శ్రీధర్. **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు: మెట్లు & కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పశ్చిమం: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై. **స్వాధీనం చేసుకున్న తేదీ: 17-12-2025.**
5	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: యెనుగుదిటి కృష్ణం రాజు,** S/o కోటి సూర్యం రాజు , **2. సహ రుణగ్రహీత: యెనుగుదిటి వసంత లక్ష్మి,** W/o కృష్ణం రాజు. **డిమాండ్ నోటీసు తేదీ:** 10-08-2025. **బకాయి మొత్తం రూ.12,50,417/-** ది.31.07.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **పటమట బ్రాంచ్** నందలి **లోన్ నెం. 02-2213-00-5443** లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: యెనుగుదిటి కృష్ణం రాజు,** డోర్ నెం. 19-3-38, పంచాయితీ ఆఫీస్ ఎదురుగా రోడ్డు, కానూరు, విజయవాడ-520007. కానూరు గ్రామంలోని సర్వే నెం.141లో 165 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తిలో RCC భవనం ఉంది. అసెస్‌మెంట్ నెం.1192003696. పటమట సబ్ రిజిస్ట్రీ కింద డాక్యుమెంట్ నెం. 4927/2007 మరియు MODT నెం.3557/2018 & 9847/2024 ఉన్నాయి. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు: పంచాయితీ రోడ్డు (33 అడుగులు), దక్షిణం: కొప్పుశెట్టి దుర్గారావు (45 అడుగులు), పడమర: మాధు సుబ్బారావు (33 అడుగులు), ఉత్తరం: ఉమ్మడి మార్గం (45 అడుగులు). **స్వాధీనం చేసుకున్న తేదీ: 17-12-2025.**
6	**రుణగ్రహీతల వివరాలు: మరణించిన ప్రధాన రుణగ్రహీత కుటుంబ సభ్యులు : బండారు సన్యాసరావు,** S/o అప్పల స్వామి, **భార్య :** బండారు పద్మావతి, **కూతురు :** గొర్ల వర లక్ష్మి, **కూతురు :** దొగ్గ ఉమా మహేశ్వరి, **సహ రుణగ్రహీత & కొడుకు :** బండారు అప్పారావు, S/o సన్యాసరావు. **డిమాండ్ నోటీసు తేదీ:** 25-08-2025. **బకాయి మొత్తం రూ.96,153/-** ది.31.07.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **నూజివీడు బ్రాంచ్** నందలి **లోన్ నెం. 08-2213-000247** లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: బండారు సన్యాసరావు,** డోర్ నెం.23-171/29, హనుమాన్ నగర్, కొప్పు వెలమ పేట, నూజివీడు-521201. 435.6 చ.క. సర్వే నెంబరు 412/1లోని యార్డుల్లో ఏసీఎస్ షెడ్ ఉంటుంది. అసెస్‌మెంట్ నెం.1071003512. Doc No.970/1987 & MD/MODT నెం.5809/2021తో నూజివీడు సబ్ రిజిస్ట్రీ. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- పంట కాలువ, దక్షిణం:- షేక్ ఫాతిమున్నీసా, పడమర:- రోడ్డు, ఉత్తరం:- ఉర్నాని వెంకటేశ్వరరావు. **స్వాధీనం చేసుకున్న తేదీ: 17-12-2025.**
7	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: చేకూరి సాంబశివ రావు,** S/o నారాయణ రావు, **2.సహ-రుణగ్రహీత: చేకూరి వనజా రాణి,** W/o సాంబ శివ రావు. **డిమాండ్ నోటీసు తేదీ:** 25-08-2025. **బకాయి మొత్తం రూ.1,17,661/-** ది.31.07.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **నూజివీడు బ్రాంచ్** నందలి **లోన్ నెం. 082213000370** లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: చేకూరి సాంబశివ రావు,** డోర్ నెం.23-158, తిరువూరు బస్ స్టాప్ దగ్గర, కొప్పువెలమ పేట, నూజివీడు521201. 167.8 చ.గ. సర్వే నెం. 412/1లోని యార్డులు ఆర్‌సిసి బిల్డింగ్‌ను కలిగి ఉన్నాయి. అసెస్‌మెంట్ నెం.1071003469. డాక్ నెం.5446/2012తో నూజివీడు సబ్ రిజిస్ట్రీ. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- నాసర్ అహమద్, దక్షిణం:- మున్సిపల్ రోడ్, పశ్చిమం:- గొర్ల రంగారావు, ఉత్తరం:- నాసర్ అహమద్. **స్వాధీనం చేసుకున్న తేదీ: 17-12-2025.**
8	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: మాదాల సుమతీ దేవి,** W/o వీర బద్రయ్య, **2. సహ-రుణగ్రహీత: మాదాల వీర బద్రయ్య,** S/o వెంకట రామయ్య. **డిమాండ్ నోటీసు తేదీ:** 25-08-2025. **బకాయి మొత్తం రూ.2,40,969/-** ది.31.07.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **నూజివీడు బ్రాంచ్** నందలి **లోన్ నెం. 0008-30141-000973** లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: మాదాల సుమతీ దేవి,** డోర్ నెం.1-60 (పాత డోర్ నెం.1-47), వట్టిగుడిపాడు, నూజివీడు-521211. సర్వే నెం. 108లోని 84 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తిలో ఆర్‌సిసి భవనం ఉంది. అసెస్‌మెంట్ నెం.47. డాక్ నెం.635/1996 & ఎండి/ఎంఓడిటి నెం.8785/2022తో నూజివీడు సబ్ రిజిస్ట్రీ. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- రఘుతు కొండల రావు (24 అడుగులు), దక్షిణం:- కొలిశెట్టి అనౌయమ్మ (34 అడుగులు), పశ్చిమం:- పంచాయతీ రోడ్ (21 అడుగులు), ఉత్తరం:- రఘుతు ఒండల రావు నుండి 2 గజాల దూరం. **స్వాధీనం చేసుకున్న తేదీ: 17-12-2025.**
9	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: మిర్యాల కమలమ్మ,** W/o పుల్లారావు, **2. సహ-రుణగ్రహీత: గాజుల కృష్ణ కుమారి,** W/o వరప్రసాద్. **డిమాండ్ నోటీసు తేదీ:** 25-08-2025. **బకాయి మొత్తం రూ.4,19,704/-** ది.31.07.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **నూజివీడు బ్రాంచ్** నందలి **లోన్ నెం. 0008-30141-00-0728** లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: మిర్యాల కమలమ్మ,** డోర్ నెం. 9-211/1, గాంధీ నగర్, నూజివీడు-521201. 76.10 చ.క. సర్వే నెం. 149/2లోని గజాలలో టాచ్డ్ హౌస్ ఉంటుంది. అసెస్‌మెంట్ నెం.1071015433. Doc No.1659/2015 & MD/MODT నెం.3674/2022తో నూజివీడు సబ్ రిజిస్ట్రీ. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- గాజుల కృష్ణ కుమారి, దక్షిణం:- కోధాటి గోపాల స్వామి, పశ్చిమం:- మున్సిపల్ రోడ్డు, ఉత్తరం:- గంగానమ్మ దేవాలయం. **స్వాధీనం చేసుకున్న తేదీ: 18-12-2025.**
10	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: పాలడుగు శోభాకుమారి,** W/o నాగేశ్వరరావు, **సహ-రుణగ్రహీత: బండి నరసింహారావు,** S/o శోభనాచలం. **డిమాండ్ నోటీసు తేదీ:** 25-08-2025. **బకాయి మొత్తం రూ.4,12,654/-** ది.31.07.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **నూజివీడు బ్రాంచ్** నందలి **లోన్ నెం. 08-2213-00534** లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- పాలడుగు శోభాకుమారి,** డోర్ నెం.10-42/1, రామాలయం దగ్గర, గౌడుగు వారి గూడెం, నూజివీడు-521 201. ఆస్తి పరిమాణం 310 చ.గ.లు. సర్వే నంబర్ 480లో ఏసిఎస్ షెడ్ ను కలిగి ఉంది. అసెస్‌మెంట్ నెం. 1071009806. డాక్యుమెంట్ నెం. 1015/2019& MD/MODT నెం.5512/2019తో నూజివీడు సబ్‌రిజిస్ట్రీ. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు: బండి రామారావు & 17 అడుగుల వెడల్పాటి దారి, దక్షిణం: గాజుల పుల్లయ్య, పడమర: పేకేటి చలపతిరావు, ఉత్తరం: బండి నాగభూషణం, మంద నారాయణ & జంజగం సంజీవరావు.. **స్వాధీనం చేసుకున్న తేదీ: 18-12-2025.**
11	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: షేక్ నన్నే సుభాని,** S/o షెక్ నన్నే సాహెబ్, **2. సహ-రుణగ్రహీత: షేక్ బాజీ,** S/o షేక్ నన్నే సాహెబ్. **డిమాండ్ నోటీసు తేదీ:**25-08-2025. **బకాయి మొత్తం రూ.4,22,144/-** ది.31.07.2025 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **నూజివీడు బ్రాంచ్** నందలి **లోన్ నెం.08-2213-000401**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: షేక్ నన్నే సుభాని.** డోర్ నెం.25-174/5, ఆర్.ఆర్.పేట, జంక్షన్ రోడ్, నూజివీడు-521201. సర్వేనెం.450/1లో 83.9 చ.గ.లలో ఆర్.సి.సి భవనాన్ని కలిగి ఉంది. అసెస్‌మెంట్ నెం. 1071009824. డాక్యుమెంట్ నెం. 953/2012 & MD/MODT నెం.3408/2016తో నూజివీడు సబ్ రిస్ట్రీ. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు చెరుకూరి శివరామ కృష్ణయ్య, దక్షిణం: షేక్ అమీరున్నీసా& కొప్పుల వరప్రసాద్, పశ్చిమం: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: కొల్లిపర వసంత వాణి. **స్వాధీనం చేసుకున్న తేదీ: 18-12-2025.**

ది.22-12-2025, స్థలం : విజయవాడ
సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

భౌతిక స్వాధీనత నోటీసు

ICICI Bank శాఖా కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్.4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూరు - 560068.

దిగువసంతకందారు ఐసిఐసిఐ బ్యాంకు అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపల దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర సం.	రుణగ్రహీత(లు) పేరు/ లోన్ ఖాతా నంబర్	ఆస్తి వివరణ/ భౌతిక స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	సాయి సుధాకర్ చక్రవరం/ LBVJW00006283037/ LBVJW00006497129	షెడ్యూల్ ఆస్తి- భూమి యొక్క ఆ భాగం మరియు పార్శిల్ కొలత 848.88 చ.మీ.లు అంబాపురం గ్రామం, అంబాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని, విజయవాడ గ్రామీణ మండలం, విజయవాడ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం అధికార పరిధిలోని, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, కృష్ణా జిల్లా వద్ద వుంది. ప్లాట్ నంలు. 11, 12, 19, మరియు 20 సింగిల్ బ్లాక్‌లో, ఆర్.ఎల్.పి.నం.361/2010/వి.జె.ఎ క్రపకారం., ఆర్.ఎస్.నం.98/3లో, మరియు సరిహద్దు: తూర్పు: 33'-0 వెడల్పు రోడ్డు (పొడవు: 80'-0") దక్షిణం: ప్లాట్ నంబర్లు 10 మరియు 21 గా రిజిస్టర్ చేయబడిన ఆస్తి (పొడవు: 93'-0"). పడమర: 24'-0" వెడల్పు రోడ్డు (పొడవు: 80'-0") ఉత్తరం: ప్లాట్ నంబర్లు 13 మరియు 18 గా రిజిస్టర్ చేయబడిన ఆస్తి (పొడవు: 98'-0"). పైన పేర్కొన్న సరిహద్దుల లోపల, 822.35 చదరపు మీటర్లు (లేదా 687.59 చదరపు మీటర్లు) కొలిచే ఒక స్థిరాస్తి నిరవధిక మరియు అవిభాజ్య ఉమ్మడి హక్కులతో నిర్వహించబడుతుంది, వీటిలో 41.55 చదరపు మీటర్లు (లేదా 34.74 చదరపు మీటర్లు) ఇక్కడ తెలియజేయబడిన అవిభాజ్య వాటాను సూచిస్తుంది. షెడ్యూల్ ఆస్తి-బి పైన ఎ- షెడ్యూల్‌లో వివరించిన భూమి యొక్క అవిభక్త వాటా, ఫ్లాట్ నెం. 503 తో కలిపి "శ్రుతి నివాస్" పేరుతో నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్ భవనం యొక్క నాల్గవ అంతస్తులో, ఈ క్రింది సరిహద్దులతో వుంది. తూర్పు: ఓపెన్ టు స్కై దక్షిణం: ఓపెన్ టు స్కై పడమర: కారిడార్ మరియు మెట్లు ఉత్తరం: ఓపెన్ టు స్కై మరియు లిఫ్ట్ ఈ ఫ్లాట్ అసంపూర్ణ నిర్మాణంలో ఉంది, ఇందులో 827.0 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా మరియు 207.0 చదరపు అడుగుల సాధారణ ప్రాంతం ఉన్నాయి, అన్ని హక్కులు, సౌలభ్యాలు మరియు దానికి సంబంధించిన ఉపకరణాలు మరియు పేర్కొన్న భవనానికి అనుసంధానించబడిన అన్ని ప్రత్యేక కలప మరియు ఫిక్చర్లతో కలిపి./భౌతిక స్వాధీనత/19/12/2025న.	09.09.2025 Rs. 34,94,586.00/-	విజయ-వాడ

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 23 డిసెంబర్, 2025
ప్రదేశం : గుంటూరు మరియు విజయవాడ
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంకు లిమిటెడ్ తరుపున.

ఉపాధి కల్పనలో ఎపికెవిఐబి కీలక పాత్ర

- మంత్రి సవిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

యువతకు ఉపాధి కల్పించడంలో రాష్ట్ర ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు (ఎపికెవిఐబి) కీలకపాత్ర పోషిస్తుందని బిసి సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎపికెవిఐబి అధికారులతో సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అర్హులైన నిరుద్యోగ యువతకు మేలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఖాదీ క్లస్టర్ల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం 1,060 యూనిట్లు ఏర్పాటు లక్ష్యంగా ఉండగా, లక్ష్యానికి మించి 3,595 యూనిట్లను ఏర్పాటుచేసినట్లు ఈ సందర్భంగా మంత్రికి సంస్థ సిఇఒ సింహాచలం వివరించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — సిరిస్ బ్రాంచి-(11091)
సిరిస్ కాంప్లెక్స్ ఎదురుగా, పాత చెక్‌పోస్ట్ దగ్గర, ఎం.జి రోడ్డు, విజయవాడ-520007.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు:
ఋణగ్రహీత: 1. పోరంకి సుబ్బరాజు, తండ్రి: లేట్ రాఘవ రాజు, మాధురి రెసిడెన్సీ, డోర్ నెం. 20-301/4, ఫ్లాట్ నెం. టి.ఎఫ్-3, మూడవ అంతస్తు, మురళీ నగర్, కానూరు, కృష్ణాజిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007. **2. పోరంకి సుబ్బరాజు,** తండ్రి: లేట్ రాఘవ రాజు, డోర్ నెం. 74-8-8/18, జె.డి. నగర్, పటమట, విజయవాడ-520010, కృష్ణాజిల్లా. **కో-ఆబ్లిగెంట్: పోరంకి సాయి రఘు వర్మ,** తండ్రి: పి. సుబ్బరాజు, డోర్ నెం. 74-8-8/18, జె.డి. నగర్, పటమట, విజయవాడ-520010, కృష్ణాజిల్లా.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిరిస్ బ్రాంచి (11091) వారికి మీకు చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **సిరిస్ బ్రాంచి (11091),** సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **ది. 31.07.2025** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ద్వారా అందులో పేర్కొన్న సమయంలోగా బకాయిలు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది. మీరు ఆ నోటీసులో నిర్దేశించిన గడువులోగా దాన్ని పాటించడంలో విఫలం అయినందున అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 / 8తో కలిపి **ది. 06-11-2025**న సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఈ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, మీరు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందే బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్నట్లుగా మీరు మీ ఆస్తిని విముక్తి చేసుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తి

షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ, పటమట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ అధికార పరిధిలోని పెనమలూరు మండలం, కానూరు గ్రామంలో గల ఆర్.ఎస్.నెం. 2/8లో ఉన్న 390.3 చదరపు గజాల స్థలం. **హద్దులు: తూర్పు:** 33 అడుగుల రోడ్డు, **దక్షిణం:** ఆకుల ధనలక్ష్మి గారి ఆస్తి, **పడమర:** చోడిశెట్టి కోటేశ్వర రావు గారి ఆస్తి, **ఉత్తరం:** లెళ్ళపల్లి నారాయణ & బలిశెట్టి హరిత కిరణ్ గారి ఆస్తి. పై నాలుగు హద్దుల మధ్య గల 390.3 చదరపు గజాలు లేదా 326.37 చదరపు మీటర్లు వైశాల్యం గల స్థలంలో అవిభాజ్య వాటా అయిన 27.88 చదరపు గజాలు లేదా 23.31 చదరపు మీటర్లు. **షెడ్యూల్-బీ:** పై షెడ్యూల్‌లో పేర్కొన్న మొత్తం స్థలంలో మాధురి రెసిడెన్సీ అనే పేరు మరియు శైలితో నిర్మించిన గ్రూప్ హౌస్‌లో, మూడవ అంతస్తులో గల ఫ్లాట్ నెం. 3, వార్డు నెం. 20, అసెస్‌మెంట్ నెం. 10167, డోర్ నెం. 20-301/4. యజమాని శ్రీ పోరంకి సుబ్బ రాజు. **హద్దులు: తూర్పు:** ఖాళీ స్థలం, **దక్షిణం:** ఖాళీ స్థలం, **పడమర:** కామన్ కారిడార్, మెట్లు, లిఫ్ట్, **ఉత్తరం:** ఫ్లాట్ నెం. టి4.

తేది: 19-12-2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — సిరీస్ బ్రాంచి (11091)
సిరీస్ కాంప్లెక్స్ ఎదురుగా, పాత చెక్‌పోస్ట్ దగ్గర, ఎం.జి రోడ్డు, విజయవాడ-520007.
E-mail: ubin0811092@unionbankofindia.bank

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) నిబంధనతో పాటు చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **సిరీస్ బ్రాంచి (11091)** కు తనఖా/ఛార్జ్ చేయబడిన, దిగువ వివరించబడిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు. దిగువ స్థిరాస్తులను ఈ-వేలం అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా **ది.09-01-2026**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేదీ: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఈ వేలం తేది మరియు సమయం: 09-01-2026, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీతల పేరు మరియు చిరునామా: 1. శ్రీ నల్లమోతు కిషోర్ (ఋణగ్రహీత), తండ్రి: మురళి, డి.నెం. 6-299, బిజెఆర్ నగర్, సిఎస్ఐ చర్చి దగ్గర, పోరంకి, విజయవాడ. **2. నల్లమోతు శ్యామ్ కుమార్ (కో-ఆబ్లిగెంట్),** తండ్రి: మురళి, డి.నెం.6-299, బిజెఆర్ నగర్, సిఎస్ఐ చర్చి దగ్గర, పోరంకి, విజయవాడ. **హామీదారులు: లేరు.**

బకాయి మొత్తం: తేది.31-08-2024 నుండి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.21,80,167.50 (అక్షరాలా ఇరవై ఒక్క లక్షల ఎనభై వేల నూట అరవై ఏడు రూపాయల యాభై పైసలు మాత్రమే)** మరియు ఒప్పంద రేటు ప్రకారం మరింత వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ ఎ: ఎన్.టి.ఆర్ జిల్లా, పెనమలూరు మండలం, పోరంకి, ఆర్.ఎస్. నెం. 154, డి.నెం. 6-299లో గల 108.88 చదరపు గజాల విస్తీర్ణంలోని నివాస (గ్రౌండ్ ఫ్లోర్ & మొదటి అంతస్తు) భవనం నల్లమోతు శ్యామ్ కుమార్ గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** నల్లమోతు మోహన్ గారి ఆస్తి, **దక్షిణం:** నల్లమోతు సద్గుణ రావు గారి ఆస్తి, **పడమర:** పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** నల్లమోతు సర్వారావు గారి ఆస్తి.

రిజర్వు ధర (రూ.) : రూ. 29,84,000/-, ధరావత్తు ధర (రూ.) : రూ. 2,98,400/-, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx నందు చూడగలరు. [illegible] బ్రాంచ్ హెడ్ కాంటాక్ట్ నెం. 8928623314, మెయిల్ ఐడి: ubin0811092@unionbankofindia.bank లలో సంప్రదించవలెను.

తేది: 19-12-2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం : "#167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.
HINDUJA HOUSING FINANCE LIMITED

అనుబంధం-IV — **స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)**

[illegible]

ఋణగ్రహీత/సహ ఋణగ్రహీత/హామీదారుల పేరు/ లోన్ ఖాతా నెం.	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	డిమాండ్ నోటీసు మొత్తం	భౌతిక స్వాధీనత తేది
1. [illegible] లోన్ నెం.: AP/VWD/BENZ/A000000754	15.10.2024, రూ. 7,69,712/-	22-12-2025 Rs. 8,00,533	20-12-2025
1. [illegible] లోన్ నెం.: AP/VWD/BENZ/A000000647	19.11.2024, రూ. 6,96,764/-	22-12-2025 Rs. 8,44,981	20-12-2025

[illegible]

తేది: 22.12.2025 — సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

రూ.906 కోట్లతో మౌలిక సదుపాయాలు

- ఆరు నెలల్లో రాజధాని గ్రామాల్లో పనులు పూర్తి
- వడ్డమానులో బిటిరోడ్డును ప్రారంభించిన మంత్రి నారాయణ

రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి నారాయణ

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

జనవరి నుంచి రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. తుళ్లూరు మండలంలోని వడ్డమానులో రూ 98.7 లక్షల వ్యయంతో నిర్మించిన బిటి రోడ్డును స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌తో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ... రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం రూ. 906 కోట్లతో డిపిఆర్ రూపకల్పన జరుగుతోందని, జనవరి నుంచి పనులు మొదలుపెట్టి జూన్ నాటికి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. అన్ని గ్రామాల్లో రోడ్లు, వీధి దీపాలు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, వరద నీటి కాలువల పనులు పూర్తి చేసేలా ముందుకెళ్తు న్నట్లు వివరించారు. ల్యాండ్ పూలింగ్‌కు రైతులు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, రైల్వే ట్రాక్, రైల్వే లైన్ నిర్మాణం కోసం మలివిడత భూసమీకరణ చేస్తున్నామని తెలిపారు. భూములిచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూస్తామన్నారు. అధికారంలోకి వస్తామంటూ వైసిపి నేతలు మాట్లాడుతున్నారని, రాబోయే రోజుల్లో ఆ పార్టీకి 11 సీట్లు కూడా రావని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చిలుకూరి వెంకటరెడ్డి, దామినేని శ్రీనివాసరావు, పిన్నక సాంబశివరావు పాల్గొన్నారు.

జిల్లా ఆస్పత్రిలో తొలి గుండె మార్పిడి ఆపరేషన్ !

- చరిత్ర లిఖించిన ఎర్నాకుళం ఆస్పత్రి

కోచి : కేరళలోని ఎర్నాకుళం జనరల్ ఆస్పత్రిలో గుండె మార్పిడి ఆపరేషన్‌ను సోమవారం విజయవంతంగా నిర్వహించారు. తద్వారా తొలిసారిగా జిల్లా స్థాయి ఆస్పత్రిలో గుండె మార్పిడి ఆపరేషన్ నిర్వహించి ఎర్నాకుళం ఆస్పత్రి చరిత్ర సృష్టించింది. కేరళ ప్రజారోగ్య సంక్షేమ వ్యవస్థలో ఇదొక ప్రధానమైన మైలురాయిగా నమోదైంది. కొల్లాంకు చెందిన శిబూ(47) అనే వ్యక్తికి బ్రెయిన్ డెడ్ అయిందని తిరువనంతపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీ డాక్టర్లు డిక్లేర్ చేశారు. దాంతో శిబూ గుండెను 23ఏళ్ళ నేపాలీ యువతి దుర్గా కామి (అర్పణ)కి అమర్చనున్నారు. న్యాయస్థానం నుండి తీసుకున్న ప్రత్యేక అనుమతితో వైద్య చికిత్స కోసం దాదాపు ఏడాది క్రితం ఆమె భారత్‌కు వచ్చారు. తొలుత శిబూ నుండి గుండెను సేకరించడానికి ఉదయం 11గంటలకు ప్రారంభమైన ఆపరేషన్ మధ్యాహ్నం1.30గం టలకు పూర్తయింది. వెంటనే ఎయిర్ అంబులెన్స్ ద్వారా గుండెను తిరువనంతపురం మెడికల్ కాలేజీ నుండి కోచికి 2.30కల్లా తరలించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గ్రీన్‌కారిడార్ ఏర్పాటు చేసి తరలింపును శీఘ్రంగా చేపట్టారు. గుండెతో పాటూ శిబూ రెండు కిడ్నీలు, లివర్, కార్నియాలు, చర్మాన్ని కూడా డొనేట్ చేశారు. వీటిని వేర్వేరు రోగులకు అమర్చనున్నట్లు జనరల్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శర్మిష్ట తెలిపారు. రోడ్డు ప్రమాదంలో బాధితుడైన శిబూ గత వారం రోజులుగా వెంటిలేటర్ సపోర్ట్‌పై వున్నారు.

వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్యులకే పెద్దపీట

- ఎఐ టెక్నాలజీతో క్యూలైన్ల పర్యవేక్షణ
- దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి - తిరుమల

డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేదీ వరకు నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాల్లో సామన్యులకే పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో సోమవారం వైకుంఠ ద్వార దర్శనాల ఏర్పాట్లపై ప్రభుత్వం నియమించిన ముగ్గురు మంత్రుల ఉప సంఘంలోని రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌లతో కలిసి ఆయన టిటిడి, జిల్లా, పోలీసు ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.

పదిరోజుల్లో 182 గంటల దర్శన సమయంలో 164 గంటలు అంటే దాదాపు 90 శాతం సామాన్యులకే కేటాయింపు, పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు అత్యంత వైభవంగా ఏర్పాట్లు, తొలి మూడు రోజుల దర్శనాలకు 27 రాష్ట్రాల నుండి 23.64 లక్షల మంది ఇ-డిప్‌కు నమోదు, 1.89 లక్షల మంది సామాన్య యాత్రికులకు ఈ-డిప్ ద్వారా టోకెన్ల కేటాయింపు ఉంటుందని పేర్కొన్నారు. యాత్రికులు ఏరోజు, ఏ సమయానికి దర్శనానికి రావాలో సమాచారం అందజేత, టోకెన్ లేని యాత్రికులు జనవరి 2 నుండి 8వ తేదీ వరకు సర్వ దర్శన క్యూలైన్ ద్వారా వైకుంఠ ద్వార దర్శనాలకు అవకాశం ఉంటుందని తెలిపారు. దర్శనాలకు విచ్చేసే యాత్రికులకు విరివిగా అన్నప్రసాదాలు, తాగునీరు, తదితర సదుపాయాలు ఉంటాయని తెలిపారు. ఎఐ టెక్నాలజీతో క్యూలైన్ల పర్యవేక్షణ, యాత్రికుల సంఖ్య, వేచి ఉండే సమయాన్ని అంచనా వేస్తూ క్యూలైన్ల నిర్వహణ ఉంటుందని వివరించారు. పోలీసులు, టిటిడి విజిలెన్స్ సమన్వయంతో యాత్రికులకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, అన్ని వర్గాల యాత్రికులను దృష్టిలో ఉంచుకుని సంయమనంతో స్వామివారిని దర్శించుకోవాలని యాత్రికులకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, ఇఒ అనిల్ కుమార్ సింఘాల్, దేవాదాయశాఖ సెక్రటరీ హరి జవహర్ లాల్, అదనపు ఇఒ సిహెచ్.వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్‌పి సుబ్బరాయుడు, సివిఎస్ఒ మురళీ కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

భారత్, న్యూజిలాండ్‌ల మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

- ఏడు దేశాలతో ఎఫ్‌టిఎ ఒప్పందాలు
- ఇండియా సుంకాలను 93 శాతం తగ్గిస్తుందన్న కివిస్ ప్రధాని

న్యూఢిల్లీ : భారత్, న్యూజిలాండ్‌లు ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఇరు దేశాల ప్రతినిధుల మధ్య సమగ్ర స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టిఎ) కోసం జరిగిన చర్చలు విజయవంతంగా ముగిశాయి. ఈ మేరకు భారత ప్రధాని మోడీ, న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌లు ఫోన్ సంభాషణల అనంతరం సోమవారం ప్రకటించారు. ఇప్పటికే భారత్ పలు దేశాలతో ఎఫ్‌టిఎ (స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం)ను కుదుర్చుకుంది. గత కొన్ని సంవత్సరాల్లో భారత్ ఒమన్, యుకె, ఇఎఫ్‌టిఎ దేశాలు, యుఎఇ, ఆస్ట్రేలియా, మారిషస్ దేశాలతో వాణిజ్య ఒప్పందాల తర్వాత తాజాగా న్యూజిలాండ్‌తో కుదర్చుకుంది. ఇది ఏడవ ఒప్పందం. దీనిపై గత తొమ్మిది నెలల నుండి రెండు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ప్రధానంగా సుంకాలను తగ్గించుకోవడం, సరుకు రవాణాకు అడ్డంకులు లేకుండా చేయడం.

పెట్టుబడుల్లో పరస్పరం సహకరించుకోవడం, వస్తు, సేవలను విస్తరించటం లక్ష్యాలని భారత ప్రతినిధి పెటల్ దిల్లాన్ తెలిపారు.. కాగా, ఈ స్వేచ్ఛావాణిజ్యం ఒప్పందం ద్వారా ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను గణనీయంగా పెరుగుతాయని, మార్కెట్‌ను మెరుగుపరుస్తుం ది. పెట్టుబడి ప్రవాహాలను ప్రోత్సహిస్తుంది. వ్యూహాత్మక సహకారాన్ని బలోపేతంమవుతుందని . అలాగే ఇరు దేశాల్లో వివిధ రంగాలలోని ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులు, రైతులు, ఎంఎస్ఎంఇలు, విద్యార్థులు, యువతకు కొత్త అవకాశాల్ని కల్పిస్తుందని, వచ్చే ఐదు సంవత్సరాల్లో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయడంతోపాటు, రాబోయే 15 సంవత్సరాలలో 20 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడి వస్తుందని భారత ప్రభుత్వం ప్రచారం చేస్తుంది. అలాగే భారత్ ఎగుమతుల సుంకం 95 శాతం తగ్గిస్తుందని న్యూజిలాండ్ ప్రధాని లక్సన్ సోషల్‌మీడియాలో ప్రకటించారు. ఈ ఒప్పందం ద్వారా రెండు దశాబ్దాల్లో న్యూజిలాండ్ నుంచి భారత్‌కి ఎగుమతులు 1.1 నుంచి 1.3 బిలియన్ డాలర్ల మేర పెరుగుతాయన్నారు. వాణిజ్యాన్ని పెంచడం ద్వారా ఉద్యోగాలు, అధిక వేతనాలతో న్యూజిలాండ్‌వాసులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని న్యూజిలాండ్ ప్రధాని తెలిపారు. ఇరు దేశాల మధ్య బలమైన స్నేహానికి సాక్ష్యమే ఈ ఒప్పందమన్నారు.. ఈ ఏడాది మార్చిలో లక్సన్ భారత్ పర్యటనకు వచ్చిన సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా ప్రధానితో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరిపారు. చర్చల అనంతరం ఇరుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది.

8 నుంచి 'ఆవకాయ్ అమరావతి'

- 3 రోజుల పాటు నిర్వహణ
- మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తెలుగు సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని చాటిచెప్పేలా 'ఆవకాయ్ అమరావతి' పేరుతో జనవరి 8, 9, 10వ తేదీల్లో విజయవాడలో ఉత్సవాలు నిర్వహించనున్నామని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టరును సచివాలయంలో సోమవారం విడుదల చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. పర్యాటక శాఖ, టీమ్‌వర్క్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్లు ఖర్చు చేస్తోందని చెప్పారు. పున్నమి ఘాట్, భవానీ ఐల్యాండ్‌లలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రవేశం ఉచితమని తెలిపారు. పర్యాటక రంగం, ప్రజా సంబంధాలను మెరుగుపరచడంలో సంస్కృతిని ఒక బలమైన పిల్లర్‌గా మార్చాలనే ప్రభుత్వ దార్శనికతకు ఈ కార్యక్రమం ప్రతిరూపమని చెప్పారు. రాష్ట్రంలోని సుసంపన్నమైన కథా సంప్రదాయాలు, సినిమా, సాహిత్యం, ప్రదర్శన కళలను ఘనంగా చాటాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దార్శనికతలో భాగంగా ఈ కార్యక్రమం రూపుదిద్దుకుందని చెప్పారు. తెలుగు కథలు, సినిమాలకు జాతీయ స్థాయిలో పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని, అమరావతి-విజయవాడ ప్రాంతాన్ని ఒక సమకాలీన సాంస్కృతిక రాజధానిగా మార్చడమే ఈ ఉత్సవం లక్ష్యమన్నారు. నేటి తరానికి కళలపై మక్కువ కల్పించాలని, భవిష్యత్తు తరాలకు సాహితీ ప్రక్రియను తెలపాలన్న ఉద్దేశంతో పెద్దయెత్తున నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఉగాదికి నంది అవార్డులు

రాష్ట్ర ప్రభుత్వం నుంచి సినిమా, నాటకోత్సవానికి నంది అవార్డులను ఉగాదికి అందజేయాలనే ఆలోచన చేస్తున్నామని దుర్గేష్ తెలిపారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, ఆయన కూడా సుముఖంగానే ఉన్నారని చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం కీలక సమావేశం నిర్వహించనుందన్నారు. తొలుత సినిమాటోగ్రఫీ, హోంశాఖ ఉన్నతాధికారులు సమావేశమై తరువాత సినీ ప్రముఖులతో సమావేశం నిర్వహిస్తామన్నారు.

ఉత్సవాలకు రూ.50 కోట్ల వరకు ఖర్చు : అజయ్‌జైన్

ముఖ్యమంత్రి మార్గదర్శకాలు మేరకు 2026లో పలు ఉత్సవాలను నిర్వహించనున్నామని పర్యాటకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ వెల్లడించారు. విశాఖ అరకు, కడపలో గండికోట, ఫ్లెమింగో బర్డ్స్, అంబేద్కర్ కోనసీమ బోటింగ్ వంటి ఉత్సవాలను డిసెంబరు, జనవరిలో నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున రూ.40 కోట్ల నుంచి రూ.50 కోట్లు ఖర్చు చేయనున్నామని వెల్లడించారు. ఇటీవల నిర్వహించిన విజయవాడ ఉత్సవాలకు కూడా రూ.5 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని వెల్లడించారు.

సెన్సెక్స్ 638 పాయింట్ల ర్యాలీ

ముంబయి : అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. వచ్చే ఏడాది అమెరికా ఫెడరల్ రిజర్వ్ మరోసారి వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు, భారత్, న్యూజిలాండ్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, డాలర్‌తో రూపాయి విలువ 90 దిగువకు రావడం ఇన్వెస్టర్లను కొనుగోళ్లకు ఆసక్తిని కనబర్చేలా చేశాయి.

ఈ నేపథ్యంలోనే ఐటి, మెటల్ స్టాక్స్ సూచీలు రాణించడంతో బిఎస్ఇ సెన్సెక్స్ 638 పాయింట్లు పెరిగి 85,567కు చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 206 పాయింట్లు లాభపడి 26,172 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ట్రెంట్, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్ పాసింజర్ వెహికల్స్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎల్అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్ మాత్రమే నష్టాలు చవిచూశాయి.

మారణహోమం ఆపడానికే దేశం వీడా.. : షేక్ హసీనా

న్యూఢిల్లీ : బంగ్లాదేశ్‌లో కొనసాగుతోన్న ఉద్రిక్తతలపై ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా స్పందించారు. గతేడాది బంగ్లాదేశ్‌లో జరిగిన మారణహోమం ఆపడానికే తాను దేశం వీడి భారత్‌కు వచ్చానని.. భయపడి కాదని అన్నారు. అయినప్పటికీ ఆ దేశంలో ఉద్రిక్తతలు చల్లారట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

సవరణ
ICICI Bank — శాఖా కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మనహల్లి హోసూర్ మెయిన్ రోడ్డు, బెంగుళూరు-560068

భౌతిక స్వాధీన ప్రకటన నియమాలు 8 మరియు 9 భద్రతా ఆసక్తి అమలు నియమాలు (2002) కింద ఇది పేరు మరియు ఎల్ఎఎన్-జెవిఆర్ చిల్లీస్ ట్రేడర్స్- 058905500461, ఆర్.కె. స్టోర్స్-058905009174 అనే శీర్షికలకు సంబంధించి, భౌతిక స్వాధీన ప్రకటనలో స్థానిక భాషలో లోపం కారణంగా, శీర్షిక "భౌతిక స్వాధీనత" అని కాకుండా "లాంఛనాప్రాయ స్వాధీనత" అని తప్పుగా ప్రచురించబడింది. ఈ ప్రకటన 12-12-2025 తేదీ నాటి న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) మరియు ప్రజాశక్తి గుంటూరు ఎడిషన్‌లో ప్రచురితమైంది. పైన పేర్కొన్న పత్రాలలోని అన్ని ఇతర వివరాలు మారవు.
కాబట్టి, పాఠకులు దీనిని భౌతిక స్వాధీనంగా పరిగణించమని అభ్యర్థించారు. పైన పేర్కొన్న లోపాన్ని సరిదిద్దడానికి ఈ సవరణ జారీ చేయబడింది మరియు పైన పేర్కొన్న విధంగా అసలు పత్రాలతో కలిపి చదవాలి.

తేది: డిసెంబర్ 23, 2025 — **అధీకృత అధికారి**
ప్రదేశం: గుంటూరు — **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్,**

సవరణ
ICICI Bank — శాఖా కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మనహల్లి హోసూర్ మెయిన్ రోడ్డు, బెంగుళూరు-560068

భౌతిక స్వాధీన ప్రకటన నియమాలు 8 మరియు 9 భద్రతా ఆసక్తి అమలు నియమాలు (2002) కింద ఇది పేరు మరియు ఎల్ఎఎన్-పిఆర్ ఫార్మా మెడికల్ ఏజెన్సీస్- 395905001879, అనే శీర్షికకు సంబంధించి, భౌతిక స్వాధీన ప్రకటనలో స్థానిక భాషలో లోపం కారణంగా, శీర్షిక "భౌతిక స్వాధీనత" అని కాకుండా "లాంఛనాప్రాయ స్వాధీనత" అని తప్పుగా ప్రచురించబడింది. ప్రకటన 19-10-2025 తేదీ నాటి న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) మరియు ప్రజాశక్తి విజయవాడ ఎడిషన్‌లో ప్రచురితమైంది. పైన పేర్కొన్న పత్రాలలోని అన్ని ఇతర వివరాలు మారవు.
కాబట్టి, పాఠకులు దీనిని భౌతిక స్వాధీనంగా పరిగణించమని అభ్యర్థించారు. పైన పేర్కొన్న లోపాన్ని సరిదిద్దడానికి ఈ సవరణ జారీ చేయబడింది మరియు పైన పేర్కొన్న విధంగా అసలు పత్రాలతో కలిపి చదవాలి.

తేది: డిసెంబర్ 23, 2025 — **అధీకృత అధికారి**
ప్రదేశం: విజయవాడ — **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్,**

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం : "#167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.
HINDUJA HOUSING FINANCE LIMITED

అనుబంధం-IV — **స్వాధీనతా నోటీసు** — **(స్థిరాస్తి కొరకు)**

ఏదైతే, దిగువసంతకందారు అయిన హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ [illegible]

ఋణగ్రహీత/సహ ఋణగ్రహీత/హామీదారుల పేరు/లోన్ ఖాతా నెం.	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనత తేది
1. [illegible] లోన్ ఖాతా నెం.: AP/GNT/CHRL/A000000436	11-08-2025, రూ.5,37,440/-	18-12-2025

[illegible]

తేది: 22-12-2025 — సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం : "#167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.
HINDUJA HOUSING FINANCE LIMITED

అనుబంధం-IV — **స్వాధీనతా నోటీసు** — **(స్థిరాస్తి కొరకు)**

[illegible]

ఋణగ్రహీత/సహ ఋణగ్రహీత/హామీదారుల పేరు/లోన్ ఖాతా నెం.	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనత తేది
1. [illegible] లోన్ ఖాతా నెం.: AP/VWD/VJDA/A000000774	15-09-2025, రూ.16,08,273/-	20-12-2025
1. [illegible] లోన్ ఖాతా నెం.: AP/VWD/BENZ/A000000747	18-09-2025, రూ. 7,47,835/-	20-12-2025
1. [illegible] లోన్ ఖాతా నెం.: AP/GNT/GNTR/A000000229	11-09-2025, రూ. 7,33,706/-	20-12-2025
1. [illegible] లోన్ ఖాతా నెం.: AP/GNT/GNTR/A000000374	11-09-2025, రూ. 8,25,487/-	20-12-2025
1. [illegible] లోన్ ఖాతా నెం.: AP/VWD/BENZ/A000000840	15-09-2025, రూ. 5,86,842/-	22-12-2025

[illegible]

తేది: 22-12-2025 — సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

తుది దశలో యుఎస్‌తో వాణిజ్య చర్చలు

- మంత్రి పియూష్ గోయల్ వెల్లడి

న్యూఢిల్లీ : భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పంద చర్చలు తుది దశలో ఉన్నాయని వాణిజ్య శాఖ పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య అడ్డంకులను తొలగించే లక్ష్యంతో జరుగుతోన్న ఈ చర్చల్లో వేగం పెరిగిందని తెలిపారు. ఇటీవల సారిగా ఇరు దేశాల మధ్య డిసెంబర్ 11న చర్చలు జరిగాయి. అమెరికాతో తాము ఇప్పటికే జరుపుతోన్న చర్చలు తుది దశలో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఫైవ్ ఐస్ ఇంటెలిజెన్స్ అలయన్స్‌లోని ఆస్ట్రేలియా, బ్రిటన్, న్యూజిలాండ్ లాంటి మూడు దేశాలతో ఇప్పటికే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేశామని మంత్రి తెలిపారు. ఇది పాశ్చాత్య ఆర్థిక వ్యవస్థలతో భారత్ పెరుగుతోన్న సంబంధాలను నిదర్శనమన్నారు. ఫైవ్ ఐస్ గ్రూపులో ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, యుకె, అమెరికా ఉన్నాయి. తాము కెనడాతోనూ ద్వైపాక్షిక వాణిజ్య చర్చలు జరుపుతున్నామన్నారు. పాడి రంగంలో విదేశీ సంస్థలకు అనుమతి, ఆంక్షలను ఎత్తివేయలేమని మంత్రి తెలిపారు.

వడ్డీ రేట్లు మరో పావు శాతం తగ్గొచ్చు

- యూనియన్ బ్యాంక్ అంచనా

న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) 2026 ఫిబ్రవరిలో నిర్వహించనున్న ద్రవ్య పరపతి విధాన సమీక్షలో వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసింది. రెపో రేటును మరో 0.25 శాతం తగ్గించి 5.0 శాతానికి పరిమితం చేసే అవకాశం ఉందని పేర్కొంది. డిసెంబర్‌లో నిర్వహించిన సమీక్షలో 25 బేసిస్ పాయింట్లు తగ్గించి రెపోరేటును 5.25 శాతంగా నిర్ణయించిన విషయం తెలిసిందే. దేశంలో ద్రవ్యోల్బణం అదుపులో ఉండటం, ధరల పెరుగుదల ఒత్తిడి తక్కువగా ఉండటంతో వడ్డీ రేట్లకు మరోమారు తగ్గుదలకు అవకాశం ఉందని పేర్కొంది. తదుపరి ద్రవ్య పరపతి సమీక్ష సమావేశం 2026 ఫిబ్రవరి 4, 5, 6 తేదీల్లో జరగనుంది. ఈ భేటీలో వడ్డీ రేట్లను తగ్గిస్తే గృహ, వాహన, రిటైల్ రుణాలు మరింత చౌకగా మారొచ్చని తెలిపింది.

మాస్కోలో కారుబాంబు పేలుడు

- రష్యన్ జనరల్ మృతి

మాస్కో : రష్యా రాజధాని మాస్కోలో సోమవారం కారుబాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో రష్యన్ జనరల్ ఫనిల్ సర్వరోవ్ మృతి చెందారు. పేలుడు ధాటికి పరిసరాలు భయానకం గా మారిపోయాయి. తీవ్ర గాయాల కారణంగా రష్యా సాయుధ దళాల జనరల్ స్టాఫ్‌కు చెందిన ఆపరేషనల్ ట్రైనింగ్ డైరెక్టరేట్ అధిపతి లెఫ్టినెంట్ జనరల్ ఫనిల్ సర్వరోవ్ మృతి చెందారని సీనియర్ అధికారి స్వెత్లానా పెట్రోంకో తెలిపారు. ఈ పేలుడు ఘటనపై ఉక్రెయిన్ కుట్ర కోణంతో సహా అన్ని కోణాల్లోనూ దర్యాప్తు అధికారులు విచారణ నిర్వహిస్తున్నారని పెట్రోంకో చెప్పారు. ఉక్రెయిన్ సైన్యం ద్వారానే కారులో బాంబు అమర్చబడినట్లు భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇరుదేశాల మధ్య యుద్ధం ప్రారంభమైనప్పట్నుంచీ రష్యన్ సైనిక అధికారులు, క్రెమ్లిన్ అనుకూల వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ అనేక దాడులకు పాల్పడుతోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో మాస్కోకు సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో డిప్యూటీ ఆఫ్ ది జనరల్ స్టాఫ్ జనరల్ యారోస్లావ్ మోస్కలిక్ మరణించారు.

గతేడాది డిసెంబర్‌లో మాస్కోలోనే జరిగిన స్కూటర్ బాంబు పేలుడులో రష్యన్ రేడియోలాజికల్, కెమికల్-బయోలాజికల్ డిఫెన్స్ ఫోర్సెస్ అధిపతి ఇగోర్ కిరిల్లోవ్ మృతి చెందారు. ఉక్రెయిన్ ఎస్‌బియు సెక్యూరిటీ సర్వీసెస్ ఈ దాడికి పాల్పడింది. అయితే త్వరలో ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌తో పుతిన్ శాంతి చర్చలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ బాంబు పేలుడు ఘటన జనగటం గమనార్హం.

వర్చుసా చేతికి స్మార్ట్‌ఎస్‌ఒసి

బెంగళూరు : ప్రముఖ ప్రొడక్ట్ ప్లాట్‌ఫామ్ ఇంజనీరింగ్ సేవల సంస్థ అయినా వర్చుసా కార్పొరేషన్ బెంగళూరుకు చెందిన సెమీకండక్టర్ ఇంజనీరింగ్, ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ (ఐసి) డిజైన్ సేవల సంస్థ స్మార్ట్‌ఎస్ఒ సొల్యూషన్స్‌ను కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. ఇది అధిక వృద్ధి చెందుతోన్న సెమీకండక్టర్ ఇంజనీరింగ్ రంగంలో మమ్మల్ని కీలక పాత్ర పోషించేలా చేస్తోందని వర్చుసా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నితేష్ బంగా పేర్కొన్నారు. ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భారత్ దేశారెడ్డి నేతృత్వంలోని ప్రస్తుత నాయకత్వం బృందం మారదని తెలిపారు.

వ్యవసాయ శాఖలో జిప్సం దందా!

(మొదటిపేజి తరువాయి)

ఎక్కువ. ప్రభుత్వ టార్గెట్‌ననుసరించి లక్ష టన్నులను సరఫరా చేసినట్లయితే మార్కెట్ ధర కంటే రూ.46.80 కోట్లు ఎక్కువ కంపెనీకి చెల్లించాలి. వీటిలో రైతులు 9.40 కోట్లు, ప్రభుత్వం 37.40 కోట్లు పెట్టుకోవాలి. అన్ని లాభాలతో కలుపుకొని 28 కోట్ల విలువైన జిప్సం అమ్మకాల ద్వారా కంపెనీకి 46 కోట్లకు పైన లాభం వస్తుంది. ఇంత లాభం మరి దేంట్లోనూ రాదేమో! ఈ దందా వెనుక ప్రభుత్వంలోని కొందరు 'పెద్దల', ఉన్నతాధికారుల కమీషన్ల కక్కుర్తి, చేతివాటం ఉందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

అటవీ భూమి కబ్జా అవుతున్నా.. మౌనంగా ఉత్తరాఖండ్ ప్రభుత్వం

- సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ : రాష్ట్రంలో అటవీ భూమి భారీగా కబ్జాకు గురవుతున్నా ఉత్తరాఖండ్‌లోని బిజెపి ప్రభుత్వం మౌన ప్రేక్షకుడిగా కూర్చుని ఉండటం పట్ల సుప్రీంకోర్టు సోమవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉత్తరాఖండ్‌లో అటవీ భూమి ఆక్రమణలపై సుమోటోగా సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. సోమవారం ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మల్య బాగ్చిలతో కూడిన వెకేషన్ బెంచ్ ఈ వ్యాజ్యం విచారించింది. అటవీ భూమి కబ్జాపై ఉత్తరాఖండ్ ప్రధాన కార్యదర్శి విచారణ కమిటిని ఏర్పాటు చేసి నివేదికను సమర్పించాలని ఆదేశించింది. 'మాకు దిగ్భ్రాంతి కలిగించే విషయం ఏమిటంటే.. ఉత్తరాఖండ్ ప్రభుత్వం, అధికారులు కళ్ల ముందే అటవీ భూమిని కబ్జా చేస్తున్నా వారు మౌనంగా కూర్చున్నారు. అందుకే మేం సుమోటోగా కేసును విచారణ చేస్తున్నాం' అని ధర్మాసనం స్పష్టం చేసింది. 'ఉత్తరాఖండ్ ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ కన్జర్వేటర్ సెక్రటరీ ఒక నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసి నివేదిక సమర్పించాలని ఆదేశిస్తున్నాం. థర్డ్ పార్టీ హక్కుల కోసం ప్రైవేటు పార్టీలు పోటీ పడకుండా నిషేధం విధిస్తున్నాం.

అటవీ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు' అని ధర్మాసనం తెలిపింది. అలాగే, 'నివాస గృహాలు కాకుండా మిగిలిన ఖాళీ స్థలాన్ని అటవీ శాఖ స్వాధీనం చేసుకోవాలి' అని కూడా సుప్రీంకోర్టు ఆదేశించింది. ఉత్తరాఖండ్‌లో భారీగా అటవీ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని అనితా కంద్వాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సెలవులు తరువాత సోమవారం ఈ పిటిషన్‌ను విచారణను సుప్రీంకోర్టు ప్రారంభించింది. 'ఈ కేసు ప్రాథమిక వాస్తవాలు ప్రకారం వేలాది ఎకరాల అటవీ భూమిని ప్రైవేట్ వ్యక్తులు ఎలా ఆక్రమించుకుంటున్నారో చూపిస్తున్నాయి. తమ కళ్ల ముందు ఇంత జరుగుతున్నా ఉత్తరాఖండ్ రాష్ట్రం, అక్కడి అధికారులు మౌన ప్రేక్షకుడిగా కూర్చోవడం మాకు దిగ్భ్రాంతి కలిగిస్తుంది. కాబట్టి మేం ఈ కేసును సుమోటో తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. నోటీసు జారీ చేయనివ్వండి' అని ధర్మాసనం తెలిపింది. ఉత్తరాఖండ్‌లో అటవీ భూముల కబ్జా తీవ్రస్థాయిలో ఉంది. వేలాది ఎకరాలు కబ్జాకు గురవుతున్నాయి. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం విఐపి సంస్కృతిని ప్రోత్సహిస్తున్న కారణంగానే అటవీ భూముల కబ్జా జరుగుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అటవీ భూముల కబ్జాతో ఉత్తరాఖండ్ ప్రకృతి విపత్తులకు గురవుతుందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ఆరావళి పర్వత శ్రేణిని కాపాడాలి

- కేంద్రం తాజా నిర్ణయంపై పర్యావరణ వేత్తల ఆందోళన
- సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్న ప్రచారం

న్యూఢిల్లీ : ఆరావళి పర్వతాలకు సంబంధించి కేంద్రం ఇటీవల కొత్త నిర్వచనాన్ని తీసుకురావడం, దాన్ని సుప్రీం కోర్టు ఆమోదించిన నేపథ్యంలో గత కొద్ది రోజులుగా సామాజిక మాధ్యమ వేదికలుగా "సేవ్ ఆరావళి కేంపైన్" వెల్లువెత్తుతోంది. ఉత్తర భారతానికి గ్రీన్ లంగ్స్ (పచ్చని ఊపిరితిత్తులు)గా పరిగణించే ఈ పర్వతాలు థార్ ఎడారి తూర్పు దిశగా విస్తరించకుండా నివారిస్తున్నాయి. సుసంపన్నమైన జీవ వైవిధ్యతకు పట్టుగొమ్మగా వున్నాయి. ఈ పరిస్థితుల్లో తాజాగా సుప్రీం నవంబరు 20న ఇచ్చిన రూలింగ్‌ను 'డెత్ వారంట్' అని కొంతమంది నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రపంచంలోనే అతి ప్రాచీనమైన పర్వత శ్రేణుల్లో ఆరావళి పర్వతాలు ఒకటి. స్థానిక ప్రాంతాల కంటే వంద మీటర్ల ఎత్తు వున్న వాటినే పర్వతాలుగా పరిగణిస్తామని, అలాగే 500మీటర్ల పరిధిలో వుండే అటువంటి పర్వతాల సమూహాలను మాత్రమే ఆరావళి పర్వత శ్రేణిగా గుర్తించడం జరుగుతుందంటూ కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ప్రామాణికాలు నిర్దేశించింది. దాన్ని సుప్రీం కోర్టు ఆమోదించింది. ఈ చర్య పట్ల పర్యావరణ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే గనుక

అమల్లోకి వస్తే ఆరావళిల్లో పర్యావరణపరంగా కీలకమైన అనేక భాగాలకు ఇకపై రక్షణ లేకుండా పోతుందని వారు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల ఢిల్లీతో సహా అనేక ప్రాంతాలకు వాతావరణ పరిస్థితులు మరింత కఠినంగా మారతాయని, కరువు పరిస్థితులు కూడా నెలకొనే ప్రమాదముందని వారు పేర్కొంటున్నారు. 700కిలోమీటర్ల పొడవునా విస్తరించిన ఈ పర్వత శ్రేణి థార్ ఎడారి నుండి ఇసుక, దుమ్ము తుపానులు రాకుండా ప్రకృతి నిర్మించిన రక్షణ కవచంలా మనకు ఉపయోగపడుతున్నాయి. అలాగే భూగర్భ జలాలు పెరగడానికి, ఢిల్లీ-ఎన్‌సిఆర్ రీజియన్ సహా అనేక రాష్ట్రాల్లో సుసంపన్నమైన జీవ వైవిధ్యం కొనసాగేందుకు కూడా ఉపకరిస్తున్నాయి. వంద మీటర్లపైన ఎత్తు వుండే వాటిని లెక్కలోకి తీసుకుంటామని కేంద్రం ఇచ్చిన నిర్వచనంతో ఇక అందరూ ఈ పర్వత శ్రేణిని కాపాడాలంటూ హ్యాష్ ట్యాగ్‌లతో ప్రచారం ప్రారంభించారు.

జూనియర్ ఎన్టీఆర్, పవన్ కల్యాణ్ పిటిషన్లపై విచారణ వాయిదా

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

సినీ హీరో, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మరో సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ దాఖలు చేసిన వ్యక్తిత్వ హక్కుల పిటిషన్లపై విచారణను ఢిల్లీ హైకోర్టు వాయిదా వేసింది. వారు దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం న్యాయమూర్తి జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా ధర్మాసనం విచారించింది. సామాజిక మాధ్యమాల్లో తమ ఫొటోలు, వీడియోలను అనుమతి లేకుండా వాణిజ్య అవసరాలకు వినియోగించడం, తప్పుడు ప్రచారం చేయడంతో తమ వ్యక్తిత్వ హక్కులకు భంగం వాటిల్లుతోందని ఎన్టీఆర్, పవన్ కళ్యాణ్ పిటిషన్లలో పేర్కొన్నారు. వీరిద్దరి తరపున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ వాదనలు వినిపించారు. ఈ కేసుల్లో ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, గూగుల్, ఎక్స్ (ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే కొన్ని లింకులను తొలగించినట్లు ప్రతివాదులు కోర్టుకు వివరించారు. అయితే తొలగించిన లింకులపై ఆదేశాలు జారీ చేయడానికి ముందు సంబంధిత ఖాతాదారులకు వాదనలు వినిపించే అవకాశం ఇవ్వాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఆ లింకులు అభిమానుల ఖాతాల నుంచి వచ్చినవని ఇన్‌స్టాగ్రామ్ నిరాకరణతో స్పష్టంగా పేర్కొనాలని హైకోర్టు సూచించింది.

రాజధానిలో 6 రిజర్వాయర్లు

(మొదటిపేజి తరువాయి)

కేటాయించినట్లు తెలిపారు. జరీబు, నాన్ జరీబు భూములపై రైతుల్లో నెలకొన్న అపోహలను తొలగించడానికి రాష్ట్రస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించామని వివరించారు. జరీబు భూములపై గతంలో మండలం, కలెక్టరు ఆధ్వర్యాన జిల్లాస్థాయి కమిటీలు 18 ఎకరాలు తప్ప మిగిలిన భూములు నాన్ జరీబు అని తేల్చాయని చెప్పారు. రైతుల విజ్ఞప్తి మేరకు వివిధ డిపార్టుమెంట్ల అధికారులతో రాష్ట్రస్థాయి కమిటీని వేసినట్లు పేర్కొన్నారు. 2014 డిసెంబరు 8న తీసిన శాటిలైట్ చిత్రాల ఆధారంగా జరీబు భూముల నిర్ణయం ఉంటుందని వివరించారు. క్వాంటం వ్యాలీలో కంప్యూటింగ్ సెంటర్ భవన నిర్మాణాలకు ప్రభుత్వం రూ.103.96 కోట్లు కేటాయించినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. క్వాంటం ఎక్విప్‌మెంట్ అమరావతికి చేరుకోనున్న నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన రెండు భవనాలు నిర్మించేందుకు టెండర్లు పిలిచి ఎల్1కు పనులు కేటాయించినట్లు తెలిపారు. అఖిల భారత సర్వీసు అధికారుల నివాసాల ఇంటీరియర్ పనుల కోసం రూ.109 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. నాబార్డు ఇస్తున్న రుణం రూ.7,500 కోట్లలో తొలివిడత రూ.1,502 కోట్లు విడుదల చేశారని, దీనిలో రూ.100 కోట్లు ఎడిసికి పాలనా వ్యయం కోసం మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం ప్రకారం మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్ యూనివర్సిటీ ఏర్పాటుకు 23.12 ఎకరాలు శాఖమూరు పరిధిలో కేటాయించినట్లు చెప్పారు. యూనివర్సిటీకి 60 ఏళ్లపాటు ఎకరం ఒక రూపాయి లీజుతో భూములిచ్చా మన్నారు. దీని నిర్మాణానికి ఆయుష్ సంస్థ రూ.750 కోట్లుపైగా వ్యయం చేయనుందని వివరించారు. అమరావతి క్వాంటం వ్యాలీలో కంప్యూటింగ్ సెంటర్ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.103.96 కోట్ల కేటాయింపునకు ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. సదరన్ హోటళ్లకు సంబంధించి రెండెకరాలు, ఓంసాయి అసోసియేట్స్‌కు నాలుగెకరాల భూములు కేటాయిం చామని, అక్కడ భూ సమస్య తలెత్తడంతో వారికి ఇతర ప్రాంతాల్లో భూ కేటాయింపులు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

సిఆర్‌డిఎ కార్యాలయానికి కమలేష్ పటేల్

శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షులు కమలేష్ డిపటేల్ సోమవారం సాయంత్రం సిఆర్‌డిఎ కార్యాలయానికి చేరుకున్నారు. ఆయనకు మంత్రి నారాయణ, కమిషనరు కన్నబాబు, అదనపు కమిషనరు భార్గవతేజ స్వాగతం పలికారు. అమరావతి నిర్మాణానికి సంబంధించిన పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ చూపించారు. అమరావతిలో జీవ వైవిధ్యం, పర్యావరణ కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం తన ఆశ్రమానికి రావాల్సిందిగా మంత్రి నారాయణ, కమిషనరును కమలేష్ పటేల్ కోరారు.

సిబ్బంది కొరతతో సరకు రవాణాకు అంతరాయం

- లోక్‌సభకు రైల్వే స్టాండింగ్ కమిటీ నివేదిక

న్యూఢిల్లీ : ఆధునికమైన సరకు రవాణా కారిడార్లను నిర్మించాలనే లక్ష్యాన్ని చేరుకోవాలంటే సిబ్బందిని తక్షణమే నియమించుకోవాలని రైల్వేలపై ఏర్పాటు చేసిన స్టాండింగ్ కమిటీ సూచించింది. కమిటీ తన ఆరో నివేదికను ఇటీవల లోక్‌సభకు సమర్పించింది. సరకు రవాణాలో ఎదురవుతున్న సవాళ్లు, వాటిని అధిగమించడానికి చేపట్టాల్సిన చర్యలను కమిటీ పరిశీలించింది. రైళ్లను నడపడంలో డెడికేటెడ్ ఫ్రయిట్ కారిడార్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డిఎఫ్‌సిసిఐఎల్) ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య సిబ్బంది కొరతేనని రైల్వే మంత్రిత్వ శాఖ కూడా గతంలో అంగీకరించడం గమనార్హం.

భర్తీ కాని పోస్టులు

స్టాండింగ్ కమిటీకి రైల్వే శాఖ అందించిన సమాచారం ప్రకారం జూన్ 1వ తేదీ నాటికి 1,42,814 లోకో పైలట్ పోస్టులు మంజూరు కాగా 1,07,928 మంది మాత్రమే పనిచేస్తున్నారు. అదే విధంగా గూడ్స్ రైలు మేనేజర్ (గార్డు) పోస్టులు 22,082 మంజూరు అయితే 12,345 పోస్టులు మాత్రమే భర్తీ అయ్యాయి. స్టేషన్ మాస్టర్లు, స్టేషన్ సూపరింటెండెంట్లు సహా అన్ని కేటగిరీలలో 2,06,495 పోస్టులు మంజూరు కాగా 1,59,219 మంది మాత్రమే పనిచేస్తున్నారు.

కమిటీ ఏం చెప్పిందంటే...

రైళ్ల రాకపోకల్లో ఆలస్యాన్ని తగ్గించాలంటే సిబ్బంది కొరత సమస్యను తక్షణమే పరిష్కరించాలని, ఎలాంటి అంతరాయాలు లేకుండా సరకు రవాణా జరిగేలా చూడాలని స్టాండింగ్ కమిటీ సూచించింది. రైల్వేల ఆదాయంలో 65 శాతం సరకు రవాణా ద్వారానే సమకూరుతోందని కమిటీ గుర్తించింది. మిగిలిన 35 శాతం ఆదాయం ప్రయాణికులు, పార్సిల్ సర్వీసుల నుంచి లభిస్తోంది. రవాణా ఛార్జీలను ఏటా సమగ్రంగా సమీక్షించాలని మంత్రిత్వ శాఖను కమిటీ కోరింది. ఛార్జీలు కాకుండా వస్తున్న ఆదాయాన్ని పెంచుకోవాలని, అందుకోసం రైల్వే బోగీలు, వ్యాగన్లపై వ్యాపార ప్రకటనలు ఇవ్వాలని తెలిపింది.

కార్పొరేట్ కానుకలన్నీ బిజెపికే!

(మొదటిపేజి తరువాయి)

ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ ట్రస్ట్‌కు రూ.40 కోట్లు విరాళంగా ఇచ్చింది. ఇండిగో ఉమ్మడి డైరెక్టర్లకు సంబంధించిన అశోక్ లేలాండ్, అపోలో టైర్స్ కూడా ట్రస్ట్‌కు రూ.150 కోట్లు విరాళంగా ఇచ్చాయి. అశోక్ లేలాండ్ హిందూజా గ్రూపులో భాగం. ఈ గ్రూప్ సంస్థ కలిసి ప్రూడెంట్‌కు రూ.177.5 కోట్లు విరాళంగా ఇచ్చింది. ఇతర ప్రధాన దాతల్లో ఒపి జిందాల్ గ్రూపులోని నవీన్ జిందాల్ వర్గానికి సంబంధించిన సంస్థలు ఉన్నాయి. ఈ సంస్థలు ట్రస్ట్‌కు రూ. 107 కోట్లు విరాళంగా ఇచ్చాయి. డిఎల్‌ఎఫ్ గ్రూప్ రూ.100 కోట్లు, టోరెంట్ ఫార్మాస్యూటికల్స్ రూ. 98.5 కోట్లు విరాళంగా ఇచ్చాయి. భారతీ ఎయిర్‌టెల్, అరబిందో ఫార్మా తదితర సంస్థలు కూడా కోట్ల రూపాయల్లో విరాళాలు ఇచ్చాయి.

రెండోది టాటా గ్రూప్ నియంత్రణలోని ప్రోగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్ట్. ఇది మోడీ ప్రభుత్వం నుంచి లాభదాయకమైన సబ్సిడీలతో సెమీకండక్టర్ ప్రాజెక్టులను పొందిన వారాల తరువాత బిజెపికి పెద్ద మొత్తంలో విరాళాలు అందజేసింది. ఎలక్టోరల్ ట్రస్టులలో మూడో అతిపెద్ద విరాళం ఇచ్చేది ఎబి జనరల్ ట్రస్ట్. ఇది ఆదిత్య బిర్లా గ్రూప్ నియంత్రణలో ఉంది. నాలుగో అతిపెద్ద విరాళం ఇచ్చే న్యూ డెమొక్రటిక్ ఎలక్టోరల్ ట్రస్ట్.. మహీంద్రా గ్రూప్ ఆధీనంలో ఉంది. ఐదో అతిపెద్ద విరాళం ఇచ్చే ట్రయంఫ్ ఎలక్టోరల్ ట్రస్ట్ సిజి పవర్ అండ్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ లిమిటెడ్ నియంత్రణలో ఉంది.

సీరం ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ ఇండియా సుమారు రూ.వంద కోట్లు విరాళం ఇచ్చింది. రుంగ్తా సన్స్ ప్రైవేటు లిమిటెడ్ రూ. 95 కోట్లు, బజాజ్ గ్రూపు కంపెనీలు రూ.74 కోట్లు, వేదాంత రూ.67 కోట్లు, మాక్రోటెక్ డెవలపర్స్ (ఇప్పుడు లోధా డెవలపర్స్ అని పేరు మార్చబడింది) రూ.65 కోట్లు, డెరైవ్ ఇన్వెస్ట్‌మెంట్స్ సుమారు రూ.53 కోట్లు, మోడరన్ రోడ్ మేకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.52 కోట్లు, లోటస్ హోమ్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ రూ.51 కోట్లు, సఫల్ గోయల్ రియాల్టీ ఎల్‌ఎల్‌పి రూ.45 కోట్లు, ఐటీసీ లిమిటెడ్ రూ.39 కోట్లు, గ్లోబల్ ఐవి వెంచర్స్ ఎల్‌ఎల్‌పి రూ.35 కోట్లు విరాళంగా ఇచ్చాయి. హీరో ఎంటర్‌ప్రైజెస్ పార్టనర్ వెంచర్స్, మ్యాన్‌కైండ్ ఫార్మా లిమిటెడ్, సురేశ్ అమృతలాల్ కోటక్ ఒక్కొక్కటి రూ.30 కోట్ల చొప్పున విరాళాలు ఇచ్చాయి. దిలీప్ బిల్డ్‌ఐకాన్ గ్రూపు రూ.29 కోట్లు, హిందుస్తాన్ జింక్ ప్రయివేట్ లిమిటెడ్ రూ.27 కోట్లు, మలబార్ గోల్డ్ రూ.10 కోట్లు, కళ్యాణ్ జ్యూయలర్స్ రూ.15.1 కోట్లు, వేవ్ ఇండస్ట్రీస్ రూ.5.25 కోట్లు, జిరోదా ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ రూ.1.5 కోట్లు విరాళం అందజేశాయి. బిజెపి నేతలు కూడా ఆ పార్టీకి విరాళాలు అందజేశారు. అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ రూ.3 లక్షలు, మంత్రి పీయూష్ హజారి రూ.2.75 లక్షలు, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రూ.లక్ష, ఒడిశా సీఎం మోహన్ చరన్ మాంజీ రూ.5 లక్షలు, ఇండోర్ మేయర్ భార్గవ రూ.లక్ష, ఆకాశ్ విజయ వర్గియా రూ.లక్ష విరాళాలు అందజేశారు.

కాంగ్రెస్‌కు 43 శాతం తగ్గిన విరాళాలు

బిజెపికి భారీగా విరాళాలు పెరగగా, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి మాత్రం భారీగా విరాళాలు తగ్గాయి. ఆ పార్టీకి రూ.522.13 కోట్లు మాత్రమే విరాళాల రూపంలో వచ్చాయి. 2023-24లో ఆ పార్టీకి రూ.1,129 కోట్లు విరాళాలు అందాయి. గతేడాది కంటే 43 శాతం తక్కువగా విరాళాలు అందాయి. పశ్చిమ బెంగాల్‌లోని అధికార తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) పార్టీకి విరాళాలు గతేడాది రూ.618.8 కోట్ల నుంచి రూ.184.08 కోట్లకు తగ్గాయి. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కు గతేడాది రూ.22.1 కోట్ల విరాళాలు రాగా, ఈసారి రూ.39.2 కోట్లకు పెరిగాయి. ఒడిశాలో అధికారాన్ని కోల్పోయి ప్రధాన ప్రతిపక్షంగా మారిన బిజు జనతాదళ్ (బిజెడి)కి ఈ ఏడాది రూ.60 కోట్లు మాత్రమే విరాళాలు వచ్చాయి. గత ఆర్థిక సంవత్సరంలో రూ.246 కోట్లు వచ్చాయి. తమిళనాడులోని అధికార డిఎంకె రూ.365 కోట్ల విరాళాలు పొందింది. బీహార్ సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జెడి (యు) రూ.18 కోట్లు, ఎల్‌జెపి రూ.11 కోట్లు, శిరోమణి అకాలీదళ్ (ఎస్ఎడి) రూ.4 కోట్లు, ఎస్‌పి రూ.93 లక్షలు, ఎంఎన్‌ఎస్ రూ.90.87 లక్షల విరాళాలు పొందాయి.

తెలుగు రాష్ట్రాల్లో పార్టీల విరాళాలు ఇలా

తెలుగు రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలకు అందిన విరాళాల్లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌కు రూ.140 కోట్లు అందాయి. ఆ తర్వాతి స్థానంలో తెలుగుదేశం పార్టీ రూ.85.2 కోట్ల విరాళాలను అందుకుంది. ఫీజులు, చందాల ద్వారా రూ.102 కోట్లు సేకరించింది. ఇక జనసేనకు రూ.25 కోట్లు వచ్చాయి. తెలంగాణలోని ప్రధాన ప్రతిపక్షం భారత రాష్ట్ర సమితి (బిఆర్‌ఎస్)కి రూ.15.09 కోట్లు వచ్చాయి. ఇదే పార్టీకి గతేడాది రూ.580 కోట్లు వచ్చాయి.

ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు కొట్టివేసిన తరువాత 2024-25 ఆర్థిక సంవత్సరం ఎన్నికల బాండ్లు లేకుండా రాజకీయ పార్టీలకు విరాళాలు అందాయి. ఎన్నికల బాండ్ పథకం కింద, రాజకీయ పార్టీలు గత కొన్ని సంవత్సరాలుగా రూ.16,000 కోట్లకుపైగా అనామక విరాళాలను అందుకున్నాయి. ఇందులో బిజెపికి అత్యధిక వాటా లభించింది. 2018లో ప్రవేశపెట్టిన ఎలక్టోరల్ బాండ్ల పథకంలో.. వ్యక్తులు, కార్పొరేట్లు తమ గుర్తింపును బహిరంగంగా వెల్లడించకుండానే రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వడానికి అనుమతించారు. 2024 ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు ఈ పథకాన్ని కొట్టివేసింది. ఆ తరువాత రాజకీయ పార్టీలు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా కాకుండా విరాళాలు పొందాయి.

ఆరేళ్లలో బిజెపి పొందిన విరాళాలు

సంవత్సరం	విరాళాలు (కోట్లల్లో)
2019-20	రూ.3,427
2020-21	రూ.578
2021-22	రూ.1,775
2022-23	రూ.2,120
2023-24	రూ.3,967
2024-25	రూ.6,088
మొత్తం	రూ.17,955

నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌కు నోటీసులు జారీ

న్యూఢిల్లీ : నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి పిటిషన్‌పై సీనియర్ కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలకు ఢిల్లీహైకోర్టు సోమవారం నోటీసులిచ్చింది. ట్రయల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ ఇడి దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రతిస్పందన తెలపాల్సిందిగా వారిని ఆదేశించింది. ఈ మేరకు డిసెంబరు 16నాటి ట్రయల్ కోర్టు ఆదేశాలపై స్టే విధించాలన్న ఇడి దరఖాస్తుపై, అలాగే ప్రధాన పిటిషన్‌పై జస్టిస్ రవీందర్ దుడేజా వారికి నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో ఇడి ఫిర్యాదును పరిగణనలోకి తీసుకోవడం చట్టప్రకారం కుదరదని, ఈ ఫిర్యాదు ఎఫ్ఐఆర్‌లో కనిపించడం లేదని ట్రయల్ కోర్టు పేర్కొంది. దీనిపై తదుపరి విచారణను 2026 మార్చి 12కి వాయిదా వేసింది. పిఎంఎల్ఎ షెడ్యూల్‌లో పేర్కొన్న నేరానికి ఎఫ్ఐఆర్ లేనందున ఆ ఫిర్యాదుపై దర్యాప్తు, ప్రాసిక్యూషన్‌లు విచారణకు అర్హత లేదని ట్రయల్ కోర్టు పేర్కొంది. ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న అంశంపై కాకుండా ప్రైవేటు ఫిర్యాదుపై ఇడి ఈ దర్యాప్తు చేపట్టిందని విమర్శించింది. బిజెపి నేత సుబ్రమణ్య స్వామి ఈ ఫిర్యాదు చేసారు. అయితే 2014లోనే సమన్లు జారీ చేసినా సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ట్రయల్‌కోర్టు తెలిపింది.

దిక్కుతోచని స్థితిలో హెచ్-1బి వీసాదారులు

- వెట్టింగ్‌తో ఇబ్బందులు
- భారత్‌లో చిక్కుకుపోయిన వందలాది మంది

న్యూఢిల్లీ : అమెరికన్ వర్క్ పర్మిట్లను పునరుద్ధరణ కోసం అమెరికా నుండి భారత్‌కు వచ్చిన ఇండియన్ హెచ్-1బి వీసా దారులు ఇక్కడ చిక్కుకుపోయారు. అమెరికా కాన్సులర్ కార్యాలయాలు వారి అప్పాయింట్‌మెంట్‌లను అర్థాంతరంగా రీ షెడ్యూల్ చేయడంతో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది... డిసెంబరు 15నుండి 26 మధ్య అప్పాయింట్‌మెంట్లు రద్దయ్యాయి. అయితే ఇది అమెరికాలో క్రిస్మస్ పండుగ సీజన్. ట్రంప్ ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ కారణంగా వీసా ఇంటర్వ్యూలన్నీ ఆలస్యమవుతున్నాయని విదేశాంగ శాఖ తెలియచేసింది. వీసాలకు దరఖాస్తులు చేసుకున్న వారెవరూ కూడా అమెరికా జాతీయభద్రతకు లేదా ప్రజలకు ఎలాంటి ముప్పు కలిగించరని నమ్మకం కలిగేలా స్క్రూటినీ చేస్తున్నారని పేర్కొంది. ఇందుకు సంబంధించి తమ వద్ద చెరో డజనుకు పైగా కేసులు వున్నాయని భారత్‌లో ఇమ్మిగ్రేషన్ అటార్నీ వీణా విజయ్ అనంత్, అట్లాంటాలో ఇమ్మిగ్రేషన్ లా ప్రాక్టీస్ చేస్తున్న చార్లిస్ కుక్‌లు తెలిపారు. ఇంత గందరగోళం గతంలో ఎన్నడూ చూడలేదని దీనికి ఏదైనా పరిష్కారం సత్వరంగా వుందా అనేది కూడా తెలియడం లేదని వీణా విజయ్ వ్యాఖ్యానించారు. భారత్‌లో చిక్కుండిపోయిన తమ ఉద్యోగుల కోసం కంపెనీలు ఎంతకాలం వేచి వుంటాయని వారు ప్రశ్నిస్తున్నారు. అమెరికా పౌరసత్వ, ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యుఎస్‌సిఐఎస్) నివేదిక ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 71శాతంమంది భారతీయులే వీసాలు పొందారు. అయితే భారత ప్రభుత్వం అమెరికా వీసా కష్టాలను పట్టించుకోకుండా అనేక దేశాలతో ఎఫ్‌టిఎ ఒప్పందాలకు ప్రాధాన్యతనివ్వడం గమనార్హం..

ఇండోనేషియాలో ఘోరం

- బస్సు ప్రమాదంలో 16 మంది మృతి

జకార్తా : ఇండోనేషియాలో దారుణం చోటుచేసుకున్నది. జావాలో జరిగిన బస్సు ప్రమాదంలో 16 మంది మృతి చెందారు. అక్కడి అధికారులు ఈ విషయాన్ని తెలిపారు. ఈ ఘటన ఆదివారం అర్ధరాత్రి జరిగింది. ఇండోనేషియా రాజధాని జకార్తా నుంచి పురాతన రాజ నగరమైన యోగ్య కర్తకు 34 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు.. సెంట్రల్ జావాలోని సెమరాంగ్ నగరంలోని క్ర్యాప్యాక్ టోల్ వే వద్ద వంపు తిరిగిన ఎగ్జిట్ ర్యాంప్‌లోకి ప్రవేశిస్తుండగా అదుపుతప్పి బోల్తా పడింది. ఈ విషయాన్ని ఇండోనేషియా రెస్క్యూ ఏజెన్సీ చీఫ్ బుడియోనో సోమవారం వెల్లడించారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ప్రయాణికుల్ని బస్సు లోపలి నుంచి బయటకు తీసే ప్రయత్నం చేశారు.. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే పోలీసులు, రెస్క్యూ టీమ్‌లు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు. పది మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందరు. వీరి మృతదేహాలను పోలీసులు గుర్తించారని, తక్షణ సాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

బిజెపి పేదలకు వ్యతిరేకం

- లక్షల్లో ఉపాధి కార్డుల తొలగింపు : అఖిలేష్ యాదవ్

లక్నో : బిజెపి పాలనలో ద్వేషం పెరుగుపోతుందని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సోమవారం బిజెపిని విమర్శించారు. ఈమేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'బిజెపి పాలనలో ద్వేషం, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, అవినీతి అదుపు లేకుండా పెరుగుతున్నాయి. మిగతావన్నీ తగ్గుతున్నాయన్నారు. నిధులు కోత విధిస్తే ఎంజిఎన్ఆర్ఇజిఎ ఎలా మనుగడ సాగిస్తుందని ఆయన ప్రశ్నించారు. మరోవైపు ఉపాధి కార్డులను దేశవ్యాప్తంగా తొలగిస్తుందని, కొత్త చట్టం ద్వారా అదనపు ఖర్చుల భారాన్ని రాష్ట్రాలపై మోపి కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపుకుందని విమర్శించారు.. సూటిగా చెప్పాలంటే బిజెపి పేదలకు వ్యతిరేకమని ఆయన ఎక్స్ పోస్టులో పెర్కొన్నారు. ఎంజిఎన్ఆర్ఇజిఎ పథకం కింద ఆరు రాష్ట్రాల్లో లక్షల సంఖ్యలో ఉపాధి కార్డుల్ని తొలగించినట్లు అఖిలేష్ యాదవ్ లెక్కలతో సహా తెలిపారు. బీహార్‌లో 1.04 కోట్లు, ఉత్తరప్రదేశ్ లో 09.4 లక్షలు, ఒడిశాలో 41.6 లక్షలు, మధ్యప్రదేశ్‌లో 32.7 లక్షలు, పశ్చిమబెంగాల్ 24.2 లక్షలు, రాజస్థాన్‌లో 10.5 లక్షల ఉపాధి కార్డులను తొలగించినట్లు అఖిలేష్ యాదవ్ వివరించారు.

జీలుగుమిల్లిలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

మన్యం బంద్ విజయవంతం

(మొదటిపేజి తరువాయి)

ఎన్నికల్లో చం ద్రబాబు ఇచ్చిన ప్రత్యేక జిల్లా హామీని సంపూర్ణం గా అమలు చేయాలని డిమాం డ్ చేశారు. నిర్వా సితుల సమస్యలు పరిష్కారం కావాలన్నా, ఈ ప్రాంతం అభివృద్ధి కావాలన్నా రంపచోడవరం, పోలవరం నియోజకవర్గాలతో జిల్లా ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. కుక్కునూరులో రామాలయం నుండి ప్రధాన సెంటర్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన సెంటర్లో రెండు గంటలపాటు రాస్తారోకో చేశారు. జీలుగుమిల్లిలో జెఎసి, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో జగదాంబ సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ నిర్వాసితులు, ఆదివాసీలు, ఈ ప్రాంత అభివృద్ధి చెందాలంటే పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గంలోని మండలాలను కలపాల్సిన అవసరం ఉందని తెలిపారు. చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే మరింత ఉధృతంగా ఉద్యమాలు సాగిస్తామన్నారు. టి.నర్సాపురం మండలంలోని 18 గిరిజన గ్రామాలను పోలవరం జిల్లాలో కలపాలని కోరుతూ ఆయా గ్రామాల గిరిజనులు ఆందోళన నిర్వహించారు.

పల్నాడులో జంట హత్యలు

(మొదటిపేజి తరువాయి)

భావించి సోదరులిద్దరినీ ప్రత్యర్థులు హత్య చేశారని శ్రీరామ్మూర్తి బంధువులు ఆరోపిస్తున్నారు. మృతుల తండ్రి కొత్త శ్రీనివాసరావు మాట్లాడుతూ నరేష్‌తో తన పిల్లలు సన్నిహితంగా కలిసే తిరిగేవారని, హత్య ఎందుకు చేశారో తనకు తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల బంధువు యాగంటి ప్రసాద్ మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజకీయ ఆధిపత్యం కోసం పథకం ప్రకారం ఈ హత్యలు జరిగి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. శ్రీరామ్మూర్తికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. హనుమంతు అవివాహితుడు. మృతుల తండ్రి ఫిర్యాదు మేరకు కారంపూడి సిఐ టి.శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో పంచనామా అనంతరం మృతదేహాలను కుటుంబీకులకు అప్పగించారు. హంతకులను పట్టుకొని కఠినంగా శిక్షిస్తామని సిఐ చెప్పారు. కాగా, గతంలో కూడా పల్నాడు జిల్లాలో జంట హత్యలు జరిగాయి.

1970 మే 31వ తేదీన కలకత్తాలోని బ్రిగేడ్ పెరేడ్‌మైదానంలో లక్షలాది మంది కార్మికులతో జరిగిన సిఐటియు బహిరంగ సభ. (ఇన్‌సెట్‌లో) ప్రసంగిస్తున్న బి.టి. రణదివే

లేబర్ కోడ్‌లు

ప్రచారం

- లేబర్ కోడ్‌ల వల్ల స్థిరమైన ఉపాధి
- కార్మికులందరికి సమాన అవకాశాలు

వాస్తవాలు

- పర్మినెంట్ ఉద్యోగాలు ఉండవు.
- తాత్కాలిక ఉద్యోగాలనే శాశ్వతమని చెబుతున్నారు.
- సీనియారిటీ ప్రయోజనాలు ఉండవు
- ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందోనన్న భయం కార్మికుల మెడపై కత్తిలా వేలాడుతూనే ఉంటుంది.

కోడ్‌ల గుట్టు

పెట్టుబడి పట్టు
పాలకుల
కాషాయ కనికట్టు
మాటల మభ్యపెట్టు
కార్మికుల పనిపట్టు
లేబర్‌కోడ్‌ల గుట్టు
కార్పొరేట్ కమలమా!

పుట్టుకతో వచ్చిన బుద్ధులు

కార్మికులకు
మేలైతే..
కార్పొరేట్లు హర్షమెట్లు
ప్రకటించు?
పుట్టుకతో
వచ్చిన బుద్ధులు
మధ్యలో పోవునా!
కార్పొరేట్ కమలమా!

సిఐటియు ఆవిర్భావం

సమస్యల పరిష్కారం కోసం కార్మికులు, ఉద్యోగులు చేసిన పోరాటాల ఫలితంగా ఆనాటి ఎఐటియుసి బలపడింది. 1957లో ఎర్నాకుళంలో జరిగిన రజతోత్సవ మహాసభకు ప్రతినిధుల సంఖ్య భారీగా పెరిగింది. అదే సమయంలో అంతర్జాతీయంగానూ, జాతీయంగానూ కమ్యూనిస్టు ఉద్యమంలో పొడచూపిన రివిజనిస్టు ధోరణులు ప్రభావం చూపాయి. 'ప్రభుత్వంతో సహకరిస్తూనే కార్మికవర్గ ప్రయోజనాలను పరిరక్షించుకోవాలంటూ' చేసిన (టూ పిల్లర్ పాలసీ) విధాన ప్రకటన వివాదాస్పదమైంది. పాలకవర్గంతో రాజీ పడుతున్నారంటూ కార్మికోద్యమంలోని విప్లవ శక్తులు విమర్శించాయి. ఆచరణలో సైతం అదే నిజమైంది. తెలుగు రాష్ట్రాల్లోని సింగరేణితో పాటు కార్మికవర్గ పోరాటాలు జరుగుతున్న అనేకచోట్ల కార్మిక వర్గానికి ద్రోహం చేసేదిగా ఉన్న నాటి ఎఐటియుసి వైఖరి నగ్నంగా బట్టబయలైంది. దీంతో ఆ సంఘంలో కొనసాగడం విప్లవశక్తులకు అసాధ్యంగా మారింది. కార్మిక వర్గ ప్రయోజనాల పరిరక్షణ కోసం మరో కేంద్ర కార్మికసంఘ ఆవిర్భావం అనివార్యమైంది. అదే...సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) ఆవిర్భావానికి దారి తీసింది!

పాలకవర్గంతో అనాటి ఎఐటియుసి అమలు చేస్తున్న సామరస్య పంథాతో విసిగిపోయిన కొందరు 1970 ఏప్రిల్ 9,10 తేదీలలో గోవాలో ఒక సదస్సును ఏర్పాటు చేశారు. భారత కార్మికవర్గానికి నిజమైన పోరాట పంథాను అవలంబించే ఒక నూతన కేంద్ర కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఈ సదస్సులో నిర్ణయించారు. ఆ మేరకు జ్యోతిబసు ఛైర్మన్‌గా, మనోరంజన్‌రాయ్ ప్రధాన కార్యదర్శిగా ఒక ఆహ్వానసంఘం ఏర్పాటు చేశారు. 1970 మే 28-30 తేదీలలో కలకత్తాలో మహాసభ నిర్వహించారు. ఈ సభలో కార్మిక నేత జ్యోతిబసు స్వాగతోపన్యాసం చేశారు. 'దేశంలో ఇప్పటికే ట్రేడ్ యూనియన్లుండగా మరొక కేంద్ర ట్రేడ్ యూనియన్‌ను ఏర్పాటు చేయడం కార్మికవర్గాన్ని చీల్చే చర్యగా కన్పడవచ్చు. కాని, ఇందుకు భిన్నంగా దేశంలోని మిలిటెంట్ కార్మికవర్గాన్ని సమీకరించడానికి ఒక నూతన ట్రేడ్ యూనియన్ స్థాపన చారిత్రక అవసరమైంది. ఎ.ఐ.టి.యు.సి.ని మనమందరం అనేక కష్టనష్టాలను భరించి ఒక మహోన్నత సంస్థగా తీర్చిదిద్దడానికి కృషి చేశాం. అనేక మంది మన సాధారణ కామ్రేడ్స్ అసమాన త్యాగాలు చేశారు. అలాంటి త్యాగ సాంప్రదాయాలు గల్గిన ఎ.ఐ.టి.యు.సి. పెట్టుబడిదార్లకు పాదాక్రాంతమయింది. అంతేగాక నిర్ణయాత్మక పోరాటాలు సాగించే సమరశీల కార్మిక వర్గానికి మితవాద నాయకత్వం గుదిబండగా తయారైంది. మిలిటెంట్ కార్మికవర్గ పోరాటాలకు గాని, పాలక వర్గాలకు వ్యతిరేకంగా రాజకీయ పోరాటం సాగించడానికి గాని వీరు కార్మికవర్గాన్ని సమాయత్తం చేయలేరు. ట్రేడ్ యూనియన్ నాయకత్వం ఒకసారి ఈ కర్తవ్యాన్ని విడనాడినట్లయితే బూర్జువావర్గానికి తోకగా తయారయ్యే దుస్థితికి దిగజారడం అనివార్యం. ఈ పరిస్థితులలో మిలిటెంట్ ఆర్థిక పోరాటాలలో కార్మికవర్గానికి నాయకత్వం వహించడంతో బాటు, అదే సమయంలో వారిని రాజకీయంగా చైతన్యవంతులను చేసి, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు దేశవ్యాప్తంగా వారి మద్దతును సమీకరించడానికి, అధికారం హస్తగతం చేసుకొనేందుకు వారిని సమాయత్తం చేయడం కోసం, విప్లవ సిద్ధాంతాలకు కట్టుబడే నిజమైన ప్రజాతంత్ర ట్రేడ్ యూనియన్‌ను స్థాపించవలసిన అగత్యం ఏర్పడింది" అని జ్యోతిబసు తన ఉపన్యాసాన్ని ముగించారు.


కా॥ బి.టి. రణదివే
తొలి అధ్యక్షులు

కా॥ పి. రామ్మూర్తి
తొలి ప్రధాన కార్యదర్శి

పి. రామమూర్తి సమర్పించిన ప్రధాన నివేదికలో 'కార్మికవర్గ ఐక్యతా సాధనకు పోరాటం సాగించడం కోసం అఖిల భారత స్థాయిలో ట్రేడ్ యూనియన్ కేంద్రాన్ని స్థాపించవలసి వచ్చింది' అని పేర్కొన్నారు. 'ట్రేడ్ యూనియన్ ఉద్యమ ఐక్యతా సాధనకు పునాది స్థాయిలో మరింత శక్తివంతంగా పోరాటం కొనసాగించాలి' అని వివరించారు.

ఈ సమావేశంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అర్హతల కమిటీ తరపున యం.కె. పాంధే ఇచ్చిన రిపోర్టు ప్రకారం 8,04,637 మంది సభ్యులతో కూడిన 1,759 యూనియన్ల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ మహాసభకు 4,264 మంది ప్రతినిధులుగా, 1134 మంది పరిశీలకులుగా హాజరయ్యారు. సోదర కార్మిక సంఘాల నుండి 116 మంది ఈ మహాసభకు హాజరయ్యారు. అంటే ఈ సమావేశానికి ప్రతినిధులు, పరిశీలకులతో సహా మొత్తం 5514 మంది హాజరయ్యారు. ఈ సమావేశంలో జరిగిన చర్చల సారాంశాన్ని బి.టి. రణదివే వివరించారు. జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు, దేశంలో ఒక మిలిటెంట్ ట్రేడ్ యూనియన్ కేంద్రం ఆవిర్భవించాల్సిన ఆవశ్యకతను ఆయన విశ్లేషించారు. 'కార్మికవర్గం అధికారాన్ని హస్తగతం చేసుకొనడానికి చైతన్యవంతంగా పోరాడనంత కాలం సోషలిజం, దోపిడీ రహిత సమాజం అనేవి మాటల్లోనే మిగిలిపోతాయనేది ట్రేడ్ యూనియన్లు మరచిపోకూడదు.' అని ఆయన చెప్పారు. రైతాంగంతో భుజం భుజం కలిపి ప్రజాతంత్ర పోరాటంలో చొరవ తీసుకొని పాల్గొనడానికి, వ్యవసాయక విప్లవ కోసం జరిగే పోరాటాలకు మద్దతు నివ్వడానికి, ప్రజాతంత్ర శక్తులన్నింటినీ ఏకం చేయడానికి కార్మికవర్గం తన శక్తినంతటిని వినియోగించాలి' అని రణదివే చెప్పారు. 1970 మే 31వ తేదీన బి.టి. రణదివే అధ్యక్షతన కలకత్తాలోని బ్రిగేడ్ పెరేడ్ మైదానంలో బ్రహ్మాండమైన బహిరంగ సభ జరిగింది. ఈ బహిరంగ సభకు సుమారు 10 లక్షల మంది కార్మికులు, సామాన్య ప్రజానీకం విచ్చేశారు. ఈ సభలోనే సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సి.ఐ.టి.యు) ఆవిర్భావాన్ని ప్రకటించారు. బి.టి.రణదివే అధ్యక్షులుగానూ, రామమూర్తి ప్రధాన కార్యదర్శిగాను ఎన్నికయ్యారు. సిఐటియు ఆవిర్భావం కార్మికవర్గ ఉద్యమంలో గణనీయమైన మార్పు తెచ్చింది.

రైస్‌మిల్లు కార్మికుల పోరాటాలు



రైస్ మిల్లుల్లో పనిచేసే కార్మికుల పరిస్థితులు 1930వ దశకంలో అత్యంత ఘోరంగా ఉండేవి. ఫ్యాక్టరీ నిబంధనలు అసలు అమలయ్యేవి కావు. పనిగంటలు నిర్ణీత సమయంలో ఉండేవి కావు. మహిళలకు కూడా రాత్రి పూట డ్యూటీలు వేసేవారు. రాత్రి డ్యూటీకి ప్రత్యేక అలవెన్సులిస్తున్నట్లు లెక్కల్లో చూపేవారు కానీ, ఆచరణలో ఇచ్చే వారు కారు. పైగా బస్తాల్లో తరుగు వచ్చిందని చెప్పి కార్మికులకు ఇచ్చే అరకొర మొత్తంలోనే కోత పెట్టేవారు. గుమస్తాల జీతాల కోసం కూడా కార్మికుల ఇచ్చే మొత్తంలోంచే తలా కొంత వసూళ్లు చేసే వారు. లాభాలు లేవంటూ ఏళ్ల తరబడి కొనసాగిన ఈ నిర్బంధ దోపిడిపై రైసు మిల్లు కార్మికుల్లో పెద్ద ఎత్తున అసంతృప్తి ఉండేది. పంటి బిగువునా దానిని భరించేవారు. వివిధ రంగాల్లో వ్యక్తమవుతున్న చైతన్యం ఇక్కడ కూడా ప్రభావం చూపింది.మిల్లు కార్మికులు సంఘాలు పెట్టారు. రాష్ట్రంలో అనేకచోట్ల దోపిడిని వ్యతిరేకించి ప్రశ్నించారు. 1938 డిసెంబర్‌లో గుడివాడలో రైస్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం ఏర్పాటైంది. ఆదివారం సెలవు ఇవ్వాలని కోరింది. అప్పట్లో గుడివాడలో 10 మిల్లులు ఉండేవి. మొత్తం 1000 మంది కార్మికులు పనిచేసేవారు. వీరికి రోజుకు 16 గంటల పని ఉండేది. వారానికి రెండు రోజులైనా కనీసం 20 గంటల పని ఉండేది. కూలీ మాత్రం మూడు లేదా నాలుగు అణాలు ఇచ్చేవారు. కార్మికులకు మిల్లులో ప్రమాదాలు జరిగినా ఎటువంటి పరిహారంఉండేది కాదు. ఈ అమానుష పరిస్థితులకు నిరసిస్తూ సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు ప్రారంభించారు. తెనాలిలో మిల్లు పనిలో ఒక కార్మికుడు గాయపడటంతో కార్మికులు బహిరంగ సభను నిర్వహించారు. 1938 జనవరి 30 వతేదిన ఈ సభ జరిగింది.

1939లో ఒక మిల్లులో ఇద్దరు కార్మికులను తొలగించడంతో మిగిలిన వారు సమ్మెకు దిగారు. మహిళా కార్మికులు కూడా పనులకు రాలేదు. మిల్లు తెరిపించడానికి యాజమాన్యం చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి. చివరకు కార్మికుల షరతులకు యాజమాన్యం లొంగివచ్చింది. తాడేపల్లిగూడెంలో 1938లో రైస్‌మిల్లు కార్మికుల సంఘం ఏర్పాటైంది. నవంబర్ నెలలోసమ్మె చేశారు. విశాఖ పట్నంలో 1939 జూన్ 13వ తేది 200 మంది మిల్లు కార్మికులు సమ్మె చేశారు. బస్తాలు మోయడానికి ఉపయోగించే హుక్‌పై యజమానులు ఆంక్షలు పెట్టడంతో ఇక్కడ సమ్మె అనివార్యమైంది. సమ్మెను విచ్ఛినం చేయడానికి ఇతర ప్రాంతాల నుండి పనివాళ్లను యజమానులు పిలిపించారు. అయినా ఫలితం లేకుండా పోయింది. మిల్లు కార్మికులకు ఇతర కార్మికులు మద్దతు తెలిపారు. దీంతో యజమానులు కార్మికుల డిమాండ్లకు అంగీకరించాల్సివచ్చింది.

వేడుకగా అరకు శ్రామిక ఉత్సవ్

- ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు

ప్రజాశక్తి- అరకులోయ రూరల్ (అల్లూరి సీతా రామరాజు జిల్లా), పరవాడ (అనకాపల్లి జిల్లా)

సిఐటియు అఖిల భారత మహాసభ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ గిరిజన మ్యూజియం సమీపంలో సోమవారం అరకు శ్రామిక ఉత్సవ్‌ను వేడుకగా నిర్వహించారు. చిన్నారుల నృత్యాలు, థింసా, కూచిపూడి, ఆట పాటలు ఆకట్టుకున్నాయి. గిరిజన సంస్కృతి, కార్మిక జీవనాన్ని ప్రతిబింబించే నృత్యాలు అందరి మన్ననలు పొందాయి.

అరకు శ్రామిక ఉత్సవాన్ని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, సిఐటియు జిల్లా కోశాధికారి పోతురాజు, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు చిట్టిబాబు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... విశాఖపట్నంలో ఈ నెల 31 నుంచి వచ్చే ఏడాది జనవరి నాలుగు వరకు జరిగే సిఐటియు అఖిల భారత మహాసభను విజయవంతం చేయాలని కోరారు. నృత్య ప్రదర్శనలిచ్చిన చిన్నారులకు సర్టిఫికెట్లు, బహుమతులను నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, గిరిజన సంఘం నాయకులు కె.రామారావు, బుజ్జిబాబు, మగ్గన్న, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు పి.జోషి తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి కళారూపకంలో చిన్నారులు

పరవాడలో ఆటో జాతా

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లంకెలపాలెం జంక్షన్, ఫార్మాసిటీ, తానాం, పరవాడ, ఎన్‌టిపిసి, సినిమా హాల్ జంక్షన్‌లో ఆటో జాతాతో ప్రచారం నిర్వహించారు. జాతాను లంకెలపాలెం జంక్షన్‌లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకరరావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ, కె.వెంకటరావు, ఎ.రాజా, కె.వెంకునాయుడు, కె.రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆధిక్యతపై భారత మహిళల చూపు

- నేడు శ్రీలంక మహిళలతో రెండో టి20
- రాత్రి 7.00గం॥ల నుంచి

విశాఖపట్నం: ఐసిసి మహిళల వన్డే ప్రపంచ కప్‌ను నెగ్గిన భారత మహిళలజట్టు తొలిసారి శ్రీలంకతో సిరీస్‌కు సిద్ధమైంది. ఐదు టి20ల సిరీస్ లో భాగంగా ఆదివారం శ్రీలంకతో జరిగిన తొలి టి20లో భారత మహిళలు సమిష్టిగా రాణించారు. తొలుత బౌలర్లు రాణించి శ్రీలంకను కేవలం 121 పరుగులకే పరిమితం చేయగా.. అనంతరం జెమీమా రోడ్రిగ్స్ అర్ధసెంచరీతో మెరిసింది. దీంతో లంక నిర్దేశించిన 122 పరుగుల లక్ష్యాన్ని భారతజట్టు కేవలం 14.4 ఓవర్లలో 2వికెట్లు మాత్రమే కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. తొలి టి20లో టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన లంక.. ఆద్యంతం తడబడింది. కెప్టెన్ చమరి ఆటపట్టు (15)ను క్రాంతి బౌల్డ్ చేయడంతో లంక కష్టాలు మొదలయ్యాయి. ఆ తర్వాత భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయగా.. ఫీల్డర్లూ రాణించడంతో లంక పరుగుల కోసం చెమటోడ్చాల్సి వచ్చింది. ఇన్నింగ్స్ ముందుకు సాగేకొద్దీ లంక కష్టాలు పెరిగాయి. చివరి ఓవర్లలోనూ స్కోరు వేగం పెరగలేదు. అనంతరం ఛేదనలో బంతికో పరుగు చొప్పున చేయాల్సిన భారత్.. ఆరంభంలోనే షెఫాలి (9) వికెట్ కోల్పోయినప్పటికీ, ఇబ్బంది పడలేదు. జెమీమా వచ్చీ రాగానే బ్యాటుకు పని చెప్పింది. అలవోకగా బౌండరీలు బాదింది. మంధాన (25)తో రెండో వికెట్‌కు 54 పరుగులు జోడించిన ఆమె.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ (15నాటౌట్)తో అభేద్యమైన మూడో వికెట్‌కు 55 పరుగులు జోడించి జట్టుకు తిరుగులేని విజయాన్నందించింది. దీంతో భారత్ 32 బంతులుండగానే మ్యాచ్‌ను ముగించింది. ఈ గెలుపుతో ఐదు టి20ల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యతలో నిలిచింది. తొలి రెండు టి20లో విశాఖపట్నంలోని ఎసిఎ-విడిసిఎ మైదానంలో జరగనుండగా.. మూడు, నాలుగు, ఐదు టి20లో తిరువనంతపురం వేదికగా జరగుతాయి.

జట్లు(అంచనా)...

భారత మహిళలజట్టు : హర్మన్‌ప్రీత్(కెప్టెన్), మంధాన, షెఫాలీ వర్మ, రోడ్రిగ్స్, రీచా ఘోష్(వికెట్ కీపర్), దీప్తి శర్మ, అమన్‌జ్యోత్ కౌర్, అరుంధతి రెడ్డి, వైష్ణవి శర్మ, క్రాంతి గౌడ్, శ్రీచరణి.

శ్రీలంక మహిళలజట్టు : ఆటపట్టు(కెప్టెన్), గుణరత్నే, పెరీరా, సమరవిక్రమ, నీలాక్షి డి-సిల్వ, కవిషా దిల్హారి, కౌశని సత్యంగణా(వికెట్ కీపర్), ఇనోకా రణవీర, మాధర, కావ్య కావింది, శశినీ గిమ్హా.

విజయ్ హజారే ట్రోఫీ బరిలో గిల్, అభిషేక్

ఛండీగఢ్: విజయ్ హజారే టోర్నీ టీమిండియా స్టార్ ఆటగాళ్లతో కళకళలాడనుంది. ఇప్పటికే ఢిల్లీ తరపున విరాట్ కోహ్లి, ముంబయి తరపున రోహిత్ శర్మ బరిలో దిగుతుండగా.. తాజాగా పంజాబ్ జట్టు ప్రకటించిన 18 మంది ఆటగాళ్ల జాబితాలో శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, అర్ష్‌దీప్ సింగ్ చోటు దక్కించుకున్నారు. పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ సోమవారం ప్రకటించిన జట్టులో వీరికి చోటు లభించింది. వికెట్ కీపర్, బ్యాటర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్‌తో పాటు ఆల్‌రౌండర్లు నమన్ ధీర్, అన్మోల్‌ప్రీత్ సింగ్, రమణ్‌దీప్ సింగ్, సన్వీర్ సింగ్‌ను ఎంపిక చేశారు. అయితే, కెప్టెన్ ఎవరనేది మాత్రం వెల్లడించలేదు. పంజాబ్ తమ ఏడు లీగ్ దశ మ్యాచ్‌లను జైపూర్‌లో ఆడనుంది. ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, సిక్కిం, గోవా, ముంబయితో తలపడనుంది. ఈ మ్యాచ్‌లు జనవరి 8న ముగుస్తాయి. జనవరి 11 నుంచి భారత్, న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభంకానుంది. ఈ సిరీస్‌లో గిల్, అభిషేక్, అర్ష్‌దీప్ ఎంపికైతే.. విజయ్ హజారే ట్రోఫీకి వారు ఎన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటారో చూడాలి.



పంజాబ్ జట్టు: శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, ప్రభ్‌సిమ్రన్ సింగ్(వికెట్‌కీపర్), హర్ప్రూర్ పన్ను, అన్మోల్‌ప్రీత్ సింగ్, ఉదయ్ సహారాన్, నమన్ ధీర్, సలీల్ అరోరా, సన్వీర్ సింగ్, రమణ్‌దీప్ సింగ్, జషన్‌ప్రీత్ సింగ్, గుర్నూర్ బ్రార్, హర్‌ప్రీత్ బ్రార్, రఘు శర్మ, క్రిష్ భగత్, గౌరవ్ చౌదరి, సుఖదీప్ బజ్వా.

మూడో టెస్ట్‌లోనూ కివీస్ గెలుపు

సిరీస్ 2-0తో కైవసం

ఓవల్: వెస్టిండీస్‌తో జరిగిన మూడో, చివరి టెస్ట్‌లోనూ ఆతిథ్య న్యూజిలాండ్ జట్టు ఘన విజయం సాధించింది. న్యూజిలాండ్ నిర్దేశించిన 462పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వెస్టిడీస్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 138 పరుగులకే ఆలౌటైంది. ఓవర్‌నైట్ స్కోర్ 43పరుగులతో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన వెస్టిండీస్‌ను డఫీ(5/42), అజాజ్ పటేల్(3/23) దెబ్బకొట్టారు. వీరిద్దరూ బౌలింగ్‌లో చెలరేగడంతో వెస్టిండీస్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. విండీస్ జట్టులో ఓపెనర్ కింగ్(67) అర్ధసెంచరీతో రాణించాడు. దీంతో మూడు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను కివీస్ జట్టు 2-0తో చేజిక్కించుకుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కాన్వేకు, సిరీస్ డఫీకు దక్కాయి.

రాష్ట్రంలోనే డీజిల్ కొనుగోళ్లు

- నిర్మాణ సంస్థలకు హుకుం
- పక్క రాష్ట్రాలకు పోతున్న పన్నులపై నిఘా
- వ్యాట్ పెంపుపై రాష్ట్రం కీలక నిర్ణయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

వాహనాలకు వినియోగించే పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాన్ని ఇకపై రాష్ట్రంలోనే కొనుగోలు చేసేలా కఠిన నిర్ణయాన్ని అమలు చేయనున్నారు. ప్రధానంగా వివిధ పథకాలకు సంబంధించిన నిర్మాణ సంస్థలు తప్పనిసరిగా తమ వాహనాలకు ఇంధనాన్ని రాష్ట్రంలోనే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీనిని పర్యవేక్షించే బాధ్యతలను ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లకు అప్పగించారు. అలాగే ఇకపై పన్నుల ఎగవేతకు పాల్పడితే వారిపై రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించాలని కూడా నిర్దేశించారు. పక్కనున్న తెలంగాణ, యానాం, కర్ణాటక, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో డీజిల్, పెట్రోల్ ధరలు రాష్ట్రంలో కన్నా తక్కువగా ఉండడంతో భారీ వాహనాలు పక్క రాష్ట్రాల్లోనే ఇంధన ట్యాంకులను నింపుకుంటున్నాయి. కొన్ని సంస్థలైతే పెద్ద పెద్ద కంటైనర్లలో ఇంధనాన్ని తెప్పించుకుని నిల్వ చేసుకుంటున్నాయి. దీంతో రాష్ట్రానికి రావాల్సిన పన్నుల ఆదాయం పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతోంది. దీనిపై వాణిజ్య పన్నులు, ఆర్థికశాఖ అధికారులు కూడా అధ్యయనం చేసి ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఇంధన వినియోగం, కొనుగోళ్లపై కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని వాహనాలు రాష్ట్రంలోనే ఇంధనాన్ని కొనుగోలు చేయాలన్న నిబంధనను ప్రయివేటు వాహనాలకు అమలు చేయడం సాధ్యం కాని పనిగా అధికారులు చెబుతున్నారు. ఆంధ్రాలో ఉన్నవారు ఎక్కువగా తెలంగాణలో ఇంధనాన్ని నింపుకుంటున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లో అయితే దగ్గరలో ఉన్న యానాం పెట్రోల్ బంకులను ఆశ్రయిస్తున్నారు. ఇలా పక్క రాష్ట్రాల్లో బంకులకు వెళ్తున్న వ్యక్తిగత వాహనాలను అడ్డుకోవడం సాధ్యం కావడం లేదని చెబుతున్న అధికారులు ముందుగా నిర్మాణ పనులను చేస్తున్న సంస్థల వాహనాలపై దృష్టి సారిస్తున్నారు. నీటిపారుదల, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, రాజధాని నిర్మాణం వంటి కీలక పనుల్లో వినియోగిస్తున్న వాహనాలు ఇకపై రాష్ట్రంలోనే ఇంధనాన్ని కొనుగోలు చేయాలని నిర్దేశించారు. ఇలా ఉండగా, ఆదాయాన్ని పెంచుకునే భావనతో ఉన్న ప్రభుత్వం కొన్ని చట్టాలను కఠినంగా అమలు చేయాలని కూడా భావిస్తోంది. ప్రధానంగా వివిధ రంగాల్లో పన్నులను ఎగవేస్తున్న వారిపై ఆర్‌ఆర్ చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. దీనిపై స్థానికంగా వాణిజ్య పన్నులశాఖ అధికారులతో అనుసంధానం చేసుకుంటూ ముందుకు సాగాలని తాజాగా జిల్లా కలెక్టర్లకు కూడా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయడం విశేషం. లూప్ హోల్స్ లేకుండా చూడాలని గనులు, అటవీ, రిజిస్ట్రేషన్లు, వాణిజ్య పన్నులశాఖ వంటి కీలక ఆదాయ వనరులశాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి.

టెట్‌పై రివ్యూ పిటిషన్ వేయాలి

- వైసిపి నాయకులు చంద్రశేఖరరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

టెట్‌పై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని, సవరణ తీసుకొచ్చేలా కేంద్రానికి లేఖ రాయాలని ప్రభుత్వాన్ని వైసిపి నేత నల మారు చంద్రశేఖరరెడ్డి కోరారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పరీక్ష అర్హతపై సిఎం చంద్రబాబు పునరాలోచన చేసి టీచర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. వారి ఉద్యోగాలు ఊడబీకే ఆదేశాలను వైసిపి అడ్డుకుంటుందని చెప్పారు. అక్టోబరు 18న ఉపాధ్యాయులు సిఎంను కలిసిన సమయంలో టెట్ నుండి మినహాయింపు ఇచ్చేలా చూస్తానని చెప్పారని, వెంటనే అందరూ పరీక్ష పాసవ్వాల్సిందేనని నోటిఫికేషన్ ఇచ్చారని చెప్పారు.

డ్రగ్స్ డెన్‌గా రాష్ట్రం

కూటమి పాలనలో రాష్ట్రం డ్రగ్స్ డెన్‌గా మారిందని, విచ్చలవిడిగా పేకాట క్లబ్బులు ఏర్పాటు చేస్తున్నారని వైసిపి అధికార ప్రతినిధి వంగవీటి నరేంద్ర అన్నారు. యథేచ్ఛగా క్యాసినోలు నడుస్తున్నాయని, ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో టిడిపి ఆధ్వర్యాన నిర్వహిస్తున్నారని ఆరోపించారు. నేరుగా ఢిల్లీ నుంచి రాష్ట్రానికి డ్రగ్స్ వస్తున్నాయని పేర్కొన్నారు.

వెలువడినది
విజయనగరం జిల్లా
అమరవీరుల చరిత్ర
రూ. 275/-
ఉత్తరాంధ్రలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు రావడంలో ఆశ్చర్యం లేదు. 19వ శతాబ్దంలోనే గిరిజన తిరుగుబాట్లు ప్రారంభమయ్యాయి. స్వాతంత్ర్యానంతరం కమ్యూనిస్టుల నాయకత్వాన శ్రీకాకుళం గిరిజన ప్రాంతాలలో జరిగిన పోరాటాలు ఈ నాటికీ ఉత్తేజానిస్తాయి. ఈ పోరాటంలో ప్రాణాలర్పించిన అనేకమంది కార్యకర్తలు, నాయకుల గురించి ఈ పుస్తకంలో జూడవచ్చు.
ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057
బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68